www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

గురువారం | 25-1-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 297 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: పౌర్ణమి రా. 11.25 తదుపరి పాడ్యమి; నక్షత్రం: పునర్వసు ఉ. 8.17 తదుపరి పుష్యమి వర్జ్యం: సా. 5.01-6.45; దుర్ముహూర్తం: ఉ. 10.36-11.21, మ. 3.04-3.49; అమృతఘడియలు: శేషం ఉ. 7.25 వరకు, తి. 3.29-5.14; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 6.03 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru





భారత స్పిన్ X బజ్‌బాల్



ఉదయం 9.30 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో..

ఉప్పల్‌లో ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ నేటి నుంచి

అశ్విన్, జడేజాపైనే భారం

స్పెషలిస్ట్ బ్యాటర్‌గా రాహుల్



మూడో స్పిన్నర్‌గా అక్షర్, కుల్దీప్‌ల్లో ఎవరిని తీసుకోవాలనేది కష్టంగా మారింది. అయితే, అక్షర్ ఆల్‌రౌండ్ ప్రతిభ జట్టుకు మరింత ఉపయోగకరం. ప్రత్యర్థి అనుసరిస్తున్న దూకుడైన ఆట 'బజ్ బాల్' గురించి ఎటువంటి ఆందోళన లేదు. మా బలాలకు తగ్గట్టుగా స్పష్టమైన వ్యూహంతో బరిలోకి దిగుతాం. ఈ సిరీస్‌లో కూడా విజయం సాధిస్తామనే ఆత్మవిశ్వాసంతో ఉన్నాం.

– రోహిత్

పిచ్‌ను పరిశీలించిన తర్వాతనే ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలనుకొన్నాం. హార్ట్‌లీ అరంగేట్రం చేయనున్నాడు. యూఏఈలో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సిరీస్‌లో శుభారంభం చేయాలన్న పట్టుదలతో ఉన్నాం. మార్క్ ఉడ్ తన వేగంతో ప్రభావితం చేయగలడు.

– స్టోక్స్, ఇంగ్లండ్ కెప్టెన్

జట్లు (అంచనా) **భారత్:** రోహిత్ (కెప్టెన్), జైస్వాల్, గిల్, అయ్యర్, రాహుల్, జడేజా, భరత్ (వికెట్ కీపర్), అక్షర్, అశ్విన్, బుమ్రా, సిరాజ్.

ఇంగ్లండ్: జాక్ క్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, మార్క్ ఉడ్, టామ్ హార్ట్‌లీ, లీచ్.

పిచ్ వికెట్ పొడిగా ఉంది. తొలి రోజు నుంచే స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. క్రీజులో పాతుకొంటే బ్యాటర్లు భారీ స్కోర్లు సాధించవచ్చు. ఉదయం సమయంలో పిచ్‌పై తేమ ఉంటే పేసర్లకు లాభించే చాన్సులున్నాయి. వాతావరణం సాధారణంగా ఉండనుంది.

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): గత పన్నెండేళ్లుగా సొంతగడ్డపై జైత్రయాత్ర కొనసాగిస్తున్న భారత్‌కు తొలిసారి కఠిన పరీక్ష ఎదురుకానుంది. 'బజ్‌బాల్ (దూకుడైన బ్యాటింగ్)'తో టెస్టుల్లో నూతన ఒరవడికి నాందిపలికిన ఇంగ్లండ్ నుంచి రోహిత్ సేనకు అసలుసిసలు పరీక్ష తప్పదనిపిస్తోంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా గురువారం నుంచి ఇంగ్లండ్‌తో జరిగే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగనుంది. కాగా, ఇంగ్లిష్ టీమ్ ధనాధన్ బ్యాటింగ్‌కు.. టీమిండియా స్పిన్నర్లకు మధ్యే ప్రధాన పోటీ ఉండే అవకాశం ఉంది. 2012లో అలిస్టర్ కుక్ సారథ్యంలో ఇంగ్లండ్ చేతిలో 1-2తో సిరీస్ ఓటమి తర్వాత స్వదేశంలో భారత్‌కు ఎదురే లేకుండా పోయింది. ఆసియాలో వరుసగా 16 సిరీస్‌లు నెగ్గిన టీమిండియా.. వాటిల్లో ఏడింటిని క్లీన్‌స్వీప్ చేయడం విశేషం. ఈ పుష్కర కాలంలో దేశంలో ఆడిన 44 టెస్టుల్లో కేవలం మూడు మ్యాచ్‌ల్లో మాత్రమే భారత్ పరాజయాన్ని చవిచూసింది. టీమిండియా జోరు చూస్తుంటే 80వ దశకంలో వెస్టిండీస్, ఆ తర్వాత ఆస్ట్రేలియా ఆధిపత్యాన్ని గుర్తుస్తోంది. టెస్టుల్లో మన స్పిన్ భారాన్ని అశ్విన్, జడేజా తమ భుజాలపై మోస్తున్నారు. తొలి రోజు నుంచే స్పిన్నర్లకు సహకరించే పిచ్ అని భావిస్తున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌లోనూ వీరిద్దరూ కీలకం కానున్నారు. భారత పిచ్‌లపై అశ్విన్ ఎంత ప్రమాదకారో ఇంగ్లండ్‌కు అనుభవమే. కోహ్లీ గైర్హాజరీలో వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్ ఆ లోటును భర్తీ చేయాలి. అయితే, ఇటీవలి కాలంలో గిల్ ఫామ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. రోహిత్‌తో కలసి జైస్వాల్ ఓపెనింగ్ చేసే అవకాశం ఉండగా.. మిడిలార్డర్‌లో శ్రేయాస్ అయ్యర్, రాహుల్ ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా కేఎస్ భరత్‌కు చోటు ఖాయమని తెలుస్తోంది. మూడో స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు బదులు బ్యాట్‌తోనూ రాణించే అక్షర్‌కు తుది జట్టులో చోటు కల్పించే అవకాశాలున్నాయి. బుమ్రా, సిరాజ్ పేస్ విభాగాన్ని నడిపించనున్నారు.

10 500 వికెట్ల మైలురాయికి అశ్విన్‌కు కావాల్సిన వికెట్లు.

1 కోహ్లీ, పుజారా, రహానె లేకుండా భారత్ టెస్ట్ మ్యాచ్ ఆడడం 2011, నవంబరు తర్వాత ఇదే తొలిసారి.

ముగ్గురు స్పిన్నర్లతో..

పర్యాటక జట్లకు ఇన్నేళ్లుగా సాధ్యంకాని రికార్డును నెలకొల్పాలని ఇంగ్లండ్ కూడా పట్టుదలతో ఉంది. అందుకు తగ్గట్టుగా యూఏఈలో కొద్ది రోజులు ప్రాక్టీస్ కూడా చేసింది. ఉపఖండ పిచ్‌లకు తగ్గట్టుగా ముగ్గురు స్పిన్నర్లు జాక్ లీచ్, రెహాన్ అహ్మద్‌తోపాటు టామ్ హార్ట్‌లీకి తొలిసారి తుది జట్టులో చోటు కల్పించింది. బ్యాటింగ్‌లో రూట్, కెప్టెన్ బెన్ స్టోక్స్, బెయిర్‌స్టో కీలకం. ఫోక్స్‌కు కీపింగ్ బాధ్యతలు అప్పజెప్పనున్నారు. ఇంగ్లిష్ బౌలింగ్‌లో అనుభవలేమి కనిపిస్తున్నా.. అద్భుతం చేయగలమని స్టోక్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. మరి టీమిండియా అడ్డా అయిన ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లండ్ ఎంతమేర పోటీ ఇస్తుందో చూడాలి.



స్టోక్స్

టెన్నిస్‌లో బోపన్న కొత్త చరిత్ర

డబుల్స్‌లో టాప్ ర్యాంకుతో అరుదైన ఘనత

వయసు 43.. ర్యాంకు 1



మెల్‌బోర్న్: వయసు పెరుగుతున్నా, వన్నె తరగని ఆటతో అదరగొడుతున్న భారత వెటరన్ స్టార్ రోహన్ బోపన్న ప్రపంచ టెన్నిస్‌లో సరికొత్త చరిత్ర లిఖించాడు. వచ్చే సోమవారం ప్రకటించే తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో బోపన్న పురుషుల డబుల్స్‌లో ప్రపంచ నెంబర్‌వన్ ఆటగాడిగా అవతరించనున్నాడు. సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా)తో కలిసి బోపన్న సెమీఫైనల్ చేరాడు. బుధవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో రెండోసీడ్ బోపన్న జోడీ 6-4, 7-6(5)తో ఆరోసీడ్, అర్జెంటీనా జంట మాగ్జిమో గోంజాలెజ్-ఆండ్రెస్ మోల్టెనిపై గెలుపొందింది. తద్వారా రెండు స్థానాలు మెరుగుపరచుకున్న 43 ఏళ్ల బోపన్న.. కెరీర్‌లో తొలిసారి అగ్రస్థానాన్ని అందుకోనున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు ముందు ప్రపంచ మూడో ర్యాంకులోవున్న బోపన్న.. తాజా ప్రదర్శనతో కెరీర్‌లోనే అత్యుత్తమ స్థానంలో నిలవనున్నాడు. అంతేకాదు.. అత్యంత పెద్ద వయసులో నెంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచిన డబుల్స్ ఆటగాడిగా బోపన్న అరుదైన రికార్డు సాధించాడు. రెండేళ్ల క్రితం అమెరికాకు చెందిన రాజీవ్ రామ్ 38 ఏళ్ల వయసులో డబుల్స్ టాప్ ర్యాంకర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పుడు రాజీవ్‌ను బోపన్న అధిగమించాడు. బోపన్న 2013లో కెరీర్‌లో అత్యుత్తమంగా 3వ ర్యాంక్ అందుకున్నాడు. లియాండర్ పేస్, మహేశ్ భూపతి, సానియా తర్వాత టెన్నిస్ డబుల్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్న భారత ఆటగాడిగా బోపన్న ఖ్యాతికెక్కాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో అన్‌సీడెడ్ ద్వయం టొమాస్-జిరోనితో బోపన్న జంట అమీతుమీ తేల్చుకోనుంది.

కొత్తతరానికి స్ఫూర్తి..

'ఈ ఘనత (నెం.1 సాధించడం) నాకొక్కడిదే కాదు, భారత టెన్నిస్‌ది కూడా. ఈ వయసులో అగ్రపీఠం దక్కించుకోవడమన్నది దేశంలో కొత్తతరం టెన్నిస్ ఆటగాళ్లకు కచ్చితంగా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు'

– రోహన్ బోపన్న

అల్కారజ్‌కు జ్వెరెవ్ షాక్



జ్వెరెవ్



మెద్వెదేవ్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంప్ జొకోవిచ్‌కు గట్టిపోటీదారనుకున్న మాజీ వరల్డ్ నెంబర్‌వన్, రెండు గ్రాండ్‌స్లామ్‌ల విజేత కార్లోస్ అల్కారజ్ (స్పెయిన్)కు చుక్కెదురైంది. క్వార్టర్‌ఫైనల్లో ఆరోసీడ్ జ్వెరెవ్ (జర్మనీ) 6-1, 6-3, 6-7(2), 6-4తో రెండోసీడ్ అల్కారజ్‌కు షాకిచ్చాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో టాప్-5 ఆటగాడిపై తొలిసారి విజయాన్ని అందుకున్న జ్వెరెవ్.. మెల్‌బోర్న్ పార్క్‌లో రెండోసారి సెమీస్‌లో ప్రవేశించాడు. మరో క్వార్టర్స్‌లో మూడోసీడ్ డానిల్ మెద్వెదేవ్ (రష్యా) 7-6(4), 2-6, 6-3, 5-7, 6-4తో 9వ సీడ్ హుర్కాజ్ (పోలెండ్)ను ఓడించాడు. ఈ వేదికపై రెండుసార్లు ఫైనలిస్టుగా నిలిచిన మెద్వెదేవ్ ఫైనల్ బెర్త్ కోసం జ్వెరెవ్‌తో తలపడనున్నాడు. మరో సెమీస్‌లో జొకోవిచ్, సిన్నర్ ఆడనున్నారు.

మహిళల సెమీస్‌లో జెంగ్ X దయానా

మహిళల సింగిల్స్‌లో చైనాకు చెందిన 12వ సీడ్ జెంగ్ కిన్వెన్, ఉక్రెయిన్ క్వాలిఫయర్ దయానా యాస్ట్రెమ్‌స్కా సెమీఫైనల్లో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వార్టర్‌ఫైనల్లో జెంగ్ 6-7(4), 6-3, 6-1తో అన్నా కలిన్స్కయా (రష్యా)పై, దయానా 6-3, 6-3తో లిండా నొస్కోవా (చెక్ రిపబ్లిక్)పై గెలిచారు. గ్రాండ్‌స్లామ్‌లో సెమీస్ చేరడం ఇద్దరికీ ఇదే మొదటిసారి మరో సెమీఫైనల్లో సబలెంకా, కొకొ గాఫ్ పోటీపడనున్న సంగతి తెలిసిందే.

అండర్-19 వరల్డ్ కప్‌లో నేడు భారత్ X ఐర్లాండ్ (మ.1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో)

బషీర్‌కు వీసా మంజూరు



లండన్/హైదరాబాద్: ఇంగ్లండ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ వీసా వ్యవహారం కొంత చికాకు కలిగించినా.. ఎట్టకేలకు సుఖాంతమైంది. పాకిస్థాన్ మూలాలున్న 20 ఏళ్ల బషీర్‌కు వీసా ఆలస్యం కావడంతో అబుధాబి నుంచి మళ్లీ స్వదేశానికి తిరిగి వెళ్లాడు. దీనిపై స్టోక్స్ కూడా తీవ్రంగా స్పందించాడు. తన జట్టు సభ్యుడికి ఇలా జరగడంపై అసహనం వ్యక్తం చేశాడు. అయితే, బషీర్‌కు బుధవారం వీసా మంజూరైందని ఇంగ్లండ్ బోర్డు పోస్టు చేసింది. ఈ వారంతానికల్లా అతడు జట్టుతో కలుస్తాడని తెలిపింది.

శ్రీకాంత్, ప్రణయ్ ఇంటి దారి

జకార్త: ఇండోనేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్లు కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్ తొలిరౌండ్లోనే ఇంటిబాట పట్టారు. బుధవారం మొదలైన ఈ టోర్నీలో శ్రీకాంత్ 21-19, 14-21, 11-21తో లీ జి జియా (మలేసియా) చేతిలో, ప్రణయ్ 18-21, 21-19, 10-21తో లో కీన్ యే (సింగపూర్) చేతిలో ఓటమిపాలయ్యారు. ఇతర భారత షట్లరలో లక్ష్యసేన్, కిరణ్ జార్జ్ రెండోరౌండ్‌కు దూసుకెళ్లారు.

సూర్యనే టీ20 హీరో

రెండోసారి ఐసీసీ అవార్డుతో రికార్డు

దుబాయ్: టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ టీ20 అవార్డుల్లో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 2023కు గాను ప్రకటించిన అవార్డుల్లో 'టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా సూర్య నిలిచాడు. 2022లో కూడా సూర్యనే ఈ అవార్డు వరించింది. దీంతో వరుసగా రెండుసార్లు ఈ అవార్డును అందుకున్న ఆటగాడిగా సూర్య రికార్డులకెక్కాడు.



గాయత్రి నందిని సుమిత్, సిక్కి హుస్సాముద్దీన్ దీప్తి

క్రీడాకారులకు రేవంత్ సన్మానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): ఆసియా క్రీడల పతక గ్రహీతలతో పాటు, తాజాగా అర్జున అవార్డులు దక్కించుకున్న పలువురు తెలుగు క్రీడాకారులను సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించారు. బుధవారం సచివాలయంలో సీఎంను కలిసిన వారిలో అర్జున అవార్డు గ్రహీత, బాక్సర్ హుస్సాముద్దీన్, ఆసియా క్రీడల పతక విజేతలు షూటర్ ఇషా సింగ్, అథ్లెట్ నందిని, బ్యాడ్మింటన్ క్రీడాకారులు సిక్కిరెడ్డి, సుమిత్ రెడ్డి, గాయత్రీ గోపీచంద్, పారా అథ్లెట్ దీప్తి ఉన్నారు.

బిజినెస్

కెనరా బ్యాంక్ లాభం 3,659 కోట్లు

రూ.9,417 కోట్లకు పెరిగిన వడ్డీ ఆదాయం.. గణనీయంగా తగ్గిన మొండి బకాయిలు



ముంబై: వర్తమాన ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి కెనరా బ్యాంక్ నికర లాభం 27 శాతం వృద్ధితో రూ.3,659 కోట్లకు చేరుకుంది. రుణ వ్యయాలు తగ్గడంతోపాటు వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 9.50 శాతం వృద్ధితో రూ.9,417 కోట్లకు ఎగబాకింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 0.09 శాతం పెరిగి 3.02 శాతంగా నమోదైంది. కాగా, రుణ వ్యయం 0.24 శాతం తగ్గి 0.97 శాతానికి పరిమితమైందని కెనరా బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే సత్యనారాయణ రాజు తెలిపారు. బ్యాంక్ ఆస్తుల నాణ్యత మెరుగుపడటంతోపాటు మొండిబకాయిలు గణనీయంగా తగ్గడం లాభంలో బలమైన వృద్ధికి దోహదపడిందన్నారు. మరిన్ని విషయాలు..

డిసెంబరు చివరినాటికి మొండి బకాయిలు (గ్రాస్ ఎన్‌పీఏ) 1.50 శాతం తగ్గి 3.39 శాతానికి జారుకున్నాయి. నికర ఎన్‌పీఏలు 0.64 శాతం తగ్గి 1.32 శాతానికి తగ్గాయి.

బ్యాంక్ ప్రొవిజన్ కవరేజీ నిష్పత్తి 2.69 శాతం పెరిగి 89.01 శాతానికి పుంజుకుంది. దాంతో కీలక మూలధన నిష్పత్తి 15.78 శాతానికి మెరుగుపడింది.

గడిచిన త్రైమాసికానికి బ్యాంక్ రుణ వృద్ధి 9.7 శాతంగా, డిపాజిట్లలో వృద్ధి 12.5 శాతంగా నమోదైంది.

రిటైల్ రుణాలు 12.14 శాతం, పంట రుణాలు 19.26 శాతం, ఎంఎస్ఎంఈ రుణాలు 10 శాతం, గృహ రుణాలు 12.07 శాతం, వాహన రుణాలు 13.2 శాతం పెరిగాయి.

బ్యాంక్ వ్యక్తిగత రుణాల మంజూరు రూ.9,100 కోట్లుగా నమోదైంది. అందులో మొండిబాకీల వాటా 1.2 శాతం ఉందని బ్యాంక్ తెలిపింది. హోమ్ లోన్లు రూ.91,800 కోట్లు, వాహన రుణాలు రూ.16,960 కోట్లకు పెరిగాయి.

ఉద్యోగుల వేతనాలు, రిటైర్మెంట్, ఇతర ప్రయోజనాల కోసం రూ.7,000 కోట్లు పక్కన పెట్టడం జరిగిందన్నారు.

క్యూ3 చివరినాటికి ఎన్‌బీఎఫ్‌సీలకు బ్యాంక్ రుణాలు రూ.1,35,000 కోట్లుగా నమోదయ్యాయి.

గడిచిన మూడు నెలల్లో కొత్తగా రూ.3,000 కోట్ల రుణాలు మొండి పద్దుల్లోకి చేరాయి. అందులో చాలావరకు ఖాతాలు రిటైల్, అగ్రి, ఎంఎస్ఎంఈ రుణాలకు చెందినవే. కాగా, గత త్రైమాసికంలో బ్యాంక్ రూ.16,051 కోట్ల మొండి బాకీలను తిరిగి రాబట్టుకోగలిగింది.

బ్యాంక్ అంతర్జాతీయ వ్యాపారం 9.87 శాతం వృద్ధితో రూ.22,13,360 కోట్లకు చేరుకుంది. అందులో రుణాలు 11.69 శాతం వృద్ధితో రూ.9,50,430 కోట్లుగా, డిపాజిట్లు రూ.12,62,930 కోట్లుగా నమోదయ్యాయి.

దేశీయంగా డిపాజిట్లు 8.07 శాతం పెరుగుదలతో రూ.11,66,848 కోట్లుగా, రుణాలు 12.56 శాతం వృద్ధితో రూ.9,01,465 కోట్లుగా నమోదైనట్లు బ్యాంక్ వెల్లడించింది.

ఐఓసీ లాభం జూమ్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ప్రభుత్వ రంగానికి చెందిన ఇంధన విక్రయ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) మూడో త్రైమాసికంలో బంపర్ లాభాలను ప్రకటించింది. స్టాండ్ అలోన్ నికర లాభం రూ.8,063.39 కోట్లుగా నమోదైంది. 2022 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నమోదైన రూ.448 కోట్ల లాభంతో పోలిస్తే భారీగా పుంజుకున్నప్పటికీ, గత ఏడాది సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో ఆర్జించిన రూ.12,967.32 కోట్ల లాభంతో పోలిస్తే బాగా తగ్గింది. ఈ క్యూ3లో కంపెనీ రాబడి రూ.2.23 లక్షల కోట్లుగా, పెట్రోలియం ఉత్పత్తుల విక్రయం ద్వారా లభించిన స్థూల లాభం రూ.11,428.88 కోట్లుగా నమోదైంది.

టెక్ మహీంద్రాకు మార్జిన్ల సెగ

ముంబై: టెక్ మహీంద్రా క్యూ3 నికర లాభం వార్షిక ప్రాతిపదికన 60% తగ్గి రూ.510.4 కోట్లకు జారుకుంది. లాభాల మార్జిన్లు 12 శాతం నుంచి ఏకంగా 5.4 శాతానికి తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ రూ.1,296 కోట్ల లాభం గడించింది. కాగా, ఈ క్యూ3లో కంపెనీ ఆదాయం సైతం 4.6% తగ్గి రూ.13,101 కోట్లకు పరిమితమైంది. గడిచిన మూడు నెలల్లో కొత్తగా 38.1 కోట్ల డాలర్ల విలువైన ఆర్డర్లను దక్కించుకున్నట్లు తెలిపింది.

యూకో బ్యాంక్ లాభం రూ.505 కోట్లు

కోల్‌కతా: యూకో బ్యాంక్ మూడో త్రైమాసికంలో రూ.505 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఉద్యోగుల వేతన పెంపునకు అధిక కేటాయింపులు జరపాల్సి రావడంతో లాభం 23 శాతం తగ్గినప్పటికీ, సమీక్షా కాలానికి మంచి పనితీరు కనబర్చినట్లు బ్యాంక్ పేర్కొంది. వేతనాల పెంపునకు బ్యాంక్ రూ.277 కోట్ల కేటాయింపులు జరిపినట్లు యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వనీ కుమార్ తెలిపారు. గడిచిన మూడు నెలల్లో కొత్తగా మొండిపద్దుల్లోకి జారిన రుణాల విలువను రూ.481 కోట్లకు తగ్గించుకోగలిగామన్నారు. డిసెంబరు చివరినాటికి మొండి బకాయిలు 1.78 శాతం తగ్గి 3.85 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.68 శాతం తగ్గుదలతో 0.98 శాతానికి జారుకున్నాయి. ఈ క్యూ3లో బ్యాంక్ మొత్తం వ్యాపారం 10.46 శాతం వృద్ధితో రూ.4,35,456 కోట్లకు చేరుకుంది. అందులో స్థూల రుణాలు 18.63 శాతం వృద్ధితో రూ.1,79,195 కోట్లుగా, డిపాజిట్లు 5.38 శాతం పెరుగుదలతో రూ.2,56,261 కోట్లుగా నమోదయ్యాయి. సాంకేతిక లోపం కారణంగా ఈమధ్యన కస్టమర్ల ఖాతాల్లోకి తప్పుగా జమ అయిన రూ.820 కోట్లలో ఇప్పటికే 88 శాతం (రూ.715 కోట్లు) రికవరీ చేసుకోవడం జరిగిందని, మరో రూ.105 కోట్లు తిరిగి రాబట్టుకోవాల్సి ఉందని అశ్వనీ కుమార్ స్పష్టం చేశారు.

లారస్ ల్యాబ్స్ లాభంలో క్షీణత

హైదరాబాద్: ఫార్మా కంపెనీ లారస్ ల్యాబ్స్ లాభం క్యూ3లో గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే భారీగా 89 శాతం క్షీణించింది. గత ఏడాది ఆర్జించిన లాభం రూ.203 కోట్లు కాగా ఈ ఏడాది క్యూ3లో రూ.23 కోట్లకు పడిపోయింది. ఆదాయం సైతం వార్షిక ప్రాతిపదికన 22.6 శాతం తగ్గి రూ.1,544.8 కోట్ల నుంచి రూ.1,194.9 కోట్లకు దిగజారింది. నిర్వహణ లాభం 55 శాతం తగ్గి రూ.181.4 కోట్లకు జారుకుంది. లాభాల మార్జిన్ ఏకంగా 10.9 శాతం తగ్గడం ఇందుకు కారణం. లాభాల మార్జిన్‌కూడా 26.2 శాతం నుంచి 15.2 శాతానికి జారుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన 9 నెలల్లో కంపెనీ మూలధన వ్యయం రూ.576 కోట్లుగా నమోదైంది. బీఎస్ఈలో లారస్ ల్యాబ్స్ షేరు ధర 0.15 శాతం తగ్గి రూ.398.55 వద్ద ముగిసింది.

రెయిన్‌బో హాస్పిటల్స్ లాభం రూ.62.57 కోట్లు

డిసెంబరు త్రైమాసికానికి రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 7.4 శాతం వృద్ధితో రూ.62.57 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో లాభం రూ.58.24 కోట్లుగా ఉంది. ఆదాయం 9.6 వృద్ధితో రూ.335.96 కోట్లకు పెరిగింది. డిసెంబరు చివరి నాటికి ఈ హాస్పిటల్స్ నెట్‌వర్క్ మొత్తం పడకల సామర్థ్యం 6% పెరిగి 1,655కు చేరుకుంది. ఈనెల 4న హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో ప్రారంభించిన 60 పడకల ఆసుపత్రితో కలిపితే ప్రస్తుత సామర్థ్యం 1,715కు చేరుకుందని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వెల్లడించింది. గడిచిన త్రైమాసికంలో రూ.60.4 కోట్ల మూలధనం వెచ్చించింది.



బడ్జెట్ రూపకల్పనకు శ్రీకారం చుడుతూ జరిగే హల్వా కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక శాఖ ఉద్యోగులకు హల్వా పంచుతున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

రిటైల్ స్పేస్ లీజింగ్‌లో రికార్డు

న్యూఢిల్లీ: దేశంలో రిటైల్ స్థలాల లీజింగ్ మంచి జోరుమీదుంది. దేశంలోని 8 ప్రధాన నగరాల్లో 2023 సంవత్సరంలో షాపింగ్ మాల్స్‌లోను, ఇతర ప్రఖ్యాత ప్రదేశాల్లోను లీజింగ్ 48 శాతం పెరిగి 71 లక్షల చదరపు అడుగులుగా నమోదయిందని సీబీఆర్ఈ తాజా నివేదికలో తెలిపింది. రిటైల్ రంగం లీజింగ్‌లో ఇది చారిత్రక గరిష్ఠ స్థాయి అని సీబీఆర్ఈ పేర్కొంది. 2022లో లీజింగ్‌కు తీసుకున్న ప్రదేశాల పరిమాణం 48 లక్షల చదరపు అడుగులుంది. భారతదేశం మంచి అవకాశాలున్న వినియోగ మార్కెట్‌గా మారిందని, ఈ కారణంగా రిటైలర్లు కొత్త స్టోర్లు ఏర్పాటు చేయడానికి, విస్తరణకు, ప్రస్తుతం ఉన్న స్టోర్లను అప్‌గ్రేడ్ చేయడానికి వ్యాపారులు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపింది. అందులోనూ కొత్తగా ప్రారంభించిన మాల్స్‌లో స్థలాలు తీసుకోవడానికి వారు అధికంగా ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజింగ్ వాటా 30 శాతం ఉందని తెలిపింది. ఫ్యాషన్, అపారెల్ విభాగం 32 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా హోమ్‌వేర్, డిపార్ట్‌మెంట్ స్టోర్ల వాటా 17 శాతం; ఆహారం, పానీయాల విభాగం వాటా 12 శాతం, లగ్జరీ వస్తువుల విభాగం వాటా 9 శాతం, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వాటా 6 శాతం ఉంది.

సోనీపై ఎన్‌సీఎల్‌టీకి జీ ఎంటర్‌టైన్‌మెంట్

న్యూఢిల్లీ: సోనీ గ్రూప్ విలీనం ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎన్‌సీఎల్‌టీలో సవాలు చేసింది. విలీనం పథకం అమలుపరచాలని సోనీని ఆదేశించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. అలాగే సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌లో (సియాక్) సోనీ గ్రూప్ దాఖలు చేసిన రూ.748.5 కోట్ల క్లెయిమ్‌లపై అభ్యంతరం ప్రకటిస్తూ తగు చట్టపరమైన చర్యలు చేపట్టింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ (జీఈఈఎల్) ఒక రెగ్యులేటరీ సందేశంలో ఈ విషయం తెలిపింది.

రేపటి నుంచి ఈ-లూనా బుకింగ్‌లు ప్రారంభం

న్యూఢిల్లీ: కైనెటిక్ గ్రీన్ సంస్థ కొత్తగా మార్కెట్లోకి తెస్తున్న విద్యుత్ లూనా బుకింగ్‌లు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వచ్చే నెలలో ఇది లాంఛనంగా మార్కెట్లోకి రానుంది. కంపెనీ సీఈఓ, వ్యవస్థాపకురాలు సులజ్జా ఫిరోదియా మోత్వానీ ఈ విషయం ప్రకటించారు.

మార్కెట్‌లో కొనుగోళ్ల జోష్ | సెన్సెక్స్ 689 పాయింట్లు అప్

ముంబై: మెటల్, కమోడిటీ, టెలికాం రంగాల్లో తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చిన స్టాక్‌ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు పరుగులు తీయడంతో బుధవారం ఈక్విటీ మార్కెట్ ఒక శాతం మేరకు లాభపడింది. వరుసగా రెండు రోజుల భారీ నష్టాలకు తెర దించిన సెన్సెక్స్ 689.76 పాయింట్లు లాభపడి 71060.31 వద్ద ముగిసింది. నిఫ్టీ 215.15 పాయింట్ల లాభంతో 21453.95 వద్ద క్లోజయింది. 3.77 శాతం లాభంతో సెన్సెక్స్ షేర్లలో టాటా స్టీల్ అగ్రగామిగా నిలవగా హెచ్‌సీఎల్ టెక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కూడా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.71 శాతం లాభంతో 37,884.28 వద్ద, స్మాల్‌క్యాప్ సూచీ 1.72 శాతం లాభంతో 44,124.36 వద్ద ముగిశాయి. స్టాక్‌మార్కెట్ల వద్ద ఉన్న గణాంకాల ప్రకారం ఎఫ్ఐఐలు మంగళవారం రూ.3115.39 కోట్ల విలువ గల షేర్లు విక్రయించారు. కేవలం గత నాలుగు రోజుల కాలంలోనే వారు రూ.27,000 కోట్ల విలువ గల షేర్లు విక్రయించారు. ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడుల ద్వారా లాభపడిన అసలు యజమాని ఎవరో ప్రకటించాలన్న సెబీ కొత్త నిబంధన వారిలో భయాందోళనలకు కారణమయింది.

గిఫ్ట్‌లో నేరుగా కంపెనీల లిస్టింగ్‌కు అనుమతి

భారత కంపెనీలు విదేశీ నిధులు సమీకరించడం ఇక మరింత సరళం కానుంది. కంపెనీలు గిఫ్ట్ ఐఎఫ్ఎస్‌సీ ద్వారా నేరుగా అంతర్జాతీయ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయ్యేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఆర్థిక వ్యవహారాల శాఖ ఇందుకు అనుగుణంగా విదేశీ మారక నిర్వహణ నిబంధనలు సవరించింది. "అంతర్జాతీయ ఎక్స్ఛేంజీల్లో భారతదేశంలో ఏర్పాటైన కంపెనీల ప్రత్యక్ష లిస్టింగ్ పథకం" నోటిఫై చేసింది. అలాగే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) కంపెనీల (అనుమతించిన అధికార పరిధి గల ప్రాంతాల్లో ఈక్విటీ షేర్ల లిస్టింగ్) నిబంధనలు, 2024 కూడా నోటిఫై చేసింది.

వివిపై రూ.617 కోట్ల సమీకరణ

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఫిన్‌టెక్ కంపెనీ వివిపై ఫైనాన్స్ సిరీస్ బీ ఫండింగ్ రూపంలో రూ.617 కోట్లు (7.5 కోట్ల డాలర్లు) సమీకరించింది. అయితే పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఎవరన్నది వెల్లడించేందుకు కంపెనీ నిరాకరించింది. ఈ ఫండింగ్‌తో తాము కస్టమర్ల సంఖ్యను వచ్చే 12-18 నెలల కాలంలో 10 లక్షలకు పెంచుకోగలుగుతామని కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ అనిల్ పినపాల తెలిపారు. ఇదే కాలంలో ఉద్యోగుల సంఖ్య 2000కి పెంచుకోవాలనుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 800 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించిన అనంతరం జాతీయ స్థాయి విస్తరణ చేపడతామని చెప్పారు.

10 నెలల్లో ఫ్రాంక్స్ లక్ష అమ్మకాల మైలురాయి

న్యూఢిల్లీ: మారుతి సుజుకీ ఫ్రాంక్స్ కారు 10 నెలల కాలవ్యవధిలోనే లక్ష అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది ఒక రికార్డు, పరిశ్రమలో ఈ కారు ఒక బెంచ్‌మార్క్ నిర్దేశించిందని కంపెనీ ప్రకటించింది. దేశీయ మార్కెట్లో ఫ్రాంక్స్ కారును గత ఏడాది ఏప్రిల్ 24వ తేదీన ప్రవేశపెట్టారు. 2022లో ఎస్‌యూవీల విభాగంలో తమ వాటా 10.4 శాతం కాగా అది 19.7 శాతానికి చేరడానికి ఈ కారు దోహదపడిందని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	63,000 ▼	57,750 ▼	76,800 ▲
ముంబై	62,590 ▲	57,330 ▲	71,070 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

24వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	560
25 జనవరి		విశాఖపట్నం	565
చిత్తూరు	573	వరంగల్	542
గోదావరి	560	దజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	97	గోదావరి	106
వరంగల్	97	విజయవాడ	106
కరీంనగర్	97	గుంటూరు	107
మహబూబ్‌నగర్	97	ఒంగోలు	107
కర్నూలు	97	చిత్తూరు	105
విశాఖపట్నం	103		

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
గురువారం | 25-1-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 | సంచిక (Issue) : 297
Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
వరంగల్

ధరణిలో లోపాలున్నాయ్

- వికేంద్రీకరణ లేక పనిభారమంతా ఒకరిపైనే
- సమస్యల పరిష్కారానికి అవసరమైన ఆప్షన్లు లేవు
- నివేదికలు ఇచ్చేందుకు తగినంత మంది సిబ్బంది లేరు
- ధరణి కమిటీకి తెలిపిన ఐదు జిల్లాల కలెక్టర్లు
- 27న అటవీ, గిరిజన సంక్షేమ శాఖలతో సమావేశం

12

ధరణి

ముందు రైతుబంధు!

ఇతర బిల్లుల చెల్లింపులను ప్రస్తుతానికి ఆపండి

- ఆర్థికశాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- 2- 3 ఎకరాల కేటగిరీకి సాగుతున్న చెల్లింపులు
- ఇప్పటివరకూ 46 లక్షల మందికి నగదు బదిలీ
- రైతుల ఖాతాల్లో రూ.2,450 కోట్లు జమ
- ఈ నెలాఖరుకు ఐదెకరాల కేటగిరీ వరకూ పూర్తి!

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): యాసంగి పంటకాలానికి సంబంధించి పెట్టుబడి సాయం చెల్లింపులు జాప్యం అవుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థికశాఖకు కీలక ఆదేశాలు జారీచేశారు. ఇతర శాఖలకు సంబంధించిన పనులు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు ప్రస్తుతానికి పెండింగ్‌లో పెట్టి.. రైతుబంధు చెల్లింపులకే మొదటి ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. ఐదెకరాల వరకూ రైతుబంధు చెల్లింపులు పూర్తయ్యేదాకా ఇతర చెల్లింపులు నిలిపివేయాలని సీఎం చెప్పిన నేపథ్యంలో నగదు బదిలీ ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 69 లక్షల మంది పట్టాదారులు ఉండగా.. సుమారు కోటిన్నర ఎకరాల భూమి వారి పేరిట ఉంది. వారికి ఎకరానికి రూ.5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించేందుకు ఒక సీజన్‌కు రూ.7,625 కోట్ల నిధులు అవసరమవుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు చెల్లింపులను రాష్ట్ర సర్కారు గత డిసెంబరులో ప్రారంభించింది. తొలుత ఎకరం వరకు భూమి ఉన్న రైతులకు నగదు బదిలీ చేయాలని, ఆ తర్వాత క్రమంగా విస్తీర్ణం పెంచుకుంటూ.. నిధులు సర్దుబాటు చేసుకుంటూ చెల్లింపులు చేయాలని సీఎం ఆదేశించారు. కానీ, నిధుల కొరత కారణంగా రైతుబంధు చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తాజాగా రిజర్వు బ్యాంక్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేల కోట్ల రుణం తీసుకోవడంతో చెల్లింపులు మళ్లీ మొదలయ్యాయి. ఆర్‌బీఐ నుంచి తీసుకున్న అప్పును ఇతర చెల్లింపులకు వినియోగించకుండా రైతుబంధుకే కేటాయించాలని సీఎం రేవంత్ నుంచి ఆర్థికశాఖకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో చెల్లింపుల్లో వేగం పెరిగింది. ఈ సీజన్‌కు సంబంధించి

మిగతా 11వ పేజీలో...



రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామక ఫైలును త్వరగా ఆమోదించండి

- తమిళిసైతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ
- గణతంత్ర వేడుకలకు ఆమెకు ఆహ్వానం
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లపైనా చర్చ
- న్యాయ సలహా తీసుకుంటా: గవర్నర్

7

సీఎం భద్రత పటిష్ఠం

- సమాచారం లీకవుతుండడంతో ముఖ్యమంత్రి భద్రతాసిబ్బంది మార్పు
- నలుపురంగులోకి మారిన వాహన శ్రేణి
- విదేశీ పర్యటన అనంతరం కొత్త కాన్వాయ్‌లో సచివాలయానికి రేవంత్

11



గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీకి లైన్‌క్లియర్!

- భర్తీ చేపట్టరాదని మేం చెప్పలేదు
- గవర్నర్ నిర్ణయాధికారాన్ని ప్రశ్నించలేం
- గవర్నర్ తరపున వాదనలు లేకున్నా రాజ్యాంగబద్ధంగానే నిర్ణయం: హైకోర్టు
- ముందు విచారణార్హతను తేల్చాలి
- గవర్నర్ కార్యదర్శి విజ్ఞప్తి

11





మెహిదీపట్నం స్కైవాక్‌కు లైన్‌క్లియర్

12

- రక్షణశాఖ భూమిని అప్పగించిన కేంద్రం
- ఫలించిన సీఎం రేవంత్‌రెడ్డి చొరవ
- 3,380 గజాల భూమి ఇచ్చేందుకు ఓకే
- స్కైవాక్ నిర్మాణ పనులకు తొలగిన అడ్డంకి
- నాలుగు వారాల్లో భూమి అప్పగింత పూర్తి

నేవీ రేడార్ స్టేషన్‌కు ఓకే

- దామగుండంలో స్టేషన్ ఏర్పాటుపై ముందడుగు
- సీఎం రేవంత్‌తో నౌకాదళ అధికారుల భేటీ
- 1,174 హెక్టార్ల భూమి అప్పగింత.. ఒప్పందంపై సంతకాలు

11

ఇండియా కూటమికి బీటలు!

- బెంగాల్‌లో తృణమూల్ ఒంటరి పోరు
- పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీదీ అదే దారి
- సీట్ల పంపకాలపై మా ప్రతిపాదనను కాంగ్రెస్ నేతలు తిరస్కరించారు
- బెంగాల్‌లో ఆ పార్టీతో సంబంధం లేదు
- రాహుల్ యాత్ర సమాచారం లేదు: మమత
- పంజాబ్‌లో కాంగ్రెస్‌తో చర్చలు లేవు
- మొత్తం 13 సీట్లూ మేమే గెలుస్తాం: మాన్

2

ఏసీబీ వలలో 100 కోట్ల తిమింగలం!





మణికొండలోని ఆదిత్య విల్లా బాక్స్‌లో శివబాలకృష్ణ ఇల్లు

- హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఇంట్లో ఏసీబీ సోదాలు
- కట్టలుకట్టలుగా నగదు.. 5 కిలోల పసిడి.. 70ఎకరాల పత్రాలు
- పదుల సంఖ్యలో ఐఫోన్లు.. 50కి పైగా ఖరీదైన వాచీల స్వాధీనం
- హెచ్ఎండీఏలో ప్లానింగ్ డైరెక్టర్‌గా అధికార దుర్వినియోగం
- భారీగా ముడుపులు స్వీకరించి నిర్మాణ సంస్థలకు అనుమతులు
- గత ప్రభుత్వ హయాంలో ఏకకాలంలో రెండు పదవుల నిర్వహణ
- ఎన్నికల ముందు రెరా సెక్రటరీ, మెట్రో ప్లానింగ్ డైరెక్టర్‌గా బదిలీ
- శివబాలకృష్ణ ఆస్తుల మార్కెట్ విలువ 20 కోట్లు: అధికారులు
- వాస్తవ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా!

హైదరాబాద్ సిటీ/నార్సింగ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అవినీతి నిరోధక శాఖ వలకు రూ.100కోట్ల తిమింగలం చిక్కింది! 2018-23 కాలంలో హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలో కీలక స్థానంలో పనిచేసిన శివబాలకృష్ణ.. కోట్లాది రూపాయల ఆస్తులు అక్రమంగా కూడబెట్టినట్టు వచ్చిన ఆరోపణలు, వాటిపై తాజా ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. శివబాలకృష్ణ, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఎనిమిది బృందాలుగా విడిపోయిన ఏసీబీ అధికారులు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల సోదాలు చేశారు. గురువారం కూడా సోదాలు కొనసాగే అవకాశముంది. శివబాలకృష్ణ ఆస్తుల విలువ రూ.20 కోట్ల దాకా ఉంటుందని తనిఖీలు నిర్వహించిన అధికారులు తెలిపారు. కానీ, వాస్తవంగా వాటి మార్కెట్ విలువ రూ.100 కోట్ల పైనే ఉంటుందని అంచనా. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర ఆధ్వర్యంలో అధికారులు మణికొండలోని శివబాలకృష్ణ నివాసం, అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. పదికి పైగా ఐఫోన్లు.. అత్యంత ఖరీదైన 50 వాచీలు.. కట్టలు కట్టలుగా నగదు.. బీరువాలో దాచిన 5 కిలోల

మిగతా 3వ పేజీలో...





డబ్బులిస్తేనే మందులిస్తాం!

అప్పటి వరకు సరఫరా చేయలేం.. చేతులెత్తేసిన ఔషధ ఏజెన్సీలు

- టీఎస్ఎంఎస్ఐడీసీకి అసోసియేషన్ లేఖ
- పెండింగ్ బకాయిలు రూ.1600 కోట్లు
- 10 నెలలుగా ఒక్కరూపాయి చెల్లించలే
- ఇచ్చిన చెక్కులూ బౌన్స్ అయిన వైనం

12



కూలిన రష్యా సైనిక విమానం

» 65 మంది ఉక్రెయిన్ ఖైదీలు సహా 74 మంది దుర్మరణం

మాస్కో, జనవరి 24: ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను తరలిస్తున్న రష్యా సైనిక రవాణా విమానం కుప్పకూలింది. అందులోని 65 మంది ఖైదీలు, ఆరుగురు సిబ్బంది సహా మొత్తం 74 మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటన బుధవారం రష్యాలోని బెల్గోరాడ్‌లో జరిగింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియ లేదు. ఉక్రెయిన్ బలగాలే క్షిపణుల ద్వారా విమానాన్ని కూల్చివేశాయని రష్యా చట్టసభల సభ్యులు ఇద్దరు ఆరోపించారు. బెల్గోరాడ్ ప్రాంతానికి క్షిపణి దాడి హెచ్చరికలు ఉన్నట్లు బెల్గోరాడ్ గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్‌కోవ్ ప్రమాదం సంభవించడానికి కొద్ది సమయం ముందే తన టెలిగ్రామ్ చానల్‌లో వెల్లడించడం గమనార్హం. 'ఖైదీల మార్పిడి కోసం రష్యా సైనిక విమానం ఖైదీలను తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింద'ని రష్యా రక్షణ శాఖను ఉటంకిస్తూ ఆర్ఐఏ నోవోస్టి అనే వార్తా సంస్థ పేర్కొంది. విమానం కూలిన ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దానిలో విమానం నేలకొరగడం, మంటలు చెలరేగడం కనిపిస్తోంది.

లోక్‌సభ ఎన్నికలయ్యాక రాహుల్ అరెస్టు: హిమంత

గువాహటి, జనవరి 24: లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ అరెస్టు అవుతారని అసోం సీఎం హిమంతబిశ్వశర్మ అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు అనుమతించకపోయినప్పటికీ బారికేడ్లను తొలగించుకుని గువాహటి గుండా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య మంగళవారం ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రాహుల్‌గాంధీతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలపై పోలీసులు కేసు నమోదుచేశారు. దీనిపై సిబ్‌సాగర్ జిల్లాలోని నజిరాలో బుధవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో హిమంత మాట్లాడారు. హింసాత్మక ఘటనపై కేసుకు సంబంధించి లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ అరెస్టు అవుతారని చెప్పారు. దర్యాప్తు కోసం ఈ కేసును అసోం సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ జీపీసింగ్ తెలిపారు.

నా ప్రాణం పోయేదే.. ప్రజాశీస్సులే కాపాడాయి: మమత

బర్ధమాన్, జనవరి 24: రోడ్డు ప్రమాదంలో తన ప్రాణం పోయేదేనని... ప్రజల ఆశీస్సులే తనను కాపాడాయని పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ అన్నారు. బుధవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఆమె నుదిటికి గాయం అయ్యింది. మమత ప్రయాణిస్తున్న వాహనానికి అకస్మాత్తుగా అడ్డువచ్చిన కారుని ఢీకొనకుండా డ్రైవర్ బ్రేకులు వేశారు. డ్రైవర్ పక్కన కూర్చుని ఉన్న మమత తల వాహనం అద్దానికి తగిలి గాయపడ్డారు. కాగా, మమత త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. రాహుల్ యాత్ర గురువారం పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించనున్నట్లు వెల్లడించారు. 26, 27 తేదీల్లో యాత్రకు విరామం ఇచ్చి... 28 నుంచి కొనసాగించనున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీకి దిగాలని మమత ప్రకటించిన నేపథ్యంలో జైరాం రమేష్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం.

ఎయిరిండియాకు రూ.1.10 కోట్లు జరిమానా

న్యూఢిల్లీ, జనవరి 24 : దూర ప్రాంతాలకు వెళ్లే విమానాల్లో నిర్దేశిత భద్రతా ప్రమాణాలు పాటించనందుకు ఎయిరిండియా సంస్థకు డీజీసీఏ(డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) రూ.1.10 కోట్లు జరిమానా విధించింది. ఎయిరిండియా మాజీ పైలట్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు బుధవారం ప్రకటించింది. సరిపడా ఆక్సిజన్ నిల్వలు(బ్రీతింగ్ ఆక్సిజన్) లేకపోవడంతో ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 777-200 విమానాన్ని సాన్‌ఫ్రాన్సిస్కో- బెంగళూరు మార్గంలో నడిపేందుకు ఓ పైలట్ నిరాకరించాడు. 2023 జనవరిలో జరిగిన ఈ ఘటనపై సదరు పైలట్ అక్టోబరులో డీజీసీఏకు ఫిర్యాదు చేశాడు. ఇందుకు స్పందించిన డీజీసీఏ ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆ సంస్థ ఇచ్చిన వివరణను పరిశీలించిన తర్వాత జరిమానా వేసింది. కాగా, డీజీసీఏ నిర్ణయంపై ఎయిరిండియా అభ్యంతరం వ్యక్తం చేసింది. అప్పీలుకు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని పేర్కొంది.

ఇరుపక్షాలకు 'జ్ఞానవాపి' సర్వే నివేదిక!

వారాణసీ, జనవరి 24: జ్ఞానవాపి మసీదులో భారత పురాతత్వ శాఖ (ఏఎస్ఐ) నిర్వహించిన శాస్త్రీయ సర్వేకు సంబంధించిన నివేదికను ఇరుపక్షాలకు అందజేయాలని వారాణసీ జిల్లా కోర్టు బుధవారం ఆదేశించింది. ఆ నివేదికను ఇప్పుడు బహిరంగ పరచొద్దని అన్ని పక్షాలకు స్పష్టం చేసింది. అది 17వ శతాబ్దంలో నిర్మించిన మసీదు. గతంలో అక్కడ ఉండే ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదును నిర్మించారని, అందువల్ల అక్కడ పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ నలుగురు మహిళలు కోర్టును ఆశ్రయించడంతో మసీదు ఆవరణలో శాస్త్రీయ సర్వేకు గతేడాది జూలై 21న జిల్లా కోర్టు ఆదేశించింది. గతనెల 18న ఏఎస్ఐ సీల్డ్ కవర్‌లో జిల్లా కోర్టుకు నివేదికను అందజేసింది.

గణతంత్ర వేడుకల్లో భద్రతకు 14 వేల మంది

న్యూఢిల్లీ, జనవరి 24: ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్తవ్యపథ్‌లో వేడుకలు జరగనున్న నేపథ్యంలో భద్రత పర్యవేక్షణకు దాదాపు 14 వేల మంది సిబ్బందిని కర్తవ్యపథ్ పరిసరాల్లో మోహరించినట్లు ఢిల్లీ పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది పరేడ్‌కు 77 వేల మందిని ఆహ్వానించారు. ఈ క్రమంలో వారి భద్రత కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీ చుట్టుపక్కలంతా పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేశామని స్పెషల్ కమిషనర్ ఆఫ్ పోలీస్(సెక్యూరిటీ) దీపేంద్ర పతక్ చెప్పారు. వైమానిక దాడులను ఎదుర్కొనేందుకు కూడా ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 25వ తేదీ రాత్రి 10 గంటల నుంచి ఢిల్లీ సరిహద్దును మూసివేస్తామని స్పెషల్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ట్రాఫిక్) హెచ్‌జీఎస్ తివారీ తెలిపారు.

ఈబేలో వెయ్యి ఉద్యోగాల కోత

న్యూఢిల్లీ, జనవరి 24: ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో అమెరికాలోని సాన్‌జోస్‌కు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం ఈబే చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా 1,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనుంది. కంపెనీ ఫుల్‌టైమ్ ఉద్యోగుల్లో తొలగించే ఉద్యోగులు 9 శాతానికి సమానం. సిబ్బంది, వ్యయాలు తన వ్యాపార వృద్ధిని అధిగమించినట్టుగా కంపెనీ గుర్తించడంతో తాజా నిర్ణయం వెలువడింది.. కాగా మసాచుసెట్స్‌లో వేధింపులు, నిఘా ఆరోపణలకు సంబంధించిన కేసులో ఓ జంటకు 3 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు ఈబే అంగీకరించింది. ఇదిలా ఉండగా.. తన బై విత్ ప్రైమ్ యూనిట్‌లో సిబ్బందిని తగ్గించుకుంటున్నట్టు ఇటీవల టెక్ దిగ్గజం అమెజాన్ వెల్లడించింది. ఈ యూనిట్‌లో దాదాపు 30 మందిని ఇంటికి పంపుతున్నట్టు తెలుస్తోంది. .

చైనా అగ్నిప్రమాదంలో 39 మంది మృతి

బీజింగ్,నాన్‌చంగ్, జనవరి24: తూర్పు చైనాలోని జియాంగ్జి ప్రావిన్సులో బుధవారం ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 39 మంది మృతిచెందారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో వీధి దుకాణంలో మంటలు అంటుకోవడంతో ఈ ఘటన జరిగిందని, సహాయక చర్యలు పూర్తయ్యాయని చైనా అధికారిక వార్తాసంస్థ 'జిన్హువా' వెల్లడించింది. తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి తగిన చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆదేశించారు.

ఇండియా కూటమికి బీటలు!

న్యూఢిల్లీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ సారథ్యంలోని బీజేపీని సమైక్యంగా ఎదుర్కొనే లక్ష్యంతో రూపొందిన ప్రతిపక్ష ఇండియా కూటమిలో బీటలు వారుతున్నాయి. కూటమిలోని ప్రధాన పార్టీల్లో ఒకటైన టీఎంసీ అధినాయకురాలు మమత పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని, తాము ఒంటరిగానే పోటీ చేస్తామని బుధవారం ప్రకటించారు. 'సీట్ల పంపకాలపై వారికి ఒక ప్రతిపాదన చేశాను. కానీ, దానిని వారు తిరస్కరించారు. కాబట్టే బెంగాల్‌లో ఒంటరిగా పోటీ చేయాలని మా పార్టీ నిర్ణయించింది. ఇక బెంగాల్‌లో కాంగ్రెస్‌తో మాకు ఎటువంటి సంబంధం ఉండబోదు' అని పేర్కొన్నారు. 'దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సొంతంగా 300 సీట్లలో పోటీ చేయవచ్చు. మిగిలిన స్థానాల్లో ప్రాంతీయపార్టీలు పోటీ చేస్తాయి. బెంగాల్‌లో కాంగ్రెస్ జోక్యం చేసుకుంటే మాత్రం మేం సహించేది లేదు' అని తేల్చి చెప్పారు. అయితే, జాతీయస్థాయిలో మాత్రం తాము ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉంటామని, ఎన్నికల తర్వాత ఎటువంటి వ్యూహాన్ని అనుసరించాలో అప్పుడు ఆలోచిస్తామన్నారు. 'ప్రాంతీయపార్టీలన్నీ కలిసికట్టుగా ఉంటాయి. ప్రతిపక్ష కూటమి ఏ ఒక్క పార్టీదో కాదు. బీజేపీని ఓడించటానికి ఏం చేయాలో అవన్నీ చేస్తాం' అని పేర్కొన్నారు. మరోవైపు, రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర గురువారం పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించనున్నప్పటికీ తమకు కనీసం మర్యాదకైనా ఆ కార్యక్రమం గురించి సమాచారం ఇవ్వలేదని మమత అసంతృప్తి వ్యక్తం చేశారు.



బెంగళూరులో ఇండియా కూటమి భేటీ(ఫైల్)

కాంగ్రెస్ వైఖరే కారణం: తృణమూల్

ఒంటరిగా వెళ్లాలని తమ నాయకురాలు నిర్ణయించటానికి కాంగ్రెస్ వైఖరే కారణమని తృణమూల్ నేతలు తెలిపారు. 'ఇండియా కూటమి పట్ల మేం ముందు నుంచీ చాలా ఆసక్తితో ఉన్నాం. కానీ, కాంగ్రెస్ మాత్రం ఆ కూటమి తనదే అన్నట్లుగా తొలి నుంచీ వ్యవహరిస్తోంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఫలితాల ఆధారంగా రాష్ట్రంలో 2 సీట్లు ఇవ్వటానికి ప్రతిపాదించాం (ఆ ఎన్నికల్లో బెంగాల్‌లో కాంగ్రెస్ 2 సీట్లు మాత్రమే గెల్చుకుంది). కానీ, ఆ పార్టీ 10-12 సీట్లు కావాలని డిమాండ్ చేస్తోంది' అని ఓ సీనియర్ తృణమూల్ నేత వివరించారు. తాము బలంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్లను పంచుకోవటానికి కాంగ్రెస్ ఇష్టపడటం లేదని, ప్రాంతీయపార్టీలు బలంగా ఉండి తమ ఉనికి నామమాత్రంగా ఉన్న రాష్ట్రాల్లో మాత్రం సీట్ల కోసం పట్టుబడుతోందని విమర్శించారు. తృణమూల్‌కే చెందిన మరో కీలక నేత మాట్లాడుతూ, బెంగాల్‌లోగానీ, ఇండియా కూటమి సమావేశాల్లోగానీ కాంగ్రెస్.. సీపీఎంకు అమిత ప్రాధాన్యం ఇస్తోందని, మూడు దశాబ్దాలపాటు తాము సీపీఎంతో పోరాడామని, ఆ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోలేమని స్పష్టం చేశారు.

తాత్కాలిక అవరోధమే: కాంగ్రెస్

మమతా బెనర్జీ లేకుండా తృణమూల్ కూటమిని ఊహించలేమని, పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి పోటీ చేస్తుందని, భాగస్వామ్య పక్షాలన్నీ పాల్గొంటాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ చెప్పారు. 'మమత బెంగాల్‌కు మాత్రమే కాదు, భారతదేశ నాయకురాలు. ఇండియా కూటమిలోని అత్యంత ముఖ్యమైన నేతల్లో ఆమె ఒకరు. ఒక సుదీర్ఘ ప్రయాణంలో స్పీడ్ బ్రేకర్లు ఉంటాయి. స్పీడ్ బ్రేకర్లను అధిగమిస్తాం. ఎర్ర లైట్లు పచ్చ లైట్లుగా మారుతాయి' అని పేర్కొన్నారు.. రాహుల్ యాత్రకు మమతను ఆహ్వానించలేదన్న అంశంపై స్పందిస్తూ.. మమతతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్ మాట్లాడారని తెలిపారు. కాగా తృణమూల్-కాంగ్రెస్ ఘర్షణపై బీజేపీ స్పందిస్తూ.. ఇండియా కూటమికి ప్రధాని మోదీపై వ్యతిరేకత తప్ప ఎలాంటి సైద్ధాంతిక నిబద్ధత లేదని బీజేపీ బెంగాల్ అధ్యక్షుడు సుకంతా ఎద్దేవా చేశారు.

పంజాబ్‌లో స్వీప్ చేస్తాం:మాన్

పంజాబ్‌లో ఉన్న మొత్తం 13 లోక్‌సభ స్థానాల్లో తామే గెలుస్తామని ఆమ్‌ఆద్మీపార్టీ నేత, రాష్ట్ర సీఎం భగవంత్‌సింగ్ మాన్ తెలిపారు. కాంగ్రెస్‌తో ఎటువంటి చర్చలు లేవని చెప్పారు. ఒక్కో సీటుకు ముగ్గురు చొప్పున 13 సీట్లకు అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నామని, విజయమే ప్రాతిపదికగా అభ్యర్థిని నిర్ణయిస్తామన్నారు. సీట్ల పంపకాలపై కాంగ్రెస్-ఆప్ మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ.. మాన్ ఈ ప్రకటన చేయటం గమనార్హం. కాగా పంజాబ్‌లో విడిగానే పోటీ చేద్దామని కాంగ్రెస్, ఆప్ రాష్ట్ర విభాగాలు ముందు నుంచీ తమ పార్టీ అధిష్ఠానాలపై ఒత్తిడి తెస్తున్నాయి. 2019 ఎన్నికల్లో పంజాబ్‌లో కాంగ్రెస్ 8 సీట్లు గెల్చుకోగా, ఆప్ ఒక్కటి మాత్రమే గెల్చుకుంది. అయితే, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌ను ఓడించి అధికారం చేపట్టింది.

నితీశ్ మళ్లీ యూ టర్న్?

» కర్పూరీ ఠాకూర్‌కు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు భారతరత్న ఇవ్వలేదు

» కర్పూరీ శతజయంతి సభలో నితీశ్

» తిరిగి ఎన్‌డీఏలో చేరటానికేనా?

పట్నా, జనవరి 24: జేడీయూ అధినేత, బిహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి స్నేహితులను మార్చనున్నారా?.. బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే మరోసారి ఈ అనుమానం కలుగుతోందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత వెనకబడిన వర్గాల (ఎంబీసీల) కోసం జీవితాంతం కృషి చేసిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వాలని తమ పార్టీ ఎంతోకాలంగా కేంద్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిందని, గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను కూడా డిమాండ్ చేశామని నితీశ్ బుధవారం చెప్పారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వానికి కూడా పలు మార్లు విజ్ఞప్తి చేస్తే, ఇప్పటికి పురస్కారం ఇచ్చారని తెలిపారు. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదని పరోక్షంగా పేర్కొన్నారు. కర్పూరీ ఠాకూర్ శతజయంతి నేపథ్యంలో, బుధవారం జేడీయూ నిర్వహించిన సమావేశంలో నితీశ్ ప్రసంగించారు. కర్పూరీ ఠాకూర్ పదవిని అడ్డం పెట్టుకొని కుటుంబానికి ఏనాడూ లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేయలేదని.. దాని నుంచి తాను స్ఫూర్తి పొందానని, తన కుటుంబంలో ఎవరినీ ముందుకు తీసుకురాలేదని, ఈ విషయం అందరికీ తెలుసునని నితీశ్ పేర్కొన్నారు. ఆర్జేడీని ఉద్దేశించే నితీశ్ కుటుంబ రాజకీయాల గురించి ఈ వ్యాఖ్య చేశారని ఊహాగానాలు వెలువడ్డాయి. ఇండియా కూటమిలో కాంగ్రెస్, ఆర్జేడీ కీలక భాగస్వాములన్న విషయం తెలిసిందే. నితీశ్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ చర్చలు మొదలయ్యాయి. ఆయన ఇండియా కూటమిని వదిలి తిరిగి ఎన్‌డీఏ గూటికి చేరుతారా అని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఇండియా కూటమి చెయిర్ పర్సన్‌గా ఖర్గే ఎంపికైన సందర్భంలో కూడా నితీశ్ అసంతృప్తిపై వార్తలు వెలువడ్డాయి.



కర్పూరీ ఠాకూర్‌కు నితీశ్ నివాళి



3.5 టన్నుల జటాయువు

» రూపొందించిన 99 ఏళ్ల శిల్పి రామ్ సుతార్

అయోధ్యలోని కుబేర్ తిలాపై ఏర్పాటు చేసిన 3.5 టన్నుల బరువైన జటాయువు విగ్రహాన్ని తయారు చేయడానికి 3నెలల సమయం పట్టిందని, దీనికోసం 2నెలలపాటు అనేక గ్రంథాలను విస్తృతంగా పరిశోధించినట్లు ప్రముఖ శిల్పి రామ్ సుతార్ వివరించారు. ఆయన చెక్కిన విగ్రహం ప్రస్తుతం రామమందిరానికి సమీపంలోని గుట్టపై గంభీరంగా దర్శనమిస్తోంది. 20 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు, 8 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహానికి అయోధ్యలో చోటు దక్కటం సంతోషంగా ఉందని ఆయన కుమారుడు అనిల్ రామ్ సుతార్(66) పేర్కొన్నారు. గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'తో సహ దేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఎన్నో విగ్రహాలు రామ్ సుతార్ చేతుల నుంచే జాలువారాయి. ఆయన ఈ ఫిబ్రవరిలో 99వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. రామాయణంలో కీలక పాత్ర అయిన జటాయువు విగ్రహాన్ని 85 శాతం రాగి, 5శాతం టిన్, 5 శాతం జింక్, 5శాతం సీసంతో నోయిడాలోని తమ స్టూడియోలో తయారు చేయడంలో తన తండ్రికి సహకరించానని అనిల్ తెలిపారు. అక్కడి నుంచి ట్రక్కులో అయోధ్యకు తరలించినట్లు చెప్పారు.

అయోధ్యలో అదే రద్దీ

రెండోరోజు 3లక్షల మందికి రామయ్య దర్శనం.. రద్దీపై యోగి సమీక్ష

అయోధ్య జనవరి 24: అయోధ్య నూతనంగా నిర్మితమైన రామమందిరానికి భక్తులు పోటెత్తుతున్నారు. బాల రాముడి దర్శనం కోసం బారులు తీరుతున్నారు. ఆలయం వెలుపల క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు దర్శనాలు ప్రారంభమైన తర్వాత వరుసగా రెండోరోజు బుధవారం కూడా తీవ్ర రద్దీ కొనసాగింది. బుధవారం 3లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాణప్రతిష్ఠ అనంతరం మొదటిరోజు మంగళవారం సుమారు 5లక్షల మంది ఆలయాన్ని సందర్శించారు. విపరీతమైన రద్దీ నేపథ్యంలో రామమందిరానికి వెళ్లే ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనాలను దారి మళ్లించారు. అటువైపుగా భక్తులు నడిచి వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. రద్దీ నియంత్రణలో భాగంగా సుల్తాన్‌పూర్ నుంచి అయోధ్య మార్గంలో బస్సుల రాకపోకలు నిలిపివేశారు. రద్దీని నియంత్రించడానికి ఆలయంలో చేసిన ఏర్పాట్లను సమీక్షించడానికి సీఎం యోగి ఆదిత్యనాథ్ లఖ్‌నవూలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతానికి అయోధ్యకు అదనపు బస్సు సర్వీసులను నిలిపివేయాలని ఆదేశించారు. దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారని, వారందరి భద్రత, సౌకర్యాల ఏర్పాటుతో పాటు ఎలాంటి ఆటంకం లేకుండా దర్శనం కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రామ్ పథ్, ధర్మ పథ్, జన్మభూమి పథ్‌లో ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా మాత్రమే భక్తులు సక్రమంగా ఆలయంలోకి ప్రవేశించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అయోధ్యకు రావాలనుకొనే వీఐపీలు, ప్రముఖులు కనీసం వారంరోజులు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వానికి లేదా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం వేళ పట్టణంలో శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించి, విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.



బాల రాముడి దర్శనానికి హనుమ

అయోధ్య రామమందిరంలో బాలరాముడికి ప్రాణప్రతిష్ఠ పూర్తయిన మరుసటి రోజే గర్భగుడిలోకి ఒక వానరం ప్రవేశించింది. అది ఎవరికీ, ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా కాసేపు అక్కడ ఉండి వెళ్లిపోయింది. ఈ అద్భుతమైన ఘటనను ఆలయ ట్రస్ట్ సోషల్ మీడియాలో పంచుకుంది. బాల రాముడిని దర్శించుకోవడానికి సాక్షాత్తూ స్వామి హనుమే అనుకోని అతిథిగా వచ్చినట్లు భావిస్తున్నట్లు తెలిపింది. మంగళవారం జరిగిన ఈ ఘటనను తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. 'శ్రీరామ జన్మభూమి ఆలయంలో ఓ అందమైన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఓ వానరం దక్షిణ ద్వారం నుంచి గర్భాలయంలోకి ప్రవేశించి ఉత్సవ విగ్రహం వద్దకు చేరుకుంది. ఆ విగ్రహాన్ని కింద పడేస్తుందేమోనని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది దానివైపు పరిగెత్తారు. వారిని చూసి అది ప్రశాంతంగా ఉత్తర ద్వారంవైపు వెళ్లింది. అయితే ఆ గేటు మూసి ఉండటంతో.. ఈ ఘటనను సంభ్రమాశ్చర్యాలతో చూస్తున్న భక్తుల గుంపు వైపుగా వచ్చి, తూర్పు ద్వారం నుంచి బయటకు వెళ్లిపోయింది" అని ట్రస్టు వివరించింది. గతంలో తాత్కాలిక మందిరంలో ఉంచిన పాత విగ్రహాన్నే ఇప్పుడు ఉత్సవ విగ్రహంగా పిలుస్తున్నారు. దీనిని కూడా కొత్త ఆలయం గర్భగుడిలో ఉంచారు. శ్రీరాముడిని అనుక్షణం హనుమ వెన్నంటి ఉంటాడని చెప్పడానికి ఇదో నిదర్శనంగా భక్తులు అభివర్ణించారు.

కేంద్రమంత్రులెవరూ ఇప్పుడే అయోధ్యకు వెళ్లొద్దు

అయోధ్యలో భక్తుల రద్దీ నేపథ్యంలో కేంద్రమంత్రులెవరూ ఫిబ్రవరి నెల ముగిసేవరకు బాలరాముడి దర్శనానికి వెళ్లవద్దని, వెళ్తే సామాన్య ప్రజలు ఇబ్బంది పడతారని ప్రధాని మోదీ సూచించారు. బుధవారం మోదీ నేతృత్వంలో కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠపై ప్రజల స్పందనను తెలుసుకోవాలని మోదీ ఈ సందర్భంగా మంత్రులను కోరారు. రామాలయ నిర్మాణం అత్యంత వైభవోపేతంగా, విజయవంతంగా పూర్తి కావడంపై కేంద్ర క్యాబినెట్ మోదీకి శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఇదిలా ఉండగా, బొగ్గును ఇంధన వాయువుగా(కోల్ గ్యాసిఫికేషన్) మార్చే ప్రాజెక్టులకు ప్రోత్సాహం కోసం రూ.8,500 కోట్లు కేటాయించాలని క్యాబినెట్ నిర్ణయించి ఆమోదం తెలిపింది. మరోవైపు, బొగ్గును సింథటిక్ నాచురల్ గ్యాస్‌గా మార్చేందుకు కోల్ ఇండియా, గెయిల్ ఆధ్వర్యంలో ఒక జాయింట్ వెంచర్, బొగ్గును అమ్మోనియం నైట్రేట్‌గా మార్చేందుకు కోల్ ఇండియా, బెల్ ఆధ్వర్యంలో ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం ప్రధాని నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల కమిటీ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

లోకం తీరు



మోదీ నిజంగా ఉపవాసం చేశారా?

» కాంగ్రెస్ నేత మొయిలీ తీవ్ర వ్యాఖ్యలు

బెంగళూరు, జనవరి 24: అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠకు ముందు ప్రధాని మోదీ 11 రోజుల పాటు చేసిన అనుష్ఠానంపై కాంగ్రెస్ సీనియర్ నేత వీరప్ప మొయిలీ అనుమానాలు వ్యక్తం చేశారు. తాను ఓ డాక్టర్‌తో మాట్లాడానని.. కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకొని 11 రోజుల పాటు బతకడం అసాధ్యమని ఆయన చెప్పారని తెలిపారు. "ఆయన బతికి ఉన్నారంటే అద్భుతమే. ఆయన ఉపవాసం చేశారంటే నాకు అనుమానంగానే ఉంది" అని మొయిలీ మోదీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ లహర్ సింగ్ సిరోయా ఖండించారు. ఆయన (మొయిలీ) లాగా ప్రతి ఒక్కరూ నకిలీలు కాదన్నారు.

'ప్రాణప్రతిష్ఠ'తో మృతదేహాలు లేచి నడుస్తాయా?

» ఎస్పీ నేత ప్రసాద్ మౌర్య వ్యాఖ్యలు

లఖ్‌నవూ, జనవరి 24: అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని సమాజ్‌వాదీ పార్టీ నేత స్వామి ప్రసాద్ మౌర్య ఓ మహా నాటకంగా అభివర్ణించారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ పెద్ద మోసం అన్నారు. ప్రాణప్రతిష్ఠ ద్వారా ఒక రాయి సజీవంగా మారేట్లయితే.. మృతదేహాలు మాత్రం ఎందుకు లేచి నడవలేవని ప్రశ్నించారు. కర్పూరీ ఠాకూర్ సేన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వాస్తవ సమస్యల నుంచి ఓటర్ల దృష్టి మళ్లించేందుకే బీజేపీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని ఆరోపించారు. బీజేపీ సభ్యులు నకిలీలని, ఈ కార్యక్రమం మొత్తం నకిలీదని పేర్కొన్నారు.

వైటీడీఏ పనుల్లో భారీ అవినీతి

» రిటైర్డ్ అధికారిని ఈవోగా నియమించి.. రూ.300 కోట్ల అప్పులు చూపారు

» యాదగిరిగుట్టలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్, జనవరి 24: యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ(వైటీడీఏ) పేరిట నిధుల దుర్వినియోగం చేశారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని వైటీడీఏ అతిథి గృహంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. వైటీడీఏ చేపట్టిన పనుల్లో భారీ అవినీతి జరిగిందని, రూ.300 కోట్లు అప్పులు చూపుతున్నారని చెప్పారు. రిటైర్డ్ అధికారిని ఈవోగా నియమించి, నిధులు దుర్వినియోగం చేశారన్నారు. లక్ష్మీనృసింహుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. గత ప్రభుత్వం నిధులు కేటాయించి ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని సంబంధిత వైటీడీఏ అధికారులను ప్రశ్నించారు. కొండకింద అవసరం లేకున్నా ఫ్లైఓవర్ నిర్మించి ఆటో కార్మికులు, స్థానిక వ్యాపారులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి పనులపై ఫిబ్రవరి తొలి వారంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో స్థానిక ఎమ్మెల్యే, వైటీడీఏ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి చెప్పారు. ఆటోలను కొండపైకి అనుమతించేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. పట్టణంలో మంజూరైన కోర్టు కోసం దేవస్థానానికి చెందిన భవనమైనా కేటాయించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేను ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో పాతగుట్ట చౌరస్తా నుం చి స్థానిక సింహద్వారం వరకు కాలినడకన వెళ్లి ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య తదితరులున్నారు. కాగా బొమ్మలరామారం మండలం హాజీపూర్‌లో సైకో శ్రీనివాస్‌రెడ్డి చేతిలో హత్యకు గురైన బాలికల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీనిచ్చారు.

పర్యాటక రంగానికి పెద్దపీట

» మౌలిక సదుపాయాల కల్పన: జూపల్లి

» మాడ్రిడ్‌లో అంతర్జాతీయ టూరిజం ఫెయిర్.. తెలంగాణ స్టాల్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి24 (ఆంధ్రజ్యోతి): విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ ఐఎఫ్ఈఎంఏలో జరుగుతున్న అంతర్జాతీయ టూరిజం ట్రేడ్ ఫెయిర్‌లో తెలంగాణ పర్యాటకశాఖ స్టాల్‌ను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోనాల పండుగను కనుల పండువగా నిర్వహించారు. ఒగ్గుడోలు, ఒగ్గు కథ, కూచిపూడి, భరత నాట్యం కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విదేశీ పర్యాటకులు తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతికశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటకశాఖ డైరెక్టర్ కె.నిఖిల, పర్యాటక సంస్థ ఎండీ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీలో నిరసన ఉద్రిక్తం!

» వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దంటూ ఏబీవీపీ నిరసన

» ఏబీవీపీ విద్యార్థి సంఘం కార్యదర్శి ఝాన్సీ జుట్టు పట్టుకు లాగి అరెస్టు

రాజేంద్రనగర్, జనవరి24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలకు చెందిన భూములను కొత్త హైకోర్టు భవన సముదాయ నిర్మాణం కోసం కేటాయించొద్దంటూ ఏబీవీపీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. ఏబీవీపీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు సూర్యప్రకాశ్, మహేశ్, ప్రదీప్, అఖిల్, భార్గవ్, చందు, చరణ్, శివ నాయకత్వంలో పలువురు విద్యార్థులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చేపడుతున్న నిరసనల కు మద్దతు ప్రకటించారు. 16రోజులుగా విద్యార్థులు తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నా వర్సిటీ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, అధ్యాపకులు ఎందుకు సహకరించడం లేదంటూ వారిని అడిగేందుకు వెళ్తున్న ఏబీవీపీ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో వర్సిటీవైపు పరుగెత్తుతున్న ఝాన్సీని మహిళా కానిస్టేబుళ్లు స్కూటీపై వెంబడించి జుట్టుపట్టి లాగారు. దీంతో ఆమె కింద పడ్డారు. అనంతరం ఆమెతోపాటు మరో 20 మంది నాయకులను అరెస్ట్ చేసి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. కాగా ఏబీవీపీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పట్ల పోలీసుల తీరును ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా ఖండించారు. ఝాన్సీని మహిళా పోలీసులు జుట్టు పట్టి లాగుతున్న వీడియోను ఎక్స్‌లో కవిత పోస్టుచేసి ఈ చర్య ఆమోదయోగ్యం కాదన్నారు. ఇది దురహంకార చర్య అని, పోలీసులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయ భూములను హైకోర్టు కోసం ఇవ్వడాన్ని సీపీఎం తరపున ఖండిస్తున్నామని ఆపార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఏబీవీపీ నేత ఝాన్సీ పట్ల పోలీసుల తీరును రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వైశ్రీధర్ ఖండించారు.



ఝాన్సీ జుట్టు పట్టి లాగుతున్న మహిళా పోలీసులు

ఖైదీలకు క్షమాభిక్షపై ప్రభుత్వం చర్యలు

» 150 మంది ఖైదీల విడుదలకు చాన్స్!


» త్వరలో వెలువడనున్న మార్గదర్శకాలు



హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జీవిత ఖైదు అనుభవిస్తూ.. అనారోగ్యం, వయోభారం, ఇతర సమస్యలతో జైళ్లలో ఇబ్బంది పడుతున్నవారి శిక్షాకాలాన్ని తగ్గించి, క్షమాభిక్ష ప్రసాదించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక.. గత సర్కారు రెండు దఫాల్లో 400 మంది ఖైదీలను క్షమాభిక్షపై విడుదల చేసింది. రేవంత్ సర్కారు కూడా ఇప్పుడు ఈ అంశంపై దృష్టిసారించింది. క్షమాభిక్షపై నూతన మార్గదర్శకాలను విడుదల చేయనుంది. దీనిపై జైళ్లశాఖ, పోలీసు ఉన్నతాధికారులు భేటీ అవుతున్నారు. తాజాగా డీజీపీ రవిగుప్తా, జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా, ఇతర ఉన్నతాధికారులు ఈ అంశంపై చర్చించారు. ప్రాథమిక అంచనా ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర కారాగారాలు, జిల్లా జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్న 150 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్షను ప్రసాదించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. క్షమాభిక్షకు మహిళలకు ఐదేళ్లు, పురుష ఖైదీలకు 7 ఏళ్లను కటాఫ్‌గా నిర్ణయించే అవకాశముంది. ప్రస్తుతం 14 జైళ్లలో 276 మంది జీవిత ఖైదీలున్నారు. వారిలో 50 మంది పదేళ్లు, 9 మంది 25 ఏళ్ల మేర శిక్షను పూర్తిచేసుకున్నారు.

మేడిగడ్డలో పగుళ్ల వరద

కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీలోని కుంగుబాటుకు గురై బీటలు వారింది ఏడో బ్లాకులోని 20వ నంబరు పిల్లరు ఒక్కటే కాదా? బ్యారేజీ నిర్మాణంలో మరిన్ని లోపాలున్నాయా? మిగతా పిల్లర్లకూ పగుళ్లు ఏర్పడ్డాయా? ఈ ఫొటోలు చూస్తే ఈఅనుమానాలు నిజమేననిపిస్తాయి. బ్యారేజీలోని 6, 7 బ్లాకుల మధ్య ఉండే 22వ పిల్లర్ (డబుల్ పిల్లర్) నిలువునా పగుళ్లు తేలింది. అలాగే 20వ పిల్లరు వద్ద గేటు అమర్చే ప్రదేశంలో పిల్లరుకు మధ్య పగుళ్లు తేలిన ఫొటోలూ ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. అయితే.. 6,7 బ్లాకు లు కలిసి ఉన్న 22వ పిల్లర్ మధ్య ఏర్పడ్డ పగుళ్లను ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరించడం లేదు. సాధారణంగా డబుల్ పిల్లర్ల మధ్య కింది నుంచి పైవరకు గ్యాప్ ఉంటుందని, అది వరద ఉధృతి వల్ల ఏర్పడ్డ పగుళ్లు కావని చెబుతున్నారు. -మహదేవపూర్ రూరల్



గేటు భాగంలో నిలువునా పగుళ్లు తేలిన 20వ పిల్లరు

జనసేనలో చేరిన పృథ్వి, జానీ మాస్టర్

» పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పవన్



అమరావతి, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ నటుడు, ఎస్వీబీసీ మాజీ చైర్మన్ పృథ్వీరాజ్, ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ బుధవారం జనసేన పార్టీలో చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ తన కుటుంబ సభ్యులను పవన్‌కల్యాణ్‌కు పరిచయం చేశారు.

మదర్ డెయిరీ ప్రస్తుత పాలక మండలి రద్దు

» హైకోర్టు తీర్పు.. త్వరలోనే కొత్త పాలక మండలి ఎన్నిక

నల్లగొండ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మదర్ డెయిరీ(నార్మూల్) ప్రస్తుత పాలక మండలిని రద్దు చేస్తూ హైకోర్టు బుధవారం తీర్పునిచ్చింది. రంగారెడ్డి-నల్లగొండ జిల్లాల పరిధిలో కొనసాగుతున్న మదర్ డెయిరీ పాలక మండలికి గతేడాది సెప్టెంబరు చివరి వారంలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం అప్పుడే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో పాటు ఎన్నికల అధికారిని కూడా నియమించారు. అయితే, ఆ పాలక మండలి అప్పటి అధికార పార్టీ పెద్దల అండతో ఎన్నికలు నిర్వహించకుండా అలాగే కొనసాగుతూ వచ్చింది. పాలక మండలిని రద్దు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డెయిరీ పరిధిలోని సుమారు 60 సొసైటీల అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా సహకార అధికారితో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సహకారశాఖ అధికారులు పాలక మండలిని రద్దు చేశారు. కానీ, పాలకమండలి కోర్టును ఆశ్రయించడంతో స్టే లభించింది. ఈ స్టే పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పాలక మండలిని రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు వెలువరించింది. మదర్ డెయిరీ పరిధిలో 275 సొసైటీలకు ఓటు హక్కు ఉండగా, 30వేల మంది రైతులు డెయిరీలో భాగస్వాములుగా ఉన్నారు. కోర్టు తీర్పుతో డెయిరీ పాలక మండలికి త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి.

టీడీపీలోకి భారీ వలసలు!

» చంద్రబాబు సమయం కోరిన డజను మంది వైసీపీ ఎమ్మెల్యేలు

» వీరిలో 8 మంది హైదరాబాద్‌లోనే మకాం

అమరావతి, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రాబోయే ఎన్నికలకు అభ్యర్థుల ఖరారు వ్యవహారం.. అధికార పక్షం వైసీపీలో పెద్ద చిచ్చే రేపినట్లు కనిపిస్తోంది. సీఎం జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆ పార్టీ సిటింగ్ ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీవైపు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును కలవడానికి సుమారు డజను మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఆయన సమయం కోరినట్లు టీడీపీ వర్గాలు బుధవారం వెల్లడించాయి. వీరిలో 8 మంది ప్రస్తుతం హైదరాబాద్‌లో మకాం వేసి ఆయన ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి భేటీ అవడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో రాయలసీమ ఎమ్మెల్యేలు ముగ్గురు, కోస్తాకు చెందిన ఐదుగురు ఉన్నట్లు సమాచారం. రాయలసీమలో ఒక మాజీ మంత్రి వీరిలో ఒక ఎమ్మెల్యేతో మాట్లాడినట్లు సమాచారం. కాగా, వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన నరసరావుపేట లోక్‌సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు త్వరలో తమ పార్టీలోకి వస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి. ఆయనకు నరసరావుపేట లోక్‌సభ సీటే ఇచ్చే అవకాశం ఉందని వెల్లడించాయి. ఆయనతో పాటు పల్నాడు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు చేరబోతున్నట్లు చెబుతున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలు, ఒక మాజీ ఎమ్మెల్యే, కొందరు రాజకీయ ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

నేటికి 1500వ రోజుకు అమరావతి ఉద్యమం

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): అన్నదాతల అమరావతి ఉద్యమం నేటికి 1500 రోజులకు చేరింది. దేశ చరిత్రలో సుదీర్ఘ సమరశీల పోరాటంగా ఈ ఉద్యమం నిలిచిపోయింది. రైతుల ఉద్యమాన్ని ఎప్పటికప్పుడు భగ్నం చేసేందుకు జగన్ సర్కారు చేయని యత్నం లేదు. ఇప్పటివరకు 2600 మంది పై 600కు పైగా కేసులు బనాయించారు. నాలుగేళ్లలో 250మంది రైతులు గుండెలు పగిలిచనిపోయారు.

సంతోషంగా దిగిపోతా!

» 'ఇండియా టుడే' సదస్సులో ఏపీ సీఎం జగన్

తిరుపతి/అమరావతి, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): 'వై నాట్ 175' అంటూ ఊరూవాడా ఊదరగొడుతున్న ఏపీ సీఎం జగన్.. తొలిసారిగా నిరాశాపూరిత 'స్వరం' వినిపించారు. '56 నెలలుగా అధికారంలో ఉన్నాను. నేను బెటర్‌గానే చేశానని అనుకుంటున్నా. ఎలాంటి విచారం లేదు. ఇప్పటికిప్పుడైనా సంతోషంగా దిగిపోతా' అని వ్యాఖ్యానించారు. బుధవారం రెండో రోజు జరిగిన 'ఎడ్యుకేషన్ సమ్మిట్'లో సీఎం జగన్ పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మీరు మళ్లీ అధికారంలోకి వస్తారా' అని రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశ్నించగా.. 'హోప్ ఈజ్ స్ట్రాంగర్ దేన్ రియాలిటీ' (వాస్తవం కంటే ఆశ/నమ్మకం బలమైనది) అని జగన్ వ్యాఖ్యానించారు. ఆ తర్వాత.. '56 నెలలుగా అధికారంలో ఉన్నాను. నేను బెటర్‌గానే చేశానని అనుకుంటున్నా. ఇప్పటికిప్పుడైనా సంతోషంగా దిగిపోతా' అంటూ ఎన్నికల ముందు 'ఓటమి' స్వరం వినిపించారు.

చెత్తకుప్పలో నవజాత శిశువు

» చికిత్స పొందుతూ చిన్నారి మృతి.. నల్లగొండ జిల్లాలో ఘటన



చెత్తకుప్పలో లభ్యమైన మగశిశువు

కొండమల్లేపల్లి, జనవరి 24: తల్లి ఒడిలో ఆడుకోవాల్సిన ఓ నవజాత మగ శిశువు చెత్త కుప్పలోకి చేరి చివరకు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో జరిగింది. బుధవారం ఉదయం సాగర్ రోడ్డు వాసవీబజార్‌లో బోయ సంధ్య ఇంటి వెనుక చెత్త కుప్పలో నుంచి శిశువు ఏడుపు వినపడటంతో స్థానికురాలు రమావత్ రజిత అక్కడికి వెళ్లి చూసింది. గ్రహణమొర్రితో జన్మించిన మగ శిశువు ఏడుస్తూ కనిపించడంతో అక్కడి నుంచి బయటకు తీసి పోలీసులకు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారమిచ్చింది. ఎస్‌ఐ వీరబాబు అక్కడికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఐసీడీఎస్ అధికారుల సహాయంతో శిశువును అంబులెన్స్‌లో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పసికందుకు ప్రథమచికిత్స చేశారు. శిశువు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ఆ శిశువు మృతిచెందాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు.

ఏఐబీపీ ప్రాజెక్టుల స్థితిగతులపై 29న జలశక్తి శాఖ సమీక్ష

» తెలంగాణ, కర్ణాటక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సాగు విస్తీర్ణం పెంపుతోపాటు పొలాలకు నీటి సౌకర్యం అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అమల్లో ఉన్న సత్వర సాగునీటి వినియోగ పథకం (ఏఐబీపీ) ప్రాజెక్టుల స్థితిగతులపై ఈ నెల 29న న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ సమీక్ష నిర్వహించనుంది. తెలంగాణతోపాటు కర్ణాటక ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కేంద్రం.. ఈ కీలక సమావేశానికి హాజరుకావాలని రాష్ట్రాలకు సమాచారం పంపింది. ఉమ్మడి రాష్ట్రంలో 2006-07లో తెలంగాణలో 11 ప్రాజెక్టులకు ఏఐబీపీ కింద సహాయం చేసేందుకు కేంద్రం ముందుకొచ్చింది. వీటిలో రాలివాగు, మత్తడివాగు, గొల్లవాగు, పాలెంవాగు పూర్తికాగా చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంతోపాటు నీల్వాయిలోని పెద్దవాగు, రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం, జగన్నాథపూర్ వద్ద ఉన్న పెద్దవాగు, ఇందిరమ్మ వరద ప్రవాహ కాలువ, కొమరంభీం, ఎస్సారెస్పీ రెండో దశ ప్రాజెక్టుల స్థితిగతులపై కేంద్రం సమీక్షించనుంది. మరోవైపు రాష్ట్రంలో 4ప్రాజెక్టులకు ఏఐబీపీ కింద సహాయం పొందాలని ప్రభుత్వం యోచిస్తోంది. వీటిలో చనాకా కొరాటా, చిన్నకాళేశ్వరం (ముక్తేశ్వర్), మొడికుంటవాగులతోపాటు పాలమూరు-రంగారెడ్డి ఉన్నాయి.

ఏసీబీ వలలో 100 కోట్ల తిమింగలం!

(మొదటి పేజీ తరువాయి)

బంగారు నగలు, 70 ఎకరాలకు సంబంధించిన భూముల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శివబాలకృష్ణ ఇంట్లో రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపిన అధికారులు.. ఆయన ఆస్తుల మార్కెట్ విలువ రూ.20 కోట్లకు పైగానే ఉంటుందని వెల్లడించారు. కాగా.. తమ సోదాలు గురువారం సాయంత్రం దాకా కొనసాగుతాయని, ఆ తర్వాత ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామని సుధీంద్ర తెలిపారు.

రెండు పదవులూ కష్టమే అయినా..

గత ప్రభుత్వ హయంలో చక్రం తిప్పిన శివ బాలకృష్ణ.. మునిసిపల్ శాఖలో ప్లానింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతూనే హెచ్ఎండీఏ డైరెక్టర్ పోస్టు పొందారు. మున్సిపల్ శాఖలో డైరెక్టర్ ఐదారేళ్లకు పైగా, హెచ్ఎండీఏలో డైరెక్టర్‌గా రెండు విడతలుగా సుమారు ఎనిమిదేళ్ల పాటు కొనసాగారు. సుమారు ఐదేళ్ల పాటు ఏకకాలంలో జోడు పదవుల్లో కొనసాగారు. ఆ సమయంలో ఆయన అమీర్ పేటలోని తన కార్యాలయానికి అప్పుడప్పుడు మాత్రమే వచ్చేవారు. సచివాలయం నుంచే బాధ్యతలు నిర్వర్తించేవారు. శివబాలకృష్ణ చేపట్టిన రెండు పదవులూ అత్యంత కీలకమైనవి కావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా బహుళ అంతస్తుల భవనాలు, భారీ లే-అవుట్ల అనుమతుల విషయంలో ఆయన ప్రముఖంగా వ్యవహరించారు. మాసాబ్‌ట్యాంక్ ప్రాంతంలోని ఆఫీసులో రాత్రుళ్లు సైతం డెవలపర్లతో భేటీలు జరుపుతూ అక్రమంగా అనుమతులిచ్చి లబ్ధి పొందారనే ఆరోపణలున్నాయి.

హెచ్ఎండీఏలో ప్రైమ్ ఏరియాలన్నీ ఆయనవే..

హెచ్ఎండీఏలో నాలుగు జోన్లు (శంకర్ పల్లి, శంషాబాద్, మేడ్చల్, ఘట్ కేసర్) ఉండగా.. ఒక్కో డైరెక్టర్ రెండు జోన్ల పరిధిలో భవన నిర్మాణ, లే-అవుట్ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. కానీ, గత ప్రభుత్వ హయాంలో శివ బాలకృష్ణ ఈ నాలుగు జోన్లనూ తానేచూశారు. హెచ్ఎండీఏలో మరో డైరెక్టర్ ఉన్నా.. ఆయన్ను ఏడాది పాటు మేడ్చల్ జోన్‌లో కేవలం రెండు మండలాలకు పరిమితం చేశారు. మిగతా హెచ్ఎండీఏ పరిధిలో అన్ని భవన నిర్మాణాలకు, లే-అవుట్లకు అనుమతుల విషయంలో ఈయనే కీలకం కావడంతో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నట్లు అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. మరీ ముఖ్యంగా.. కోకాపేట, పుప్పాలగూడ, నార్సింగి, మణికొండ ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టుల అనుమతుల్లో పెద్ద ఎత్తున అక్రమ లావాదేవీలు జరిగినట్టు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఆయన్ను రెరా సెక్రటరీగా, మెట్రో ప్లానింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. కొత్త ప్రభుత్వంలో అనుకూలమైన పోస్టుకు ఎదురు చూస్తున్న క్రమంలోనే ఆయనపై ఏసీబీ దాడులు జరిగాయి. మాజీమంత్రి వ్యవహారాలు చక్కబెడుతూ కోట్లకు పడగలెత్తిన విషయాన్ని గుర్తించినందునే ప్రస్తుత ప్రభుత్వం అవినీతి నిరోధక శాఖను రంగంలోకి దింపిందని విశ్వసనీయ వర్గాల సమాచారం.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అధికారి

రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖల్లో అవినీతి

» ఎక్కువగా అవినీతి జరుగుతున్న శాఖల్లో ఎక్సైజ్ ఒకటి

» ఎక్స్‌లో ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్ పోస్టు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) చీఫ్ సీవీ ఆనంద్ చెప్పారు. ఈ మూడింటితోపాటు.. ఎక్కువగా అవినీతి జరుగుతున్న శాఖల్లో ఎక్సైజ్ విభాగం కూడా ఉందని పేర్కొన్నారు. 'ఏసీబీ రాకింగ్' అంటూ ఎక్స్‌లో బుధవారం వచ్చిన ఓ పోస్టింగ్‌కు బదులుగా ఆయన పై వ్యాఖ్యలు చేస్తూ కామెంట్ పెట్టారు. అవినీతి కేసుల్లో పట్టుబడుతున్న అధికారులు తిరిగి విధుల్లో చేరుతున్నారంటూ ఎక్స్‌లో వచ్చిన మరో పోస్టుకు ఆయన స్పందిస్తూ.. రాజకీయం, ఇతరాత్ర కారణాలతో అలా జరుగుతోందని బదులిచ్చారు. ఏసీబీ చీఫ్ స్వయంగా అవినీతి శాఖలపై పోస్టు చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

51,924 ఖాళీలకు 1,20,654 దరఖాస్తులు

» ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ముగిసిన గడువు.. ఫిబ్రవరి 11న పరీక్ష

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. ఐదో తరగతిలో ప్రవేశాలకు ఆయా గురుకులాల వారీగా కలిపి మొత్తం 51,924 సీట్లుండగా అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,20,654 దరఖాస్తులు వచ్చాయి. బాలురు 60,650, బాలికలు 60,004 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకు వచ్చిన దరఖాస్తులన్ని పరిశీలించి పూర్తి వివరాలు లేని వాటిని అధికారులు తిరస్కరించనున్నారు. పరిశీలన పూర్తిచేసి ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్టు ఎస్సీ గురుకుల సెక్రటరీ నవీన్ నికోలస్ ప్రకటించారు. పరీక్షకు వారం ముందే హాల్‌టికెట్లను సంబంధిత గురుకులాల వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష, ఫలితాల విడుదల, సీట్ల కేటాయింపు వరకు ఎస్సీ గురుకులం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

26న భారత్ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) :అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 26న భారత్ జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాసబ్ ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్‌లో చేపట్టనున్న ఈ సమావేశానికి హాజరు కావాలని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రొఫెసర్లు కూడా సమావేశంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు.

28న మధ్యప్రదేశ్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 28న ఓబీసీ ఫ్రంట్ చేపట్టనున్న పీడిత్ అధికార్ యాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొననున్నారు. మధ్యప్రదేశ్ ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో దాతియా పట్టణంలో ఈ యాత్రను ప్రారంభించి, ఆమె ప్రసంగించనున్నారు.

వరంగల్ మహా నగర పాలక సంస్థ

టెండరు కోరుతూ ప్రకటన

టెండరు ప్రకటన నం.EE-III/GWMC/CTN/32/e-proc/2023 తేది: 23.01.2024

దాఖలు చేయబడినది: రూ.35.95 లక్షల కొరకు సాధారణ నిధుల క్రింద (8) పనుల కొరకు ఆన్‌లైన్ టెండరు ప్లాట్‌ఫారం "tender.telangana.gov.in పై జాబితా చేయబడిన పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్లు/ఏజెన్సీల నుండి టెండర్లు కోరబడుతున్నవి. **పనుల వివరాలు:** ఎస్‌సి కొరకు కేటాయించబడినవి (1 నం.పని): రూ.9.60 లక్షలు, జనరల్ (7 నం.ల పనులు): రూ.26.35 లక్షలు, మొత్తం (8 నం.ల పనులు) : రూ.35.95 లక్షలు. **టెండరు ప్రక్రియ షెడ్యూలు:** డౌన్‌లోడింగ్ కొరకు ప్రారంభ తేది: 25.01.2024న ఉ.10.30 గం.నుండి, డౌన్‌లోడింగ్ కొరకు ఆఖరి తేది: 30.01.2024వ సా.4.00 గం. వరకు. బిడ్లు తెరచుట(సాంకేతిక) : 30.01.2024న సా.4.30 గం.వరకు. బిడ్లు తెరచుట (ఆర్థిక) : 30.01.2024న సా.6.00 గం.కు. సంప్రదించుటకు వివరాలు: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కులగుట్ట సర్కిల్, GWMC, సెల్ నం. 9701999598. **ఇమెయిల్: ee3gwmc@gmail.com.** తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా **https://tender.telangana.gov.in** లో చూడగలరు. పనుల డౌన్‌లోడింగ్ ప్రారంభం: 25.01.2024న ఉ.10.30 గం.నుండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వరంగల్ మహానగర పాలక సంస్థ.

DIPR RO No. 9711-PP/CL/ADVT/1/2023-24 తేది: 24.01.2024

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్

జిల్లా మేనేజరు కార్యాలయం, జగిత్యాల

రీ ఈ-టెండరు ప్రకటన

No.PDS2/Movl./FG 5(i)/Re Tender-Stage II/2023(397), తేది:24.01.2024

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా కార్యాలయము, జగిత్యాల వారు క్రింద తెలిపిన మండల స్థాయి మల్యాల గోదాము నుండి సంబంధిత మండలములలో గల చౌక ధరల దుకాణములకు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు, MDM బియ్యం స్కూల్ పాయింట్ వరకు మరియు ICDS బియ్యం ICDS సెంటర్ వరకు రవాణా చేయుటకోసం 2023-25 సంవత్సరములకు అనగా 01-10-2023 నుండి 30-09-2025 వరకు గాను ఫ్లాట్ రేట్ ప్రకారము క్వింటాలు ఒక్కింటికి దూరంతో సంబంధం లేకుండా ఈ దిగువ తెలుపబడిన మండల స్థాయి గోదాముకి రీ-టెండర్ కోరుచున్నారు.

మండల స్థాయి గోదాము వివరాలు : మల్యాల : ఆసక్తి గల వారు టెండర్ ఫారములు (ఐదింటికి పీలుండేని) మరియు నియమ నిబంధనల కొరకు రూ.15,000/- (తిరిగి చెల్లించబడని) డిపాజిట్ District Manager, TSCSCL, Jagtial గారి పేరు మీద డి.డి. చెల్లించి https://eprocurement.telangana.gov.in/ లో రిజిస్టర్ చేసుకొని డౌన్‌లోడ్ చేసుకోగలరు. టెండరు వివరములు : • టెండరు ఫారములో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే తేది / సమయం : 25.01.2024, ఉ.11.30, • టెండరు ఫారముల ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే చివరి తేది / సమయం : 29.01.2024, సా.5.00 గం.లకు, • ఆన్‌లైన్‌లో టెండర్ సమర్పణకు చివరి తేది / సమయం : 29.01.2024, సా.5.30 గం.లకు, • టెండర్ డాక్యుమెంట్ జిల్లా ఆఫీసులో సమర్పించే తేది / సమయం : 30.01.2024, ఉ.11.00 గం.లకు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నం.7981952452, 9704673876

Sd/- Addl. Collector & EOED, TSCSCL::Jagtial

DIPR RO No.9737-PP/CL/ADVT/1/2023-24, తేది:24.01.2024

తెలంగాణ ప్రభుత్వం

దేవాదాయ ధర్మాదాయ శాఖ

నమూనా-ఫారం-1(నిబంధన 4 (1) చూడగలరు)

వంశంపారంపర్యంకాని ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

మెమోనెం.జి2/0585/2024, తేది: 18.01.2024 ప్రకారం శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ గారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల ఈ క్రింది దేవాలయముకు నోటిఫికేషన్ ఇచ్చియున్నారు.

శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయం, కొత్తగట్టు (గ్రామము), శంకరపట్నం (మండలం), కరీంనగర్ టౌన్ & జిల్లా

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా! ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పై దేవస్థానములకు నోటీసులు ప్రచురించబడిన తేది నుండి 20 రోజుల అనంతరము దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టము 30/1987 (సవరించబడిన చట్టము 33/2007, రూల్ (4), సబ్ రూల్ (1) సెక్షన్, 15 ఉప సెక్షన్ (2) కి లోబడి వంశపారంపర్యంకాని ధర్మకర్తల మండలి నియమించబడును. కావున ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకము కొరకు వారి దరఖాస్తులను సెక్షన్ 17 మరియు ఉప సెక్షన్ (3) ననుసరించి నిర్ణీత ప్రొఫార్మా (ఫారము-II) లో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 20 రోజుల లోపు శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ గారికి లేదా శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్ జిల్లా వారికి పంపవచ్చును.

సం/- వి.అనిల్ కుమార్, కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్

DIPR Ro No. 9720-PP/CL/ADVT/1/2023-24, తేది: 24.01.2024

నగర పాలక సంస్థ కార్యాలయం : ఖమ్మం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No. 48/DB/KMC/E621/2023-24, తేది: 23.01.2024

1. ఎ) మొత్తం పనులు: 06 నం.లు, బి) పనుల స్వభావం: i) శ్రీనివాస నగర్ వంతెన (పాత వెంకటగిరి గేట్) నుండి మధ్య రైల్వే గేట్ వరకు పోల్ బదిలీ మరియు సిసి డ్రైన్ నిర్మాణం. ii) శ్రీనివాస నగర్ వంతెన (పాత వెంకటగిరి గేట్) నుండి మధ్య రైల్వే గేట్ వరకు సి.సి. రోడ్ వేయుట iii) శ్రీనివాస నగర్ వంతెన (పాత వెంకటగిరి గేట్) నుండి మధ్య రైల్వే గేట్ వరకు పైప్‌లైన్ ఏర్పాటు. iv) శ్రీనివాస నగర్ వంతెన (పాత వెంకటగిరి గేట్) నుండి మధ్య రైల్వే గేట్ వరకు లైటింగ్ మరియు ఎలక్ట్రిక్ పోల్‌లు ఏర్పాటు మరియు ఖమ్మం నగర పాలక సంస్థలో ఇతర సివిల్ పనులు.
2. పని మొత్తం విలువ : రూ. 294.32 లక్షలు
3. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 23.01.2024న ఉ. 10.30 గం.లకు
4. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 31.01.2024న సా. 4.00 గం.లకు
5. బిడ్ తెరుచు తేది : 31.01.2024న సా. 4.30 గం.లకు

కొటేషన్ ప్రకటన (Q.N-19)

Roc No. DB/KMC/E622/Q.N-19/2023-24 తేది: 25.01.2024

అనుబంధ షెడ్యూల్ ప్రకారం "ఖమ్మం నగర పాలక సంస్థలో పన్ను చెల్లింపుదారులకు ఆస్తి పన్ను ప్రకటనల యొక్క ప్రింటింగ్ మరియు పోస్టింగ్" కొరకు సీల్డ్ కొటేషన్లు కోరుచున్నారు.

క్ర.సం.	వివరణ	తేదీలు
1.	Q.N డాక్యుమెంట్ల డౌన్‌లోడ్‌కు ప్రారంభ తేది & సమయం	25.01.2024న ఉ.10.30 గం.లకు
2.	Q.N డాక్యుమెంట్ల డౌన్‌లోడ్‌కు చివరి తేది & సమయం	02.02.2024న సా.4.00 గం.వరకు

బిల్ సెక్షన్ గది, నూతన కెఎమ్‌సి కార్యాలయం 02.02.2024న సా. 4.00 గం.ల వరకు టెండరు బాక్సులో కొటేషన్ బిడ్లు వేయవలెను మరియు అదే 02.02.2024న సా.4.30 గం.లకు తెరవబడును. మరిన్ని వివరాల కొరకు మా వెబ్‌సైట్ http://khammamcorporation.telangana.gov.in ను లాగాన్ కాగలరు.
3. సంప్రదించు అధికారి పేరు మరియు చిరునామా: మొబైల్ నం. 7093972078 (అసిస్టెంట్ ఇంజనీర్) కార్యాలయం.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఖమ్మం నగరపాలక సంస్థ

DIPR RO No: 9757-PP/CL/ADVT/1/2023-24 తేది:24.01.2024

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank

భారత ప్రభుత్వ రంగ సంస్థ भारत सरकार का उपक्रम A Government of India Undertaking

Together We Can

31 డిసెంబర్ 2023 నాడు ముగిసిన త్రైమాసిక / తొమ్మిది నెలలు కాలానికి (స్వతంత్ర / ఏకీకృత) ఆడిట్ చేయబడని (సమీక్షించబడిన) ఆర్థిక ఫలితాలు

ప్రపంచవ్యాప్త వ్యాపారం ₹22,13,360 కోట్లు 9.87% వృద్ధి

స్థూల అడ్వాన్సులు ₹9,50,430 కోట్లు 11.69% వృద్ధి

నికర లాభం ₹3,656 కోట్లు 26.86% వృద్ధి

నికర వడ్డీ ఆదాయం ₹9,417 కోట్లు 9.50% వృద్ధి

ఈక్విటీపై రాబడి 21.95% 357 బిపిఎస్ పైకి

ఆస్తుల పై రాబడి 1.01% 25 బిపిఎస్ పైకి

పరపతి వ్యయం 0.97% 24 బిపిఎస్ క్రిందికి

పి సి ఆర్ 89.01% 269 బిపిఎస్ పైకి

స్థూల నిరర్థక ఆస్తులు 4.39% 150 బిపిఎస్ క్రిందికి

నికర నిరర్థక ఆస్తులు 1.32% 64 బిపిఎస్ క్రిందికి

Y-o-Y

(₹ కోట్లలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర: 31.12.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	స్వతంత్ర: 31.12.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	స్వతంత్ర: 31.12.2023 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని)	స్వతంత్ర: 31.12.2022 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని)	స్వతంత్ర: 31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడిన)	ఏకీకృత: 31.12.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	ఏకీకృత: 31.12.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	ఏకీకృత: 31.12.2023 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని)	ఏకీకృత: 31.12.2022 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని)	ఏకీకృత: 31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడిన)
1.	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర)	32,333.93	26,217.86	93,629.19	74,502.01	1,03,186.98	35,630.18	28,338.08	1,01,780.80	79,435.72	1,11,209.76
2.	నికర లాభం / (నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల ముందు)	4,906.62	3,830.86	14,799.34	10,015.71	14,173.00	5,008.59	3,885.85	15,039.50	10,197.93	14,426.66
3.	పన్నుకు ముందు నికర లాభం / (నష్టం). (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	4,906.62	3,830.86	14,799.34	10,015.71	14,173.00	5,008.59	3,885.85	15,039.50	10,197.93	14,426.66
4.	పన్నుకు తరువాత నికర లాభం / (నష్టం) - (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	3,656.12	2,881.52	10,797.10	7,429.02	10,603.76	3,790.21	3,032.92	11,326.81	7,918.24	11,254.75
5.	ఆ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)]	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి
6.	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13
7.	రిజర్వ్స్ (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా)					64,318.01					68,750.39
8.	సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్	13,919.01	13,919.01	13,919.01	13,919.01	13,919.01	13,983.85	13,983.85	13,983.85	13,983.85	13,983.85
9.	నికర విలువ	70,893.01	58,695.78	70,893.01	58,695.78	60,195.34	75,691.28	62,928.74	75,691.28	62,928.74	64,556.51
10.	పెయిడ్ అప్ డెట్ క్యాపిటల్/ అవుట్ స్టాండింగ్ డెట్	42,139.10	30,736.10	42,139.10	30,736.10	30,736.10					
11.	మిగిలి ఉన్న రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-	-					
12.	డెట్ ఈక్విటీ రేషియో	0.59	0.52	0.59	0.52	0.51					
13.	ఒక్కో షేర్‌కి సంపాదన (ఒక్కొక్కటి రూ.10/-) (కొనసాగించబడుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కోసం)										
	1. బేసిక్	20.15	15.88	59.52	40.95	58.45	20.89	16.72	62.44	43.65	62.04
	2. డైల్యూటెడ్	20.15	15.88	59.52	40.95	58.45	20.89	16.72	62.44	43.65	62.04
14.	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-	-	-	-	-
15.	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-	-	-	-	-
16.	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు
17.	ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు

వివరణ:
1. 2015, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు కావలసిన వాటిని తెలియజేయుట) నియమావళులలోని నియమావళి 33 మరియు నియమావళి 52 కింద స్టాక్ ఎక్స్ఛేంజెస్‌తో త్రైమాసిక / తొమ్మిది నెలలు ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన నమూనా నుంచి పై సమాచారం గ్రహించబడింది. త్రైమాసిక / తొమ్మిది నెలలు ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్లలో (BSE: www.bseindia.com మరియు NSE: www.nseindia.com) మరియు బ్యాంక్ వెబ్‌సైట్‌లో (www.canarabank.com) లభించును.
2. మొత్తం సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయానికి సంబంధించిన సమాచారం Ind AS ఇంకనూ బ్యాంకుకు వర్తించనందున ఇవ్వబడలేదు.

స్థలం: బెంగళూరు
తేదీ:25.01.2024

భవేంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | హర్దీప్ సింగ్ అహ్లూవాలియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | అశోక్ చంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | దేబాషిష్ ముఖర్జీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | కె సత్యనారాయణ రాజు, ఎమ్‌డి & సిఇఓ

www.canarabank.com | 1 Bank Number 1800 1030

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

'కంచె'లు–కుట్రలు

మణిపూర్‌లో బుధవారం మీతీ రాడికల్ సంస్థ ఒకటి నిర్వహించిన సమావేశానికి దాని ఆదేశాలమేరకు ఒక కేంద్రమంత్రి, ఓ రాజ్యసభ సభ్యుడు, అన్ని పార్టీలకు చెందిన నలభైమంది మీతీ ఎమ్మెల్యేలు హాజరైనారు. మీతీ ప్రయోజనాల పరిరక్షణనిమిత్తం ఈ సమావేశం కొన్ని తీర్మానాలు చేసింది. కుకీలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించడం, కుకీ తీవ్రవాద గ్రూపులతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దుచేసుకోవడం ఇత్యాది అంశాలతో పాటు, మయన్మార్ సరిహద్దును మూసివేసి, కంచెవేయడం కూడా వాటిలో ఒకటి. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ స్వయంగా సమావేశానికి రాకపోయినా, కేంద్రప్రభుత్వానికి సమర్పించబోయే ఈ డిమాండ్ల జాబితామీద సంతకాలు చేసిన వారిలో ఆయన, ఉపముఖ్యమంత్రి, స్పీకర్ కూడా ఉన్నారు. ఇంఫాల్ నడిబొడ్డున, గతకాలపు రాజరికపాలనకు ప్రతీక అయిన కాంగ్లా కోటలో ఒక రాడికల్ సంస్థ నిర్వహించిన కార్యక్రమానికి వందలాదిమంది మీతీలు హాజరైనారు. ముందురోజు ఢిల్లీనుంచి కేంద్రహోంశాఖ తరఫున ముగ్గురు సభ్యుల బృందం తరలివచ్చి అరంబాయ్ తెంగోల్ అనే ఈ సంస్థతో రెండుదఫాలు చర్చలు జరిపింది. భారీ భద్రతా ఏర్పాట్లు, పారామిలటరీ బలగాల మోహరింపు మధ్య సదస్సు కొద్దిగంటల్లోనే ముగిసింది. ఈ డిమాండ్లన్నీ నెరవేరనిపక్షంలో మీతీ ప్రజాప్రతినిధులంతా రాజీనామాలకు సైతం సిద్ధపడతారట.

ఒక రాడికల్ సంస్థ ఇలా ఓ సమావేశం పెట్టి, రావాల్సిందేనని ఆదేశిస్తే, మీతీ నేతలంతా వెళ్ళడం, సామూహిక ప్రమాణాలు చేయడం, ఆ డిమాండ్లమీద సంతకాలు పెట్టడం, ఇదంతా కేంద్రప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధుల కనుసన్నల్లో జరగడం ఏమిటని చాలామందికి ఆశ్చర్యం కలగవచ్చు. ఒక మిలిటెంట్ సంస్థకు ముఖ్యమంత్రి సహా ఆయన మంత్రివర్గమంతా తలొంచడమేమిటని అనిపించవచ్చు. నిజానికి, కుకీలకు ఉన్న ఎస్టీ హోదాను రద్దుచేసే దిశగా బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఇప్పటికే ఓ అడుగు వేసింది. కుకీలు స్థానికులు కారు అన్నవాదనతో వారి ఎస్టీ హోదాను పునఃపరిశీలించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు ఆయన పక్షంరోజుల క్రితమే ప్రకటించారు. కుకీ అన్న సాధారణ పేరుతో ఉన్న చాలా తెగలను, మిజోలతోను, మయన్మార్‌తోనూ మూలాలు పంచుకుంటున్నవాటిని జాబితానుంచి చెరిపివేసే ప్రయత్నం ఇది. మీతీ బీరేన్ కుట్రపూరితంగా మరో మహాయుద్ధానికి తెరదీస్తున్నారని వెంటనే ఈ తెగలకు చెందిన సంఘాలు హెచ్చరించాయి కూడా. ఇక, పాలికకుపైగా కుకీ మిలిటెంట్ సంస్థలతో అమలులో ఉన్న ఒప్పందాలన్నీ రద్దయిన పక్షంలో భద్రతాదళాలు పూర్తిస్థాయి యుద్ధంతో వాటిని సమూలంగా తుడిచిపెట్టవచ్చు.

భారత్–మయన్మార్ మధ్య ఉన్న 1643కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దుగుండా కంచెవేయబోతున్నట్టు, ఉభయదేశాల సరిహద్దు ప్రజలు పొరుగుదేశంలోకి 16కిలోమీటర్ల వరకూ స్వేచ్ఛగా సంచరించేందుకు ఉద్దేశించిన 'ఫ్రీ మూవ్‌మెంట్ రెజీమ్'కు ముగింపు పలకబోతున్నట్టు హోంమంత్రి అమిత్‌షా నాలుగురోజుల క్రితం ప్రకటించారు. మయన్మార్ నుంచి తిరుగుబాటుదారులు చొరబడుతున్నారని, ఆయుధాలు, మాదకద్రవ్యాలు తరలివస్తున్నాయన్న బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఆరోపణల నేపథ్యంలో, 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో భాగంగా నాలుగేళ్ళక్రితం తమ ప్రభుత్వమే ప్రవేశపెట్టిన విధానాన్ని అమిత్ షా రద్దుచేయ సంకల్పించారు. ప్రత్యేక అనుమతి అవసరం లేకుండా ఒకరోజు పాటు సరిహద్దులుదాటివచ్చేందుకు, అనుమతిపత్రాలతో డెబ్బయ్‌రెండుగంటలపాటు ఉండేందుకు ఉద్దేశించిన ఈ విధానం ఒకే జాతిమూలాలు పంచుకుంటున్న కుకీ–జోలకు ప్రధానంగా ఉపకరిస్తున్న విషయం తెలిసిందే. కంచె నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను మిజోరామ్ పాలకులు ఎప్పటినుంచో వ్యతిరేకిస్తున్నారు. మయన్మార్‌లో మిలటరీ ప్రభుత్వం అక్కడి చిన్ తెగవారిని ఊచకోతకోయడం, ముప్పైవేలమంది శరణార్థులు మిజోరామ్‌లో తలదాచుకోవడం నిజమే. ఇప్పుడు అక్కడ అంతర్యుద్ధం సందర్భంలో తిరుగుబాటుదారులతో పోరాడలేక ఆ దేశ సైనికులే మిజోరామ్ పారిపోయివస్తున్నారు తప్ప, ప్రజలు కొత్తగా పెద్ద ఎత్తున చొరబడిందేమీ లేదు. మణిపూర్ హింసకు మయన్మార్ పరిస్థితులతో ప్రత్యక్షసంబంధం లేదు. మీతీలకు ఎస్టీహోదా కట్టబెట్టేందుకు బీరేన్‌సింగ్ చేసిన ఓ కుట్రతో గత ఏడాది మేనెలలో రేగిన చిచ్చు, ఆయన మీతీ పక్షపాతవైఖరితో మరింత తీవ్రమైంది. కుకీలను కొండలనుంచి కూడా వెళ్ళగొట్టేందుకు, మట్టుబెట్టేందుకు మీతీలు విశేష కృషి చేస్తున్న తరుణంలో ఇప్పుడు సరిహద్దు ప్రజల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను తెంపివేసి, మధ్యలో గోడకట్టాలన్న నిర్ణయించడం మరింత ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టి-

దావోస్ నుంచి పెట్టుబడుల వరద

ప్రపంచంలోని అగ్ర కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ స్విజర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) వార్షిక సమావేశం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తూనే మరోవైపు నూతన పారిశ్రామిక పాలసీలోనూ సమూలమైన మార్పులు తెచ్చే ప్రయత్నం చేస్తోంది.

భారీ పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఐఏఎస్ అధికారులు శేషాద్రి, దానకిషోర్, జయేష్ రంజన్, ఆమ్రపాలి బృందంగా వెళ్లారు. 200లకు పైగా మల్టీనేషనల్, ఇతర ప్రముఖ కంపెనీలు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో చర్చలు, భేటీలు జరిగాయి. ఫలితంగా గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు పెట్టుబడులు వచ్చాయి. ఇదే కాకుండా రైతులకు తమ ప్రభుత్వం అండగా నిలిచిందని, ఆహార వ్యవస్థల విజన్‌లో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇదే వేదికపై కోరారు. అదానీ గ్రూప్, జిందాల్ స్టీల్స్, గోడీ ఇండియా, వెబ్ వర్క్స్, అరజెన్ లైఫ్ సైన్సెస్, గోద్రెజ్, టాటా గ్రూప్, సర్కిల్ ఇన్[illegible]ంట్స్ గ్రూప్ మొదలైనవి దావోస్ వేదికగా తెలంగాణ సర్కార్‌తో ఒప్పందాలు చేసుకున్నవాటిలో ఉన్నాయి. బీఎస్ ఆగ్రో, హోల్డింగ్స్ ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్ క్యూ సెంట్రియో, సి[illegible]బర్, తదితర కంపెనీలు కూడా ఒప్పందాలు చేసుకున్నాయి.



> గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం హర్షించదగిన విషయం. రాష్ట్రప్రభుత్వం ఒకవైపు పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తూనే మరోవైపు నూతన పారిశ్రామిక పాలసీలోనూ సమూలమైన మార్పులకు నడుంబిగించింది.

ఇదే వేదికపై రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగం సైతం ప్రశంసనీయంగా ఉంది. రాష్ట్రంలోని చిన్న సన్నకారు రైతుల పక్షాన నిలబడాలని, హైదరాబాద్‌ను ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మార్చడానికి హెల్త్‌కేర్‌ను సాఫ్ట్‌వేర్‌తో సమ్మిళితం చేయాలని ఆయన కోరారు. హెల్త్‌కేర్ సేవల ఖర్చును తగ్గించేందుకు అమెరికా, యూరప్ దేశాల మాదిరిగా డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి ఆధునాతన వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరం ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మారనుందని రేవంత్‌రెడ్డి దావోస్‌లో ప్రకటించడం గర్వకారణం.

ఈ రోజు ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూస్తున్న మాట నిజం. తెలంగాణ ప్రాంతం వాతావరణం రీత్యా అన్ని రకాల కంపెనీలకు అనువైనది. ప్రత్యేకంగా హైదరాబాద్ దక్కన్ పీఠభూమిలో ఉండటంతో ఇక్కడ సమశీతోష్ణ వాతావరణం ఉంటుంది. కంపెనీలకే కాకుండా అన్ని ప్రాంతాల వారికీ నివాసయోగ్యంగా కూడా ఉండటం మరో సానుకూలమైన అంశం. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పారిశ్రామిక విధానం కూడా ప్రపంచంలోనే పేరెన్నికగన్న కంపెనీలను ఆకట్టుకుంటున్నది. దేశంలో ఐటీ రంగంలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఫార్మా రంగంలో కూడా మంచి గుర్తింపు ఉంది. ఇది గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచ దేశాలకు విద్య, ఉద్యోగాల కోసం వెళ్ళే వారిలోనూ ఇక్కడి నుంచే అత్యధికంగా ఉన్నారు. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలకు సీఈఓలుగా మన భారతీయులే ఎక్కువమంది పని చేస్తున్నారు. ఇక్కడ ఆయా కంపెనీలకు కావాల్సిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. అందువల్లనే అనేక ఐటీ, ఫార్మా, ఇతర కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నాయి. కావాల్సినంత స్కిల్డ్ లేబర్ సైతం అందుబాటులో ఉంది. రవాణా విషయంలో నిజంగా గ్లోబల్ సిటీనే. ఇక్కడి నుంచి భారత్‌లోని అన్ని ప్రాంతాలకే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలకు కూడా వెళ్ళేందుకు అవకాశాలున్నాయి.

హైదరాబాద్ కేంద్రంగానే రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామికరంగం అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాలను దాటేసింది. మిగతా జిల్లాలలోని జిల్లా కేంద్రాలను దాటి మండల కేంద్రాల వరకు పారిశ్రామిక రంగం విస్తరించి, బలోపేతం కావడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్లుగా విభజించింది. హైదరాబాద్ నుంచి అన్ని జాతీయ రహదారులను కారిడార్లుగా అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమైంది. రానున్న రోజుల్లో హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–వరంగల్, హైదరాబాద్–నాగ్‌పూర్, హైదరాబాద్–బెంగళూర్ ఇలా నలువైపులా పారిశ్రామిక కారిడార్లు విస్తరించనున్నాయి. హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై ఉన్న పారిశ్రామిక రంగాన్ని సరికొత్త పాలసీతో విస్తరింపచేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. నూతన పారిశ్రామిక పాలసీలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించ నుంది. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ క్లస్టర్‌గా, ఓఆరఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహాన్ని అందించనుంది. అంటే గ్రామీణ స్థాయికి పారిశ్రామిక రంగాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన పాలసీని రూపొందిస్తోంది. ఈ మూడు రకాల క్లస్టర్‌ల విభజనతో హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉన్న పారిశ్రామిక అభివృద్ధి వికేంద్రీకరణ జరుగనుంది.

ఇక, హైదరాబాద్ మహానగరంలో ఉన్న మూసీనదికి పూర్వ వైభవం తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా పెంచేందుకు మూసీనది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం లండన్‌లోని థేమ్స్ నదిని సందర్శించింది. థేమ్స్ నిర్వహణ, అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరు తెలుసుకున్నారు. థేమ్స్ రివర్ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో దాదాపు మూడు గంటల పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. మూసి పరీవాహక ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడం, వాణిజ్య సముదాయాలను నిర్మాణం చేయడం, తదితర అంశాలపై ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. దీనిలో భాగంగానే దుబాయ్‌లోనూ 70 సంస్థలతో చర్చలు జరిపారు. దుబాయ్‌లో వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టు, పట్టణ ప్రణాళిక నిపుణులు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, తదితరులతో చర్చించారు. 56 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్, గ్రీన్ అర్బన్ పార్కులు, షాపింగ్ మాల్స్, తదితర నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మూసీనది ఒక ప్రపంచస్థాయి పర్యాటక ప్రాంతంగా రూపాంతరం చెందుతుందని, ప్రభుత్వం ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం.

■ డా. ఎన్. యాదగిరిరావు
అదనపు కమిషనర్, జీహెచ్ఎంసీ

ఆలయం వెలిసింది, ఆ తరువాత ఏమిటి?

న్యాయం గెలుస్తుందన్నది నిజమే కావచ్చు కానీ, గెలిచేదంతా న్యాయం కాదు అన్నాడొక పెద్దమనిషి. ఎట్లా గెలిచినప్పటికీ, న్యాయంగానే గెలిచానని విజేతలు చెప్పుకుంటారు. కథలూ కావ్యాలూ పురాణాలూ రాసుకుంటారు, రాయిస్తారు. గెలిచినవాళ్ల మంచి జోరు మీద ఉంటారు కాబట్టి, వాళ్లు చెప్పేది నిజమే అని చేతులు కట్టుకుని అందరూ బుద్ధిగా నమ్ముతారు. చరిత్రలన్నీ గెలిచినవాళ్లు రాసినవే అంటారు అందుకే.

విజేతల వేడుకలు రంగ రంగ వైభవంగా, మహా ఆర్భాటంగా ఉంటాయి. గెలుపును ఢంకా బజాయించి చాటడమే తప్ప అందులో మరో శబ్దానికి ఆస్కారం ఉండదు. ఆ మిరుమిట్లు చూస్తున్నప్పుడు తక్కినదేదీ కళ్లకు కనిపించదు. ఆ బలప్రదర్శన దెబ్బకు అన్ని సందేహాలను పరిత్యజించి ఇక అధికార సత్యానికే మనసు విధేయం అయిపోవాలి. యుద్ధకాలంలోనూ, యుద్ధానంతర సత్యస్థాపనలోనూ దృశ్యశ్రవణపఠన మీడియా అవసరం అందుకే.

పైన రాసిన నాలుగు వాక్యాలకీ, సోమవారం నాడు అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠకీ ఏ సంబంధమూ లేదు. కానీ, ఆ వైభవోజ్జ్వల సన్నివేశం చూస్తున్నప్పుడు, చూసిన తరువాత నయము, భయము, విస్మయము మాత్రమే కాదు, తాత్విక భావావేశాలెన్నో ముంచుకువచ్చాయి. ఒక పవిత్ర ఆధ్యాత్మిక క్రతువు ముఖచిత్రం వెనుక లౌకిక, భౌతిక పరమార్థాలేవో ముసురుకున్న స్ఫురణ భయం పుట్టించింది. అంతటి దిగ్భ్రమలోనూ రాముడి మీద ప్రేమతోనే కొన్ని సంశయాలు కలిగాయి. రాముడు నిజంగానే తన గూటికి తిరిగి చేరాడా? ఆ గూడు ఎవరి గుప్పిట్లో అయినా ఉన్నదా? అందులో ఆయన స్వేచ్ఛగా ఉన్నాడా? ఇటువంటి జాబాలి ప్రశ్నలను అపచారం అనుకోకుండా వశిష్ఠుడు అనుమతిస్తాడా?

దేశంలోని ముఖ్యులందరూ అక్కడ ఉన్నారని కాదు కానీ, ఉన్న ఏడు వేల మంది ప్రత్యేక ఆహ్వానితులు మన సమాజంలోని మీగడతరకల శ్రేణి వారే. రకరకాల రంగాల సెలబ్రిటీలే. విశ్వపీఠాలు స్థాపించి భారత ఆధ్యాత్మికతకు ప్రతినిధులైనవారు, త్రిదండీలు ధరించి మంచిచెడ్డలూ హెచ్చుతగ్గులూ నిర్వచించేవారు, శిష్యకోటిని ఆమడదూరాన నిలబెట్టి ఆశీర్వదించేవారు, సమస్త రాజకీయశ్రేణులను తమ పాదస్పర్శతో ధన్యులను చేసేవారు ముఖ్యక్రతువు వేదికకు వెలుపల కూర్చుండిపోయారు. మహానటులు, నటీమణులు, అభినవ కుబేరులు, క్రీడాకారులు, గాయకులు, కవులు అతికొద్దిమంది విశిష్టులలో తాము ఒకరమైనందుకు గర్విస్తూ ఆసీనులయ్యారు. భారత ప్రధానమంత్రి, హిందుత్వ పరివారానికి ప్రధాన సంఘచాలకుడు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ గర్భగుడిలో బాలరాముడికి ప్రాణప్రతిష్ఠ చేసి ఆవిష్కరించారు. ఒకనాడు, మతపెద్దలకు రాజకీయవాదులు శిష్యపరమాణువులుగా ఉండేవారు, ప్రభుత్వ కార్యక్రమాలలో మత తంతులు జరిపించేవారు. రాజకీయాలలో మతప్రమేయం ఏమిటని అభ్యుదయ ప్రాశ్నికులు నిలదీసేవారు. ఇప్పుడు, మతరంగాన్ని రాజకీయవాదులు ఆక్రమించారు. రెండు రంగాలకు మధ్య దూరం చెరిగిపోవడం కాదు, రాజకీయరంగమే మతాధిపత్యస్థానాన్ని తీసుకుంటున్నది. దేవుడికి భక్తుడికి నడుమ ఒకనాడు పూజారి అడ్డం అనుకునేవారు. ఇప్పుడు దేవుడికి పూజారికి మధ్య, దేవుడికి పౌరుడికి నడుమ రాజకీయవాది సర్వశక్తిశాలిగా నిలబడ్డాడు.

ఎందువలన అనగా, రాముడు ఇప్పుడు కేవలం ఆధ్యాత్మిక, దివ్య చిహ్నం మాత్రమే కాదు. జాతీయతావాద ప్రతీక. ఐక్యతకు గుర్తు. రామనామం మహారాజ్యశక్తికి వాహిక. నరేంద్రమోదీ తలపెట్టిన నూతన భారత నిర్మాణానికి అవసరమైన సామాజిక అంతశ్చేతన రాముడు. దేవుడిని రాజకీయవాది స్వాధీనం చేసుకోవడమే కాదు, దేవుడికి రాజకీయ పరమార్థం, కర్తవ్యం కూడా సంక్రమింపజేశారు. దేవుడే రాజకీయవాది అంటే అపచారం అవుతుందేమో కానీ, దేవుడి రాజకీయకర్తవ్యాలను దైవప్రతినిధిగా పాలకుడు నిర్వర్తిస్తారు. విష్ణువు కాని వాడు రాజు కాజాలడు అని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. మరీ రాజుకు, దైవానికి నడుమ అద్వైతం ప్రతిపాదించలేము కానీ, అభేదాన్ని అన్వయించగలిగే ప్రతిపత్తిని ఇవ్వగలము. కలియుగంలో దైవం అర్చావతారంలో శిలగా మాత్రమే ఉంటాడు కాబట్టి, మాట్లాడలేడు. ఆ మౌనాన్ని రాజకీయవాది అవకాశంగా తీసుకుని, తన మాటలనే దేవుడి నోట పెడతాడేమో అనిపిస్తుంది.



> ఉత్సవం జరిగిపోయింది. ఒక సుదీర్ఘ పోరాటం, నిరీక్షణ, ఆకాంక్ష అనుకున్నవన్నీ నెరవేరాయి. తరువాత ఏమిటి? జాతినిర్మాణం అన్నారు భాగవత్. మోదీ కూడా అదే అన్నారు. అభివృద్ధికి కావలసిన ఐక్యత ఈ విజయం నుంచి వచ్చిందన్నారిద్దరూ. భారతదేశ సమాజానికి, రాజకీయవ్యవస్థకు వారు ఇవ్వదలచుకున్న రూపానికి రాముడు ఒక సాధనమవుతున్నాడా? రాముడి రూపంలో నవ భారతదేశానికి ఒక చిహ్నం దొరికిందా? దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను పరిష్కరించే రామరాజ్యం వస్తుందా? చారిత్రక న్యాయం, ఆధ్యాత్మిక పారవశ్యం సరే, అధిక ధరలు, నిరుద్యోగం, హక్కుల హననం, తిరోగామి అజ్ఞానం ఇవన్నీ సమసిపోతాయా? రైతాంగం బతికి బట్టకడుతుందా? అన్నమో రామచంద్రా అనే ఆర్తనాదాలు వినిపించకుండా పోతాయా? భారతదేశంలో మూలమూలన ప్రజల జ్ఞాపకాలలో, కథల్లో, పాటల్లో ఉన్న రాముడిని కొత్తగా నిర్వచించే ఈ ప్రయత్నం, భారతీయులకు కొత్త అవకాశాలను అందిస్తుందా?

కొంతకాలంగా నిరీక్షిస్తున్న ఉత్సవం కాబట్టి, అక్కడ ఉండిన, దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ టీవీలలో వీక్షించిన భక్తులు ఒక పారవశ్యానికి లోను కావడం సహజం. వారి మనసులో అయోధ్య ఆలయానికి సంబంధించిన నేపథ్యవివాదాలేవీ లేకపోవచ్చు, కొత్త తరానికి ఆ వివరాలే తెలియకపోయి ఉండవచ్చు. వారందరికీ ఆలయనిర్మాణం, ప్రాణప్రతిష్ఠ ఒక ప్రక్రియ తరువాత సమకూరిన విజయంగా, సహజ న్యాయం అందడంగా కనిపించి ఉండవచ్చు. లేదా, గతంలో సమస్యలు ఉన్నప్పటికీ, నిర్మాణం, ప్రతిష్ఠ జరిగాక ఇక వాటికి ప్రాధాన్యం లేదన్న భావన ఉండవచ్చు. ఆ సందర్భంలో సందేశాలు ఇచ్చిన నాయకులు, సామాజిక నేతలు అందరూ, చరిత్రలో జరిగిన ఒక అన్యాయానికి దిద్దుబాటుగా ఆలయనిర్మాణాన్ని చెప్పారు. సుప్రీంకోర్టే తమ విశ్వాసాన్ని ధ్రువపరచిందని మాట్లాడారు. నిజానికి వివాదాన్ని పరిష్కరించడానికి సుప్రీంకోర్టు తీసుకున్న ప్రాతిపదికలు వేరు. కానీ, అక్కడి సంరంభంలో విజేత వాదం చరిత్రగా స్థిరపడింది. ఇంతకాలం ఒక నమ్మకంగా ఉన్న అంశాన్ని మీడియా కూడా ఈ సందర్భంలో ఒక సత్యంగా కథనీకరించింది. ఆరఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ ఈ మధ్య రాసిన ఒక వ్యాసంలోని ఈ వాక్యాలు ఆసక్తికరమైవి. "సత్య న్యాయాల ఉమ్మడి విజయం చేదు జ్ఞాపకాలను చెరిపివేస్తుంది. కొత్త కథలను సృష్టిస్తుంది. సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుంది." ఒకనాటి చేదుజ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం కూడా కొత్తగా కొన్ని చేదుజ్ఞాపకాలను సృష్టించిందని మరచిపోగలమా? అత్యంత క్రూరమైన గత వర్తమానాలను విస్మృతిలోకి విసిరేయగలిగేంత మానవీయమైన, మృదువైన, గౌరవప్రదమైన భవిష్యత్తును మనం నిర్మించుకోగలమా?

పాత వాద వివాదాలను తిరిగి ముందుకు తేవడానికి పరాజిత పక్షం కూడా ఈసారి ఆసక్తి చూపలేదు. మొత్తంగా వివాద పర్యవసానమే వారిని కుంగదీసింది, జరిగేదాన్ని వారు మౌనంగా చూస్తూ ఉండిపోయారు. ప్రతిపక్షం లేకపోవడంతో రామాలయ నిర్మాణ సంరంభంలో సానుకూల అంశాలే వినిపించాయి తప్ప, ఏ ప్రజాశ్రేణినీ కొత్తగా, ప్రత్యేకంగా నొప్పించే విషయాల ప్రస్తావనలకు పెద్దగా ఆస్కారం లేకపోయింది. జాతీయ ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ ఈ కార్యక్రమానికి చెప్పిన అభ్యంతరం కూడా రాజకీయవివాదాన్ని తీవ్రం చేయడానికి అనుకూలమైంది కాకపోయింది. రామాలయాన్ని వ్యతిరేకించడం కాక, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగే తీరును కాంగ్రెస్ తప్పు పట్టింది. బీజేపీ ఆధ్వర్యంలో జరిగే రాజకీయ కార్యక్రమం అని విమర్శించింది.

రామజన్మభూమి ఉద్యమం సాంస్కృతిక, జాతీయతావాద ఉద్యమం అని దాన్ని నిర్వహించిన సంస్థలు చెప్పాయి. ఆ సంస్థలలో భారతీయ జనతాపార్టీ కూడా ఉన్నది. ఆలయ ఆకాంక్ష నెరవేరే సమయానికి ఆ పార్టీయే అధికారంలో ఉన్నది. కానీ, తక్కిన సంస్థలు తాము మొత్తం హిందువులకు సామాజిక, సాంస్కృతిక ప్రాతినిధ్యం వహిస్తామని చెప్పుకుంటాయి. కార్యక్రమాన్ని మతపెద్దలు, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించి, అన్ని రాజకీయ పార్టీలనూ సమానగౌరవంతో ఆహ్వానించి ఉండవలసింది. ప్రభుత్వ కార్యక్రమం అనిపించేంతగా, ప్రభుత్వ వ్యవస్థలు ఇందులో కల్పించుకోకుండా ఉండవలసింది. నరేంద్రమోదీ ప్రధానిగా ఉండడం వల్లనే ఆలయ నిర్మాణం సాధ్యమైంది అన్నది భావన మాత్రమే కానీ, పూర్తి సత్యం కాదు. అంతిమ తీర్పు ఇచ్చినది అత్యున్నత న్యాయస్థానం. నిర్మించింది ట్రస్టు. వెచ్చించింది ప్రభుత్వ ధనం కాదు. మరి ఇందులో మోదీ ఘనత ఏమున్నది? బీజేపీ కృషి ఉంటే, అది అడ్వానీ, జోషి వంటి వారి ద్వారా జరిగింది. మోదీ వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకోవడానికి, ఈ



■ కె. శ్రీనివాస్

సందర్భం

> ఆలయ నిర్మాణం సాధ్యమైంది అన్నది భావన మాత్రమే కానీ, పూర్తి సత్యం కాదు. అంతిమ తీర్పు ఇచ్చినది అత్యున్నత న్యాయస్థానం. నిర్మించింది ట్రస్టు. వెచ్చించింది ప్రభుత్వ ధనం కాదు. మరి ఇందులో మోదీ ఘనత ఏమున్నది? బీజేపీ కృషి ఉంటే, అది అడ్వానీ, జోషి వంటి వారి ద్వారా జరిగింది. ఆలయం పూర్తి కావడానికి ఇంకా ఏడాదికి పైగా పట్టే అవకాశం ఉండగా, ఇప్పుడే ఈ ప్రాణ ప్రతిష్ఠ ఎందుకు? అడ్వానీ లేకుండా ప్రధాని మాత్రమే గర్భగుడిలో ఎందుకు?

ఏడాది ఎన్నికలలో ఈ అంశాన్ని ఉపయోగించుకుంటారని రామభక్తులు, మోదీ అభిమానులు కూడా అంగీకరిస్తారు. లేకపోతే, ఆలయం పూర్తి కావడానికి ఇంకా ఏడాదికి పైగా పట్టే అవకాశం ఉండగా, ఇప్పుడే ఈ ప్రాణ ప్రతిష్ఠ ఎందుకు? అడ్వానీ లేకుండా ప్రధాని మాత్రమే గర్భగుడిలో ఎందుకు?

ఉత్సవం జరిగిపోయింది. ఒక సుదీర్ఘ పోరాటం, నిరీక్షణ, ఆకాంక్ష అనుకున్నవన్నీ నెరవేరాయి. తరువాత ఏమిటి? జాతినిర్మాణం అన్నారు భాగవత్. మోదీ కూడా అదే అన్నారు. అభివృద్ధికి కావలసిన ఐక్యత ఈ విజయం నుంచి వచ్చిందన్నారిద్దరూ. భారతదేశ సమాజానికి, రాజకీయవ్యవస్థకు వారు ఇవ్వదలచుకున్న రూపానికి రాముడు ఒక సాధనమవుతున్నాడా? రాముడి రూపంలో నవ భారతదేశానికి ఒక చిహ్నం దొరికిందా? దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను పరిష్కరించే రామరాజ్యం వస్తుందా? చారిత్రక న్యాయం, ఆధ్యాత్మిక పారవశ్యం సరే, అధిక ధరలు, నిరుద్యోగం, హక్కుల హననం, తిరోగామి అజ్ఞానం ఇవన్నీ సమసిపోతాయా? రైతాంగం బతికి బట్టకడుతుందా? అన్నమో రామచంద్రా అనే ఆర్తనాదాలు వినిపించకుండా పోతాయా? భారతదేశంలో మూలమూలన ప్రజల జ్ఞాపకాలలో, కథల్లో, పాటల్లో ఉన్న రాముడిని కొత్తగా నిర్వచించే ఈ ప్రయత్నం, భారతీయులకు కొత్త అవకాశాలను అందిస్తుందా?

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల కంటే శక్తివంతమైన పాత్ర శాసనాలు తయారు చేసే పార్లమెంట్, అసెంబ్లీలది. ఉన్నత విలువలతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినది రాజకీయ నేతలే. అలాంటి నేతలను ఎన్నుకొనేది ఓటర్లే. ఓటర్లు ఆయా రాజకీయ నాయకులు, పార్టీల ప్రలోభాలకు లోనయి ఓటును అమ్ముకునే దుస్థితి మనకు దాపురించింది. రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ ఓటర్లను కొంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి.

కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుంచి నిర్వహిస్తోంది. 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ తెలియచేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పట్టణ ప్రాంతాల్లో



ఓటు శాతం తగ్గుతూ ఉంది, మేధావులు దూరంగా ఉంటున్నారు. మన దేశంలో ఓటు వేయనివారు ఇప్పటికీ 40 శాతం ఉన్నారు. దీనికి ప్రధాన కారణం ఓటు ప్రాముఖ్యత తెలియకపోవడం, నిరాసక్తత. ఎన్నికైన ప్రజాప్రతినిధులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశాభివృద్ధికి సేవాభావం ఉన్న ప్రజాప్రతినిధులను స్వేచ్ఛగా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నది ఎన్నికల సంఘం ముఖ్యుద్దేశం.

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో మాత్రమే భావస్వేచ్ఛకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలి. అధిక శాతం గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం. దానిని సక్రమంగా ఉపయోగిద్దాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం. ఆధార్ కార్డుతో ఓటును అనుసంధానం చేసేలా ఎన్నికల కమిషన్ కృషి చేయాలి. దొంగ ఓట్లను అరికట్టాలి. ప్రతీ ఒక్కరు తమ ఓటును ఒక ప్రదేశంలోనే వేసేలా చర్యలు తీసుకోవాలి.

– కామిడి సతీష్ రెడ్డి

సిరిసిల్ల 'నేత' సంక్షోభం ఎవరి పాపం?

సిరిసిల్ల నేత రంగంలో ఇటీవల సంక్షోభం ఏర్పడిందని పతాక స్థాయిలో వార్తలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా వ్యవహరించిన కేటీఆర్ నేడు సిరిసిల్ల 'టూరిస్టు' శాసనసభ్యులుగా విధులను నిర్వర్తిస్తున్నారు! గతంలో అప్పుడప్పుడు వచ్చేవారు, ఇప్పుడు తరుచుగా సిరిసిల్లకు వచ్చి పరామర్శిస్తున్నారు. ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఏర్పడ్డ సంక్షోభానికి కారణం తాము కాదన్నట్టు, తమ ప్రమేయం ఏదీ లేదన్నట్టు, ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవాలని చౌకబారుగా డిమాండ్లు చేస్తున్నారు.

2014కు ముందు ఇక్కడి నేత పరిశ్రమ అప్పుడప్పుడు కుదుపులకు లోనైనప్పటికీ డిమాండ్ సప్[illegible]ధారంగా స్థిరంగానే నడిచింది. 2014 తర్వాత నాటి టీఆరఎస్ నేటి బీఆరఎస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత పరిశ్రమ రంగంలో జోక్యం చేసుకోవటం మొదలుపెట్టింది. బతుకమ్మ చీరలు, రాజీవ్ విద్యా మిషన్ పాఠశాల యూనిఫాంలు, గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు బహుమతులు, మైనార్టీ సోదరులకు రంజాన్ సందర్భంగా తోఫాలు అందించే క్రమంలో సిరిసిల్ల నేత పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చారు. తద్వారా సిరిసిల్ల నేత పరిశ్రమ పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడేలా చేసారు. తామే సిరిసిల్ల నేత పరిశ్రమను సంరక్షించామనే ప్రచారం ఇబ్బడి ముబ్బడిగా చేసుకున్నారు.

90వ దశకంలో చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ఏర్పడ్డ సంక్షోభం వలన సిరిసిల్లలోని నేత కార్మికులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అప్పుడున్న సిరిసిల్ల శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయారు. పరిష్కార మార్గంగా సిరిసిల్ల నేత పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించి 2006 నుంచి విద్యుత్తు చార్జీలలో 50శాతం రాయితీ ప్రకటించారు. తద్వారా నేత పరిశ్రమను ఆదుకున్నట్లయింది. నేత కార్మికులందరికీ ఇంటికి 35కిలోల బియ్యం ఉచితంగా ఇచ్చేలా అంత్యోదయ కార్డులను జారీ చేశారు. స్త్రీలకు పావలా వడ్డీ రుణాల సౌకర్యాలను పెద్ద మొత్తంలో అందజేశారు. స్త్రీ స్వయం శక్తి పొదుపు సంఘాలను ప్రోత్సహించారు. ఆ తర్వాత నేత పరిశ్రమ సిరిసిల్ల పట్టణంలో ఉన్నత స్థితిలో కొనసాగింది.

నాడు ఉన్న 30 వేల పవర్‌లూములలో 15 వేల వరకు కాటన్ బట్టను ఉత్పత్తి చేస్తే, మిగతా 15 వేల పవర్‌లూమ్స్‌పై పాలిస్టర్ ఉత్పత్తి చేసేవారు. కాటన్ క్లాత్ పరిశ్రమకు అనుబంధంగా 26 సైజింగ్‌లు, 120 వరకు చిన్న తరహా డయింగ్ యూనిట్లు కొనసాగాయి. సుమారు 3వేల మంది కార్మికుల వరకు ఆటో వాలాలు, రవాణా, హమాలీలు పనిచేసేవారు. నాటి 30 వేల పవర్‌లూమ్స్, అనుబంధ పరిశ్రమలన్నిటిపై కలిపి ఇరవై వేల మంది కార్మికులు బతికేవారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ రాయితీ, ఇతర రుణ సౌకర్యాలు చేయూతను అందించాయి.

తెలంగాణలో టీఆర్ఎస్ 2018లో రెండవసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత నేత పరిశ్రమను ఆదుకునే పేరుతో బతుకమ్మ పండుగ చీరల తయారీ, ఆర్వీఎం యూనిఫాంల ఆర్డర్లను ఇచ్చింది. అలా అంతవరకు స్వతహాగా నడుస్తున్న నేత పరిశ్రమను, మార్కెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లయింది.

> తెలంగాణలో టీఆర్ఎస్ 2018లో రెండవసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత నేత పరిశ్రమను ఆదుకునే పేరుతో బతుకమ్మ పండుగ చీరల తయారీ, ఆర్వీఎం యూనిఫాంల ఆర్డర్లను ఇచ్చింది. అలా అంతవరకు స్వతహాగా నడుస్తున్న నేత పరిశ్రమను, మార్కెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కేటీఆర్ ఆశ్చర్యంగా తన పాత్ర ఏమి లేదన్నట్టు సిరిసిల్ల నేత పరిశ్రమలో సంక్షోభం ఏర్పడిందని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.



సిరిసిల్ల నేత పరిశ్రమలో మూడంచెల వ్యవస్థ ఉంది: అది ఒకటి సేట్లు, రెండు ఆసాములు, మూడు కార్మికులుగా చెప్పుకోవచ్చు. సేట్లు అంటే ధనవంతులు, ఆసాములు అంటే పవర్ లూమ్ స్థాపించుకున్న మధ్యవర్తులు. మూడోది పవర్‌లూములపై పిష్పుల వారీగా పని చేసే కార్మికులు. ఈ బలమైన లంకెను గమనించిన కేటీఆర్ సిరిసిల్ల పట్టణంలో 80శాతం పైగా పద్మశాలీలను చెప్పుచేతుల్లో ఉంచుకోవాలనే ఆలోచనలతో పన్నాగం పన్నారు. అప్పటికే కాటన్ పరిశ్రమ క్రమక్రమంగా కొనఊపిరికి వచ్చింది. ఇక ఒకే ఒక్క పాలిస్టర్ పరిశ్రమ మొత్తం ప్రభుత్వ ఆర్డర్లపై ఆధారపడి బతుకును కొనసాగించింది. వర్కర్‌ను ఓనర్ చేస్తామన్న తీయని నినాదాన్ని కేటీఆర్ తీసుకువచ్చారు. అది ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది.

పైగా నాటి ఆసాములందరూ కలిసి మ్యాక్స్ సంఘాల పేరిట ఏర్పడిన 140 సంఘాలను కేటీఆర్ తన వందిమాగధులైన పదిమందికి అప్పగించాడు. వీళ్లు 2017 ముందువరకు సాధారణమైన ఆసాములే. తర్వాత ప్రభుత్వార్డర్ల అనంతరం బడా సేట్లుగా ఎదిగారు. పదిమంది సరికొత్త యజమానులే మ్యాక్స్ సొసైటీల అధ్యక్ష కార్యదర్శులతో బాండ్ పేపర్ల మీద సంతకాలు తీసుకొని, వీరి దగ్గరనే చెక్‌బుక్‌లను పెట్టుకున్నారు. ప్రభుత్వం సిరిసిల్లకు ఇచ్చిన ఆర్డర్లతో మొత్తం వ్యవస్థను కేటీఆర్ అనుయాయులు ఆధీనంలోకి తీసుకున్నారు. అంటే పరోక్షంగా సిరిసిల్ల నేత పరిశ్రమ కేటీఆర్ ఆధీనంలోకి వెళ్ళిపోయింది. కరెంట్ సబ్సిడీ గాని ప్రభుత్వ చెల్లింపులు గాని సిరిసిల్ల పరిశ్రమ సమస్తం మంత్రి కేటీఆర్‌పై పూర్తిగా ఆధారపడే పరిస్థితికి దిగజారింది.

మొత్తం వ్యవహారంలో 2017కు ముందు వరకు స్వతంత్రంగా పని చేసుకుంటున్న సిరిసిల్ల నేత పరిశ్రమ మార్కెట్లు క్రమంగా కుదించుకుపోయాయి. కాటన్ పరిశ్రమ క్రమంగా కుంగి కృశించి మొత్తం పాలిస్టర్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరల చెల్లింపు జరగలేదు. కారణం కేటీఆర్ చెప్పాలి. తాజా సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కేటీఆర్ ఆశ్చర్యంగా తన పాత్ర ఏమి లేదన్నట్టు సిరిసిల్ల నేత పరిశ్రమలో సంక్షోభం ఏర్పడిందని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.

నేడు ప్రభుత్వ లెక్కల ప్రకారం 23 వేల పవర్‌లూమ్స్ ఉన్నాయి. అందులో సుమారు 6వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కేటీఆర్ ఎన్నికల కోడ్ ఉండగా ఓట్లను ఆశించి కార్మికుల ఖాతాల్లో 10శాతం యార్న్ సబ్సిడీ పేరున ఏడు శాతం ఆయా కార్మికుల బ్యాంకు అకౌంట్లలోకి నేరుగా వేశారు. ఎన్నికలలో కార్మిక వర్గం దూరమైతుందనే జంకుతో కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని పోలేదు.

సిరిసిల్లలో ప్రస్తుతం ఏర్పడిన స్థితిగతులకు మూల కారణం సేట్లు పని ఇవ్వకపోవడం. ఎందుకంటే వీళ్లు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తేనే తిరిగి పవర్‌లూమ్‌లో కండె ఆడుతుందని లేకుంటే లేదని తేల్చివేశారు. పైగా 122 మంది పెద్ద కార్ఖానాలు కుటీర పరిశ్రమ పేరుతో ఉన్న స్మాల్ స్కేల్ ఇండ[illegible]గా రిజి[illegible] చేయించుకున్నాయని, అలా అవి అక్రమంగా 50 శాతం విద్యుత్తు సబ్సిడీని పొందుతున్నాయని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా, ఆ వినియోగదారులందరూ మొత్తం విద్యుత్ చార్జీలను సహకార విద్యుత్ సరఫరా సంఘానికి సకాలంలో చెల్లించాలని కోర్ట్ ఆదేశించింది. ఇప్పుడు పరిశ్రమ మూసివేయడానికి కరెంట్ బిల్లులు కూడా ఒక కారణం అయ్యాయి.

ప్రస్తుత ప్రభుత్వం చేయవలసింది– సిరిసిల్ల నేత పరిశ్రమను రెండు అంచెలుగా తీర్చిదిద్దాలి. ఆ దిశగా సిన్సియర్ అధికారులతో పునర్నిర్మాణానికి దీర్ఘకాలిక ప్రణాళికలను రచించాలి. ప్రభుత్వం కాటన్ పరిశ్రమకు కూడా చేయూతను అందించాలి. ఇక్కడ తయారవుతున్న కాటన్ పరిశ్రమలకు మినీ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి తగు ఆర్థిక సహాయాన్ని చేయాలి. అంతేగాక పదిమంది బడా యజమానుల చేతుల్లో బందీలుగా ఉన్న మ్యాక్స్ సొసైటీలకు విముక్తి కలిగించాలి. అంతేగాక నేరుగా ఆసాములకు యార్న్ డిపో ద్వారా సబ్సిడీకి నూలు ఇచ్చి కార్మికులకు ఇంకా మెరుగైన జీవితాన్ని అందించాలి. తద్వారా సిరిసిల్ల నేత పరిశ్రమకు నాణ్యమైన కాటన్ పాలిస్టర్ గుడ్డకు పూర్వ వైభవాన్ని తీసుకు రావచ్చును. మరో ముఖ్య సూచన కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమపై విధించిన జీఎస్టీని కుటీర నేత పరిశ్రమ యూనిట్లకు మినహాయించాలి.



ఏనుమాముల మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన మిర్చి బస్తాలు

ఏనుమాముల మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి

- రూ.20,200 ధర పలికిన తేజ రకం

వరంగల్‌టౌన్, జనవరి 24: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బుధవారం ఎర్ర బంగారం(మిర్చి)తో ఎరుపెక్కింది. సుమారు 40వేల విర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్‌లో ఇంత పెద్ద ఎత్తున అమ్మకానికి రావడం ఇదే ప్రథమం. తేజ రకం మిర్చికి రూ.20.200 గరిష్ఠ ధర పలికింది. అలాగే 341 మిర్చి రకానికి రూ.16.800, వండర్‌హాట్‌కు రూ.19వేలు, 5531 రకం మిర్చికి రూ.14వేల ధరలు పలికాయి. కాగా, మంగళవారంతో పోలిస్తే తేజ రకం మిర్చికి క్వింటాల్‌కురూ.200 తగ్గింది. అదే విధంగా పత్తికి క్వింటాల్‌కు రూ.6,605 పలికింది. మక్కలు రూ.2,440, పచ్చి పల్లికాయ రూ.5వేలు, సూక పల్లికాయకు రూ.6,810 ధర పలికింది.

ఇదిలావుండగా, 26న గణతంత్ర దినోత్సవం, 27న శనివారం వారాంతపు యార్డు బంద్, ఆదివారం సాధారణ సెలవుదినం మూలంగా మార్కెట్ మూసి ఉంటుందని ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్య తెలిపారు.

'ఉపాధి'కి తెగిన లింక్

ఆధార్ అనుసంధానం తెచ్చిన చిక్కు



ఆధార్ అనుసంధానం కాని జాతీయ ఉపాధి హామీ కూలీల పరిస్థితి అయోమయంగా మారింది. దీని వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 55వేల మంది పనులకు దూరం అయినట్టు సమాచారం. పలు సాంకేతిక కారణాల వల్ల ఆధార్ అనుసంధానం కావడం లేదని కూలీలు చెబుతున్నారు. అనుసంధానం విధానాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. ఈ మిగిలిన కూలీల ఆధార్ కార్డుల అనుసంధానాన్ని ఈనెలాఖరు నాటికి ఎట్టి పరిస్థిల్లో బ్యాంకులతో అనుసంధానం చేసేందుకు డీఆర్‌డీవో అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ-కేవైసీ పూర్తికాని కూలీలకు డబ్బులు చెల్లించేందుకు అధికారులు వ్యయప్రయాసలు పడాల్సి వస్తోంది.

- పనులకు 55 వేల మంది కూలీల దూరం
- జాబ్ కార్డులకు ఆధార్ లింకు తప్పనిసరి చేస్తూ కేంద్రం ఆదేశం
- ఉమ్మడి జిల్లాలో 89 శాతం ప్రక్రియ పూర్తి
- మరో 55వేల మందికి కాని అనుసంధానం
- సాంతికేక సమస్యలతో ఇబ్బందులు

హనుమకొండ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీల డబ్బు చెల్లింపునకు జాబ్‌కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల అనుసంధానం తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూలీల పాలిట శాపంగా మారిందన్న విమర్శలు వినవస్తున్నాయి. సాంకేతిక సమస్యలకు తోడు ఇతర కారణాలవల్ల కూలీలకు అనుసంధానం సాధ్యం కావడం లేదు. ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను కొత్త సంవత్సరం నుంచే అమలు చేయాలని, అనుంధానం గల వారికే వేతనాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించడంతో కూలీల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది.

కేంద్ర ఆధీనంలోకి..

ఉపాధి హామీ పథకం పనులు 2021 డిసెంబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి రాగా, సాఫ్ట్‌వేర్ పర్యవేక్షణలో కొనసాగేది. ఈ సాఫ్ట్‌వేర్ విధానంతో కేంద్రం నుంచి విడుదలవుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు కూడా దారి మళ్లించి బిల్లులు పొందే వెసులుబాటు ఉండేది. క్షేత్రస్థాయిలో ఉపాధి ఉద్యోగులు పనులు జరగకున్నా తప్పుడు రికార్డులు సృష్టించి కూలీల కూలీ పేరుతో డబ్బులను స్వాహా చేసేవారు. చాలాచోట్ల సామాజిక తనిఖీల్లో ఈ విషయం ఈ విషయం బయట పడింది. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. 2022 ఫిబ్రవరి నుంచి ఎన్‌ఐసీ సాఫ్ట్‌వేర్ తన పర్యవేక్షణలోకి బదలాయించి, ఉపాధి పనుల అజమాయిషీ పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంది. కూలీలు తాము ఎలాంటి పనులు చేయాలన్నా మొదట పనిచేస్తున్న ప్రాంతాన్ని, కూలీల హాజరు, చేసిన పనుల కొలతలను మొబైల్ యాప్ ద్వారా చిత్రీకరించి నేరుగా ఎన్‌ఐసీకి చేరవేసే విధంగా పర్యవేక్షణ పెంచారు.

ఈ క్రమంలోనే కూలీలకు వారం వారం ఇవ్వాల్సిన కూలీ డబ్బుల పంపిణీ విధానాన్ని సైతం బ్యాంకు, లేదా పోస్టాఫీసు ద్వారా చెల్లింపులు జరిపేందుకు నిర్ణయించారు. ఈ విధానంలోనూ అక్రమాలకు ఆస్కారం ఉందని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం.. కూలీల ఆధార్ నెంబర్లను బ్యాంకు, లేదా పోస్టాఫీసు ఖాతాలతో అనుసంధానం చేయాలని గ్రామీణాభివృద్ధి సంస్థలను ఆదేశించింది. ఇందుకు డిసెంబర్ 31 చివరి గడువు విధించింది. అనుసంధాన ప్రక్రియకు కిందటేడు ఆగస్టు నెలాఖారు వరకు మొదట గడువు విధించారు. అప్పటికీ అనుసంధాన ప్రక్రియ పూర్తి కాకపోవడంతో మరోసారి డిసెంబర్ 31 వరకు గడువు పెంచారు. ఆధార్ అనుసంధానం చేస్తేనే పని చేస్తున్నవారి పేరు, పనుల మస్టరు, బ్యాంకు ఖాతా నెంబరు, నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)లో రికార్డు అవుతుంది. ఈ ప్రక్రియ పూర్తయిన కూలీలకే రోజు వారి ఉపాధి పనుల్లో మస్టరు కనిపిస్తుంది. అప్పుడే చేసిన పనులకు ఉపాధి కూలీలకు డబ్బులు బ్యాంకులో జమ అవుతాయి.

నెలాఖరుకు పూర్తి

ఉపాధి హామీ పథకం కూలీల ఆధార్ నెంబరు బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియ జనవరి మాసాంతానికి వంద శాతం పూర్తి చేసేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాంకేతిక సమస్యలతో పాటు కొంతమంది కూలీల ఆధార్ కార్డులు అందుబాటులో లేకపోవడంవంటి కారణాలతో కొంతమందివి అనుసంధానం ఆలస్యమవుతోంది. దీనితో ఉపాధి పనుల కూలీ డబ్బులు కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం కష్టమవుతుంది. కూలీ డబ్బులు చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతోంది.

వ్యతిరేకిస్తున్న కూలీలు

ఉపాధి హామీ కూలీలకు ఆధార్ అనుంసంధానం చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపాధి కూలీలు, ఉపాధి కూలీల సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు. వేతనాల చెల్లింపునకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయడంవల్ల ప్రతీ గ్రామంలో సుమారు పది శాతం కూలీలు ఆధార్ అనుసంధానం జరగక వేతనాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. కూలీల్లో ఎక్కువగా వృద్ధులు ఉండడటం వల్ల వారికి వేలిముద్రలు పడకపోవడంతో ఆధార్ అనుసంధానం కావడం లేదు. కొంత మందికి అసలు ఆధార్ కార్డులేపోవడం, కొత్తగా పెళ్లయిన వారికి వధువు ఆధార్ కార్డు తల్లిదండ్రుల రేషన్‌కార్డుకు లింక్ అయ్యి ఉండటం.. ఇలా పలు రకాల సాంకేతిక కారణాలవల్ల ఎంతోమంది ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

వ్యవసాయ పనులు చేస్తున్నవారికి పనులు చేసి చేసి వేలిముద్రలు అరిగి పోవడంవల్ల సరిగా అవి పడటం లేదని, ఎన్నిసార్లు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లినా ఉపయోగం ఉండటం లేదని వారు వాపోతున్నారు.

పేస్‌యాప్, వేలిముద్రలు వేయించడం, లోకేషన్‌లు ఏర్పాటు చేయడం వీటి వల్ల సర్వర్‌లు సరిగ్గా పని చేయకపోవడం, కొన్ని గ్రామాల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడం వల్ల కూడా అనేక సమస్యలు వస్తున్నాయని ఉపాధి కూలీలు వాపోతున్నారు.

అనుసంధానం వివరాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 10,24,515 మంది ఉపాధి కూలీలు జాబ్‌కార్డులను కలిగి ఉండగా, ఇప్పటి వరకు 9,68,972 మంది కూలీల ఆధార్ కార్డులను బ్యాంకులతో అనుసంధానం చేశారు. ఇంకా 55,543 మంది కూలీల కార్డులను అనుంధానం చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లాలో 1,81,741 మంది ఉపాధి కూలీలు ఉండగా, వీరిలో 1,72,147 మంది ఆధార్ నెంబర్లు బ్యాంకు ఖాతాలతో అనుసంధానం అయింది. వరంగల్ జిల్లాలో 1,92,517 మంది కూలీలు ఉండగా, వీరిలో 1,83,488 మందివి, జనగామ జిల్లాలో 1,86,925 మంది కూలీలు ఉండగా, వీరిలో 1,78,561 మందివి, మహబూబాబాద్ జిల్లాలో 2,10.921 మంది కూలీలు ఉండగా, వీరిలో 2,00,821 మందివి, ములుగు జిల్లాలో 1,28,520 కూలీలు ఉండగా, 1,22,973 మందివి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,23,891 మంది కూలీలు ఉండగా, వీరిలో 1,10982 మంది ఆధార్ కార్డులు అనుసంధానం అయ్యాయి.

తెలంగాణ శకటంలో వీరనారి ఐలమ్మ

- ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శనకు సిద్ధం



ఢిల్లీలో ప్రదర్శించనున్న శకటంలో ఐలమ్మ విగ్రహం

పాలకుర్తి, జనవరి 24 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విస్నూరు దేశ్‌ముఖ్‌పై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మకు అరుదైన గౌరవం దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 26న జరిగే గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం ప్రదర్శనకు చోటు దక్కగా, దానిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పొందుపరుచనున్నారు. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణా శకటానికి అవకాశం దక్కగా ఈ ఏడాదితో పాటు వచ్చే మరో రెండేళ్ల పాటు కూడా ఐలమ్మ విగ్రహంతో కూడిన తెలంగాణ శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది.

స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రపంచానికి తెలియచేసే విధంగా గణతంత్ర వేడుకల్లో ప్రదర్శనకు శకటాన్ని రూపొందించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణలో పాఠశాల విద్య లో ఐలమ్మ జీవితాన్ని పాఠ్యాంశంగా సైతం చేర్చారు. వీరనారి పోరాట చరిత్ర దేశానికి తెలిసేలా తెలంగాణ శకటం రూపొందించడం పాలకుర్తి ప్రాంతానికి గర్వకారణమని పలువురు కొనియాడుతున్నారు.

అగ్రంపహాడ్ జాతరకు భారీ బందోబస్తు

- భక్తుల రాకపోకలు, దర్శనానికి పకడ్బందీ ఏర్పాట్లు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



జాతర ప్రాంగణంలో రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న సీపీ

ఆత్మకూరు, జనవరి 24 : మినీ మేడారంగా ప్రసిద్ధి పొందిన అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర ప్రదేశాన్ని సీపీ పరిశీలించారు. రూట్ మ్యాప్‌ను, జాతరకు వచ్చే రహదారులను సీపీ పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కోసం నాలుగుదారులకు నాలుగు ప్రదేశాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రత్యేక క్యూలైన్, ధర్మదర్శన క్యూలైన్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ కంట్రోల్ రూం, సీసీ కెమెరాల ఏర్పాటు కేంద్రం, పోలీస్ సిబ్బంది వసతుల సౌకర్యాలను ఎండోమెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గూడెప్పాడ్ క్రాస్ వద్ద పోలీస్ చెకింగ్ పాయింట్‌ను సందర్శించారు. అలాగే ఆత్మకూరు మోడ్రన్ పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, చుట్టూ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పోలీసులకు సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు సీపీకి అధికారులు, పూజారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద సీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎయిర్‌పోర్ట్ స్థాయిలో కాజీపేట రైల్వేస్టేషన్ అభివృద్ధి

- రూ.20కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం..
- దక్షిణ మధ్య రైల్వే జీఎం అనిల్‌కుమార్ జైన్
- రైల్వే పాలీక్లినిక్ అప్ గ్రేడెడ్ ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న రైల్వే జీఎం అనిల్‌కుమార్ జైన్

కాజీపేట, జనవరి 24: కాజీపేట రైల్వే స్టేషన్‌ను ఎయిర్‌పోర్టు స్థాయిలో అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్ జైన్ తెలిపారు. కాజీపేటలో బుధవారం రైల్వే పాలీక్లినిక్ అప్‌గ్రేడెడ్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే ఆస్పత్రిలో ఐదు వేలమంది రైల్వే కార్మికులు, ఐదువేల మంది రిటైర్డు ఉద్యోగులు, వారి కుటుంబాలతో సహా సుమారు 20 వేల మంది వైద్య సేవలు వినియోగించుకుంటున్నారన్నారు. అందుకోసం పాత భవనంతోపాటు నూతనంగా నిర్మించిన అప్‌గ్రేడ్ ఆస్పత్రి భవనం ప్రారంభించామన్నారు. ఈ ఆస్పత్రిలో మహిళలకు, పురుషులకు ప్రత్యేక వార్డులతోపాటు ఇతర అధునాతన మెడికల్ యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కంటి వైద్యులను ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు మరో ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేసే విషయం చర్చిస్తున్నామన్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధికి గతంలో కేటాయించిన ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని జీఎం పేర్కొన్నారు. మరో రూ.20కోట్లు నిధులు కేటాయించి ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు, ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి తదితర పనులు చేపడుతున్నామన్నారు. కాజీపేట, కాజీపేట టౌన్‌స్టేషన్ మీదుగా ప్రత్యేక రైళ్లు నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నామన్నారు. అనంతరం పిట్‌లైన్‌లను, లోకోషైలెట్‌ల కార్యాలయాలను తనిఖీలు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. జీఎం వెంట డీఆర్‌ఎం భరతేశ్ కుమార్ జైన్, ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు, సీఎంఎస్ అనురాధ రెడ్డి, సీనియర్ డీఎం టీఆర్‌డీ వాసిమ్ పాషా, డీవోఎం సురేశ్‌రెడ్డితోపాటు అన్ని వింగ్‌ల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి..

రైల్వే కార్మికులకు ప్రత్యేక కంటి వైద్యుడిని ఏర్పాటు చేయాలని, సబ్ డివిజన్ స్థాయిలో ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ సౌకర్యం కల్పించాలని, రైల్వే జీఎంను కలిసి కార్మిక నాయకులు విన్నవించారు. రైల్వే జీఎంను కలిసిన వారిలో మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, నాయకులు సదానందం, సీసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస యాదవ్, జానీ, అక్బర్ తదితరులు ఉన్నారు.

కాగా, జీఎం అనిల్‌కుమార్ జైన్ బుధవారం కాజీపేట పర్యటన సమాచారాన్ని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రొటోకాల్ అధికారులు సమాచారం ఇవ్వలేదని, ఇది సరికాదని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అంకూస్ విమర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- ఆటో, ద్విచక్ర వాహనం ఢీ
- నల్లగట్టు గుట్ట వద్ద ప్రమాదం



శివశంకర్



రజిత

హసన్‌పర్తి, జనవరి 24: ఆటో, బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండలోని గుండ్ల సింగారానికి చెందిన భూక్య రజిత (40)తో పాటు బంధువులైన కోమినేని దుర్గా, భూక్య అనిల్, బానోతు భారతి, భూక్య సాయిలు కలిసి ఆటోలో సోమవారం వేములవాడ దైవ దర్శనానికి వెళ్లారు. మంగళవారం రాత్రి వేములవాడ నుంచి తిరిగి హనుమకొండకు బయలు దేరారు. ఈ క్రమంలో హనుమకొండ నుంచి చిట్యాల సంపత్, కాటం శివశంకర్(30) ద్విచక్ర వాహనంపై హసన్‌పర్తికి వస్తున్నా రు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో హసన్‌పర్తి నల్లగట్టు గుట్ట వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను బైక్ ఢీకొట్టింది. దీంతో ఆటోలో కూర్చున్న భూక్య రజిత రోడ్డుపై పడిపోయింది. తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే అదే ఆటోలో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రజిత మృతి చెందింది. రజితకు భర్త రాములు, కొడుకు, కూతురు ఉన్నారు. రాములు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.

కాగా, బైక్ పైనుంచి పడిపోయిన ఇద్దరిలో బైక్ వెనకాల కూర్చున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న చిట్యాల సంపత్‌కు గాయాలయ్యాయి. మృతు డు శివశంకర్ హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఈయనకు భార్య రజిత, కుమారుడు ఉన్నారు. కాగా, ఆటోలో ఉన్న మిగతా వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎంపీగా మళ్లీ బరిలో ఉంటా..

- విజయం సాధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేని లోటు తీరుస్తా..
- రూ.3,268 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశా..
- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ దయాకర్

హనుమకొండ టౌన్, జనవరి 24: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా మరోసారి బరిలో నిలుస్తానని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ స్పష్టం చేశారు. అన్నా.. అంటే నేనున్నా.. అంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని, బీఆర్ఎస్ అధిష్ఠానం తనకు అవకాశం ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండలోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దయాకర్ మాట్లాడారు.

రెండుసార్లు వరంగల్ నుంచి ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన తాను.. రూ.3268కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానన్నారు. విభజన చట్టంలోని హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చానని పేర్కొన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి, వరంగల్‌కు హృదయ్, అమృత్, స్మార్ట్‌సిటీలాంటి పథకాలు రావడానికి తనవంతు సహకారం అందించానని దయాకర్ వివరించారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజల సహకారం భవిష్యత్‌లో కూడా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ అధిష్ఠానం మరోసారి అవకాశం ఇస్తే వరంగల్ నుంచి విజయం సాధించి ఎమ్మెల్యేలు లేని లోటు తీరుస్తానని తెలిపారు.

పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఉండటంతో తాను బయటికి రాలేకపోయానని తెలిపారు. ప్రజల సమస్యలు వారు పరిష్కరించేవారని, తనస్థాయిలో చేయదగిన పనులు చేసేవాడినని చెప్పారు. తనకు డబ్బుమీద వ్యామోహం లేదని, ఎక్కడ కూడా పైసా అవినీతికి పాల్పడలేదన్నారు. అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చే క్రమంలో కూడా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకోలేదన్నారు. పలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో నేతలు రాజ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో పట్నాల సందడి



రథాన్ని లాగుతున్న భక్తులు

ఐనవోలు, జనవరి 24: ఐనవోలు మల్లికార్జునస్వామి వారం తపు జాతరలో భాగంగా మొదటి బుధవారం భక్తులు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. మంగళవారం సాయంత్రం నుంచే భక్తులు వచ్చి ఆలయ ప్రాంగణంలో విడిది చేశారు. స్వామి వారికి ఉదయం మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అర్చకులు విశేష అభిషేకాలు, కల్యాణం నిర్వహించి రుద్రాభిషేకాలు జరిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు పట్నాలు వేసి బోనం వండి స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఒగ్గు పూజారులు నజర్, చిల్క పట్నాలు వేసి పూర్వీకులను స్తుతించారు. ఆపదల నుంచి గట్టెకించి కోర్కెలు తీర్చమని మల్లన్నను వేడుకున్నారు. మొక్కుల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు భక్తులు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తయిదువు సామగ్రిని ముట్టచెప్పారు. మరికొందరు రథసేవను నిర్వహించారు. రథంలో ఉత్సవ విగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.

కోటలో చారిత్రక ధగధగలు

సౌండ్ అండ్ లైట్ ప్రదర్శనలు పునఃప్రారంభం



వరంగల్ కోటలో సౌండ్ అండ్ లైట్ షో దృశ్యం

ఖిలావరంగల్, జనవరి 24: కాకతీయుల చారిత్రక వైభవాన్ని కళ్లకు కట్టే 'సౌండ్ అండ్ లైట్ షో' ప్రదర్శనలు వరంగల్ మధ్యకోటలో బుధవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. సాంకేతిక సమస్యలతో గత నెలరోజులుగా షోలు ఆగిపోయిన విషయం విదితమే. ప్రదర్శనలు లేకపోవడంతో దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు నిరాశకు లోను కావడమే కాకుండా, చరిత్రను తెలుసుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితిపై 'సౌండూ లేదు.. లైటూ లేదు..' అనే శీర్షికతో ఈ నెల 14న ఆంధ్రజ్యోతి జిల్లా అనుబంధంలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ అధికారులు సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం కీర్తి తోరణాల ప్రాంగణంలో సౌండ్ అండ్ లైట్ ప్రదర్శనలను తిరిగి ప్రారంభించారు.

ఇకనుంచి ప్రతీ రోజు సాయంత్రం రెండు సార్లు కోటలో సౌండ్ అండ్ లైట్ ప్రదర్శన ఉంటుందని ఇన్‌చార్జి గట్టికొప్పుల అజయ్ తెలిపారు. సాయంత్రం 6 నుంచి 6.50 వరకు మొదటి షో, 7 నుంచి 7.50 వరకు రెండో షో ఉంటుందని తెలిపారు. టికెట్ల ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20గా నిర్దేశించినట్టు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ పరీక్ష తేదీలు ఖరారు

నయీంనగర్, జనవరి 24: టీఎస్ఎన్పీడీసీఎల్ పరిధి ఉమ్మడి వరంగల్ ఆపరేషన్ సర్కిల్‌లో జూనియర్ లైన్‌మెన్ నియామకం నోటిఫికేషన్ 2018వ సంవత్సరం జనవరి నెలలో విడుదలైంది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు 2024 ఫిబ్రవరి 1, 2వ తేదీలలో జూనియర్ లైన్‌మెన్ అర్హులైన అభ్యర్థులకు విద్యుత్ స్తంభం ఎక్కే పరీక్ష, విద్య అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 9గంటలకు ములుగురోడ్‌లోని నార్త్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పీటీఐ)కి విధిగా హాజరుకాగలరని టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కే. వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యక్తిని బెదిరించి గొలుసు, సెల్ అపహరణ

నయీంనగర్, జనవరి 24: సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలసముద్రానికి చెందిన డేగల అంజనేయ ప్రసాద్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించి అతడి నుంచి బంగారు గొలుసు, మొబైల్‌ను సోమవారం సాయంత్రం అపహరించారు. సుబేదారి సీఐ మహ్మద్ అబ్దుల్ షూకూర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ బాలసముద్రం ప్రాంతానికి చెందిన డేగల అంజనేయ ప్రసాద్(55) అనే వ్యక్తి హనుమకొండ కిషన్‌పురలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తాడు. ఈ క్రమంలో అంజనేయప్రసాద్ తన పని మీద ఖమ్మం వెళ్లి తిరిగి సోమవారం సాయంత్రం సుమారు 4గంటల ప్రాంతంలో హనుమకొండ బస్టాండ్‌కు వచ్చాడు. బాధితుడు తన ఇంటికి వెళ్లాలని ఆటోకోసం చూస్తుండగా ఆటో దొరకకపోవడంతో నడుచుకుంటూ ఏషియన్‌మాల్ మీదుగా వెళుతుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వెనుక నుంచి వచ్చి కత్తితో బెదిరించి తన మెడలో ఉన్న రూ.60,000 విలువ గల బంగారు గొలుసు, రూ.12,000 విలువ గల రెడ్‌మీ సెల్‌ను అపహరించినట్లు సీఐ తెలిపారు. బాధితుడు అంజనేయప్రసాద్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ షూకూర్ తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభాపాటవ పరీక్ష

హనుమకొండ రూరల్, జనవరి 24: తెలంగాణ విద్యాశాఖ, సాంఘిక శాస్త్రఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సాంఘికశాస్త్రంలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 30వ తేదీలోపు పరీక్ష నిర్వహించి ప్రతీ పాఠశాల నుంచి ఎంపికైన ఇద్దరు విద్యార్థుల వివరాలను పరీక్ష నిర్వాహకులు సోషల్‌ఫోరం బాధ్యులకు అందజేయాలన్నారు. ఈ పోటీలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషులో, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ మధ్యమంలో మాత్రమే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షనిర్వహణకు సంబంధించి వివరాల కోసం జిల్లా సోషల్ ఫోరం బాధ్యులు అలిగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి 98498 34110, సతీష్ ప్రకాష్ 97001 04075 సెల్‌నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


GLOBAL CINEMAS LLP

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



జిఐసిఎమ్ - మదీనగూడ 10.40AM
నెక్సస్ సత్య - కవాడిగూడ 1.25PM
జిఐఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.45AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - నరసాపూర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



జిఐసిఎమ్ - మదీనగూడ 1.40PM
నెక్సస్ సత్య - కవాడిగూడ 4.50PM
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
NTR CINEMAS - 9030161717

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
GANESH BHARI 9296509333

WATCH AND ENJOY
PAID PREMIER SHOWS TODAY AT



ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 9.45pm
ఇంద్ర/నాగేంద్ర - కర్నన్‌ఘాట్ 6.15pm
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం



రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

'రెవెన్యూ' వద్ద ఆ భూమి రికార్డుల్లేవ్!

- హైదరాబాద్-శ్రీశైలం హైవే భూమి వివరాలివ్వాలని ఎన్‌హెచ్‌ఏఐకు వినతి
- 'రహదారికీ రైతుబంధు'పై విస్తృత చర్చ
- 'ఆంధ్రజ్యోతి' కథనంపై అధికారుల ఆరా


హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి

ఆమనగల్లు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): 'రహదారికీ రైతుబంధు' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం సర్వత్రా చర్చనీయాంశమైంది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నిర్మించిన భూమికి ప్రభుత్వం ఏళ్లగా రైతుబంధు సొమ్ము ఇస్తూ వచ్చిన వైనాన్ని 'ఆంధ్రజ్యోతి' బయటపెట్టింది. అయితే రోడ్డు నిర్మించిన భూమికి సంబంధించి రెవెన్యూ అధికారుల వద్ద సరైన రికార్డులు లేనట్లు సమాచారం. దాంతో ఆ రికార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులు.. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులను కోరినట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో ఈ సమస్య వెలుగుచూసింది. రోడ్డు కోసం పట్టా భూములను సేకరించినా దానికి అనుగుణంగా రికార్డుల్లో మార్పు చేయలేదు. గత ప్రభుత్వ లోపాల వల్ల ఈ భూమికి రైతుబంధు సహాయం అందుతుండడమే కాక మరో సమస్య కూడా తలెత్తుతోంది. భూముల ధరలకు రెక్కలు వస్తుండడంతో చాలామంది రైతులు జాతీయ రహదారి ఉన్న భూమిని కూడా ధరణి రికార్డుల ఆధారంగా విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇదే జరిగితే పెద్దఎత్తున వివాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల కడ్తాల- మైసిగండి మధ్య రోడ్డు నిర్మాణం జరిగిన 1.20 ఎకరాల భూమి.. ధరణి పాస్ పుస్తకంలో కూడా ఉండడంతో రూ.5 కోట్లకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాన్ని వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయకుండా బ్లాక్‌లిస్టులో పెట్టాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు అందింది. కాగా, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను రికార్డులు అడగడంతో పాటు రోడ్డు ఉన్న సర్వే నంబరు భూములను పరిశీలించి సంబంధిత రైతుల రికార్డుల నుంచి ఆ భూమిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇటు ప్రభుత్వం ఈ విషయమై ఉన్నతస్థాయి విచారణ జరిపిస్తే అనేక విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందన్న అభిప్రాయం స్థానిక ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ఆమనగల్లుకు చెందిన ఓ రైతు ఇటీవల స్థానిక తహసీల్దార్‌కు, కడ్తాల్‌కు చెందిన మరో రైతు ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి ఇదే విషయమై ఫిర్యాదు చేశారు.

కేసీఆర్‌ను సీఎం చేద్దాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు ఓటేసినవారు బాధపడుతున్నారు
- ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిలింది చిన్న దెబ్బే
- తప్పుడు హామీలతో ప్రజల్ని నమ్మించిన రేవంత్ ప్రభుత్వాన్ని చెప్పుతో కొడతారో.. ఓటుతో కొడతారో రైతులు ఆలోచించాలి
- ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకం: కేటీఆర్


సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

కరీంనగర్ టౌన్, జనవరి 24: తొందర్లోనే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు కూడా అనుకోలేదని, అందుకే బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీగా ఇస్తామంటూ అమలుకు నోచుకోని హామీలు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేసిన వారంతా ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బాధాకరమేమీ కాదని, చాలా చిన్నదెబ్బ మాత్రమే తగిలిందన్నారు. "ప్రజలు మనల్ని ఛీకొట్టలేదు. 39 స్థానాల్లో గెలిచాం. మరో 14 స్వల్ప తేడాతో ఓడాం. ఆ 14 స్థానాల్లో ఇతర పార్టీలు గతంలో రెండు, మూడు, నాలుగుసార్లు వరుసగా పోటీచేసి.. ఒక్కసారైనా గెలిపించాలంటూ ఏడవడంతో ప్రజలు భావోద్వేగాలతో వారికి ఓటేశారు. ఇందులో ఆరేడు స్థానాలు బీఆర్ఎస్ గెలిస్తే ఎలా ఉండేది? 1.85 శాతం ఓట్ల తేడాతోనే అధికారం కోల్పోయాం" అని కేటీఆర్ అన్నారు. ప్రజల తీర్పును అవమానపరిచే విధంగా మాట్లాడవద్దని పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. "కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని 7అసెంబ్లీ సెగ్మెంట్లలో కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్‌లో గెలిచాం. మిగిలిన నాలుగింటిలో వారు సానుభూతితోనే గెలుపొందారు. అయినా మనకంటే వారికి కేవలం ఐదారు వేల ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. ఈ ఏడుపు, సానుభూతి ఎప్పటికీ ఉండదు" అని వ్యాఖ్యానించారు.

420 హామీలతో ప్రజలను నమ్మించారు..

ఎన్నికల్లో తప్పుడు హామీలతో రేవంత్‌రెడ్డి ప్రజలను నమ్మించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే కాకుండా.. మేనిఫెస్టోలో పేర్కొన్నవన్నీ కలిపి 420 హామీలు ఇచ్చారని, వాటిని ప్రజలకు వివరించి అమలయ్యే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుంటే రోడ్డుపై బట్టలూడదీసి ప్రభుత్వాన్ని నగ్నంగా నిలబెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాను పదునుగా వాడుకొని నరేంద్రమోదీ ప్రధాన మంత్రి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు. రైతు భరోసా ఇచ్చామంటూ రేవంత్‌రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్ధం చెప్పారని, రైతుబంధు పేరు మార్చారే తప్ప.. డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొడతామంటూ మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా రాని70 లక్షల మంది రైతులు ఈ ప్రభుత్వాన్ని చెప్పుతో కొడతారో, ఓట్లతో కొడతారో ఆలోచించుకోవాలన్నారు. క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. మార్పు కావాలని ఓట్లు వేసిన 6.5 లక్షల ఆటో కార్మికుల కుటుంబాల కొంప కొల్లేరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వారికి ఏ అవకాశమచ్చినా కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బస్సుల సంఖ్యను పెంచకుండా, బస్సుల కండిషన్ ఎలా ఉందో తెలుసుకోకుండా అనాలోచితంగా మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో బస్సుల్లో వారు కొట్టుకుంటున్నారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కోటి 57 లక్షల మంది మహిళలకు నెలకు 2,500 ఇవ్వకుంటే తాట తీయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తాము ఆ హామీ ఇవ్వలేదని భట్టివిక్రమార్క అన్నారని చెప్పారు.

మతం, దేవుళ్లతో బీజేపీ రాజకీయం..

బీజేపీ ఎంపీలు మతం, దేవుళ్లతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నిత్యం మతం, ధర్మం అంటూ రెచ్చగొడుతూ కరీంనగర్‌లో గెలిచిన బండి సంజయ్ అట్టర్ ఫ్లాప్ ఎంపీ అని విమర్శించారు. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట రామాలయానికి మోదీ నుంచి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. ఐదేళ్లలో సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నలుగురు ఎంపీలను ఓడించింది బీఆర్ఎస్ కాదా? రెండు పార్టీలు ఒకటైతే కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయేవారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోదీ, అదానీ ఒకటేనంటూ రేవంత్, రాహుల్ గాంధీ ప్రచారం చేశారని, ఇప్పుడు ఆయనతోనే ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌లో మోదీ, అదానీ తరువాత.. రేవంత్ మూడో ఇంజన్‌గా మారారన్నారు. కేసీఆర్ సర్కారు పదేళ్ల అదానీని రాష్ట్రంలో అడుగుపెట్టనీయలేదని, అమిత్‌షా, మోదీ సూచనతోనే అదానీతో రేవంత్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర సంస్థలను అదానీకి కట్టబెడతారన్నారు.


మీడియాతో ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి

విపక్ష ఎమ్మెల్యేలు సీఎంను కలవకూడదా?

- రేవంత్ తెలంగాణ రాష్ట్రానికి సీఎం కాదా?
- సమస్యల పరిష్కారం కోసమే కలిశాం
- పార్టీని వీడేది లేదు.. ప్రతిపక్షంలోనే ఉంటాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత, ప్రభాకర్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):"కాంగ్రెస్ పార్టీకే.. రేవంత్ ముఖ్యమంత్రా? తెలంగాణకు కాదా? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష నేతలు సీఎంను కలవకూడదా?" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కె.మాణిక్‌రావు ప్రశ్నించారు. తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. రెండ్రోజుల క్రితం ఈ నలుగురు ఎమ్మెల్యేలూ సీఎం రేవంత్‌ను కలవడంతో వారు పార్టీ మారుతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వారు బుధవారం మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగానే కలిశామని, ప్రజాసమస్యలను చర్చించడంతోపాటు సెక్యూరిటీ, ప్రొటోకాల్ సమస్యలపై కూడా మాట్లాడామన్నారు. ప్రతిపక్షంలో ఉంటే సీఎంను, మంత్రులను కలవకూడదా? ప్రధాని మోదీని, కేంద్రమంత్రులను సీఎం రేవంత్ కలవడం లేదా అని ప్రశ్నించారు. తమ నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి అంశాల్లో సహకరించాలని సీఎంను కోరామన్నారు. కాంగ్రెస్ లోకి వెళ్లాల్సిన అవసరం తమకు ఏముందని వారు ప్రశ్నించారు. సీఎంను మాత్రమే కాదని, సమస్యల పరిష్కారం కోసం మంత్రులనూ కలుస్తూనే ఉంటామన్నారు. తమపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆపాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ మారే ప్రసక్తే లేదని.. ప్రతిపక్షంలోనే ఉండి పోరాడతామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్సే మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని అన్నారు.

రాహుల్ ప్రజల్లోకి వెళ్తుంటే బీజేపీకి ఎందుకంత భయం?

- గుడికి వెళ్లడానికీ అసోం సీఎం అనుమతి కావాలా?
- అప్పట్లో బతుకమ్మ పేరుతో కవిత మాదిరిగానే ఇప్పుడు రామాలయం పేరుతో మోదీ సినిమా చూపిస్తున్నారు..
- అయోధ్య గుడికి కారకుడైన అద్వాణీని సన్మానించారా?: జగ్గారెడ్డి



గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): "రాహుల్‌గాంధీ ప్రజల్లోకి వెళుతుంటే.. బీజేపీకి ఎందుకంత భయం? రాహుల్ గాంధీ గుడికి పోవద్దా? అందుకు అసోం సీఎం అనుమతి తీసుకోవాలా?" అంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ప్రశ్నించారు. అసోం ప్రజలకు ఇబ్బంది లేకుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగుతోందని, అయితే ప్రధాని మోదీ దగ్గర మెప్పు కోసమే పాదయాత్రను అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అడ్డుకున్నారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని యాత్ర చేయకుండా అడ్డుకునే కుట్రను బీజేపీ చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. మోదీ పాలనలో న్యాయమైన పాలన జరగట్లేదని, ధరల పెరుగుదలకూ అడ్డూ అదుపూ లేకుండా పోతోందని విమర్శించారు. దీనిపై ప్రజలను సంఘటితం చేసే పనిలో భాగంగా రాహుల్‌గాంధీ 'న్యాయ్ యాత్ర'ను చేపట్టారని, అసోంలో రాహుల్ యాత్రను బీజేపీ వాళ్లు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అసోం ప్రభుత్వం అక్కడ శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తోందని ఆరోపించారు. నిన్న మొన్నటిదాకా బతుమ్మ పండుగే లేనట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ పేరుతో సినిమా చూపించిందని, ఇప్పుడు ప్రధాని మోదీ.. రామాలయం పేరుతో సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు ఈ మధ్యనే కళ్లు తెరిచి.. రాములవారిని మొక్కాలని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. "రాములవారు పుట్టిన తర్వాత బీజేపీ పుట్టిందా? బీజేపీ పుట్టిన తర్వాత దేవుడు పుట్టాడా? ఆ పార్టీ పుట్టి కేవలం 40 ఏళ్లు అవుతుంది. సీతమ్మ, రాములవారు పుట్టి నాలుగు యుగాలవుతోంది. ప్రధాని మోదీ, ఇక్కడి బీజేపీ నేతలు సీతారాముల కల్యాణం చేస్తారో లేదో తెలియదు నేను. మాత్రం ప్రతియేటా చేస్తాను" అని వ్యాఖ్యానించారు. అయోధ్య గుడికి అసలు కారకుడు బీజేపీ సీనియర్ నేత అద్వాణీ అని, ఆయన దేశమంతా తిరిగి అయోధ్యలో రామాలయం కట్టాలని ప్రచారం చేశారని చెప్పారు. అలాంటి అద్వాణీని కనీసం సన్మానించారా? అంటూ బీజేపీ నేతలను నిలదీశారు. సొంత పార్టీ నేత అద్వానీ త్యాగమే గుర్తించని బీజేపీ.. కాంగ్రెస్ పార్టీ నేతల త్యాగం గుర్తిస్తుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను ఎందుకు కలిశారో తనకు తెలియదు కానీ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంను ఎమ్మెల్యేలు కలవాలంటే కుదిరేది కాదన్నారు. గత తొమ్మిదేళ్లలో దక్కని అవకాశాన్ని సీఎం రేవంత్ 2 నెలల్లోనే కల్పించారన్నారు. గత తొమ్మిదేళ్లుగా చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈసీ ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

- అమోయ్‌కుమార్, సుశీల్‌కుమార్, శ్రీధర్‌లకు బాధ్యతలు..

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పోస్టింగులు ఇచ్చింది. ఈమేరకు సీఎస్ శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. వేటు పడిన అధికారులకు అప్రాధాన్య పోస్టింగులు ఇవ్వడం గమనార్హం. అలాగే సుదీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ సీఎండీగా పని చేసి, ఇటీవల బదిలీ అయి వెయిటింగ్‌లో ఉన్న ఎన్.శ్రీధర్‌కు కూడా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆయన్ను షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు చూస్తున్న సాగునీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. ఈసీ ఆదేశాలతో పోస్టింగ్‌లు కోల్పోయి, వెయిటింగ్‌లో ఉన్న డి.అమోయ్‌కుమార్‌ను పశు సంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా, టి.వినయ్‌కృష్ణారెడ్డిని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా, ఎస్.హరీశ్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ జాయింట్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న పి.కాత్యాయనిదేవిని బదిలీ చేసి తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(టీఎస్‌ఐఆర్‌డీ) సీఈఓగా నియమించింది. ఈ పోస్టు అదనపు బాధ్యతలు చూస్తున్న పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను రిలీవ్ చేసింది. అలాగే వెయిటింగ్‌లో ఉన్న నాన్-కేడర్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమించింది.

మే నెలలో ఎంసెట్.. నేడు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వచ్చే మే నెలలో ఎంసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ గురువారం విడుదలకానుంది. ఎంసెట్‌తోపాటు రాష్ట్రంలో నిర్వహించే ఇతర ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను కూడా ఇదే రోజున అధికారులు విడుదల చేయనున్నారు. ఈ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఆమోదం తెలిపారు. ఎంసెట్‌తోపాటు లాసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షలను నిర్వహించాల్సి ఉంది. ఈ సెట్ల షెడ్యూల్‌ను ముందుగానే విడుదల చేస్తే అందుకనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావడానికి అవకాశముంటుంది. అధికారులు కూడా ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకునే వీలుంటుంది. ఈ నేపథ్యంలో ఆయా సెట్లను నిర్వహించే కమిటీలు, కన్వీనర్లను కూడా ప్రకటించనున్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామక ఫైల్‌ను సత్వరం ఆమోదించండి

తమిళిసైతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ


రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌తో భేటీ అయ్యారు. ప్రభుత్వం తరఫున నిర్వహించే గణతంత్ర దినోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు. గవర్నర్‌తో 20 నిమిషాలపాటు ప్రత్యేకంగా సాగిన సమావేశంలో.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామకం, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లపై చర్చించినట్టు సమాచారం. టీఎస్‌పీఎస్సీకి చైర్మన్‌ను నియమించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్న ప్రభుత్వం.. రెండు రోజుల క్రితమే దానికి సంబంధించిన ఫైల్‌ను పంపింది. దానికి సత్వరం ఆమోదం తెలపాలని సీఎం, డిప్యూటీ సీఎం ఈ భేటీలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే సభ్యులకు సంబంధించిన జాబితాను కూడా పంపిస్తామని చెప్పినట్టు సమాచారం. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నందున ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వారు గవర్నర్‌కు వివరించారు. తమిళిసై కూడా దీనికి సంబంధించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నట్టు విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి. ఇక గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయానికి వస్తే.. గత ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించగా, వారిని నామినేట్ చేయడానికి తమిళిసై నిరాకరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ కోటాలో నియమితులయ్యేవారు సాహిత్యం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సమాజ సేవ వంటి రంగాల్లో నిష్ణాతులై ఉండాలి. ఈ అర్హతలు లేవంటూ దాసోజు, కుర్ర పేర్లను గవర్నర్ తిరస్కరించారు. ఈ నేపథ్యంలో.. రేవంత్ సర్కారు ఆ కోటా కింద ఇద్దరి పేర్లను ప్రతిపాదిస్తూ ఫైల్‌ను గవర్నర్‌కు పంపాలని భావించింది. అయితే ఈలోగా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ కోర్టుకు వెళ్లారు. తమ పేర్లను తిరస్కరించడం చట్టవిరుద్ధమని.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా తమను నామినేట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోర్టును కోరారు. దీంతో.. ఈ విషయం కోర్టులో ఉన్నందున తాను నిర్ణయం తీసుకోలేనని రేవంత్ సర్కారుకు గవర్నర్ స్పష్టం చేశారు. తాజాగా బుధవారం ఈ కేసును అడ్మిట్ చేసుకున్న న్యాయస్థానం.. ఎమ్మెల్సీలుగా కొత్త ప్రభుత్వం ప్రతిపాదించినవారిని గవర్నర్ నామినేట్ చేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించింది. కాబట్టి ఈ ప్రక్రియపై ముందుకు వెళ్లొచ్చనే అభిప్రాయంలో ఉన్న ప్రభుత్వం.. ఆ విషయాన్ని గవర్నర్‌కు తెలిపింది. తాము ఈ కోటాకు అర్హులైన వ్యక్తులనే సిఫారసు చేస్తామని రేవంత్, భట్టి బుధవారం భేటీలో తమిళిసైకి వివరించగా.. దీనిపై న్యాయసలహా తీసుకుంటానని ఆమె చెప్పినట్టు తెలిసింది. ఫిబ్రవరి 2వ వారంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించే ఉద్దేశంతో ఉన్న నేపథ్యంలో రేవంత్, భట్టి ఆ విషయాన్ని కూడా గవర్నర్ వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. కాగా.. గత కేసీఆర్ సర్కారు తీరుకు భిన్నంగా గణతంత్ర దినోత్సవాలకు గవర్నర్‌ను నేరుగా కలిసి ఆహ్వానించిన సీఎం, డిప్యూటీ సీఎం.. గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన విషయాలను కూడా వివరించారు.

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్ఒ2 నోము - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి -కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్ఒ2 నోము - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

కొనసాగుతున్న రైల్వే క్రికెట్ పోటీలు



విజేతలతో ఇనిస్టిట్యూట్ సెక్రటరీ డి. రాఘవేందర్

కాజీపేట, జనవరి 24: కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రైల్వే స్టేడియంలో జనవరి 26ను పురస్కరించుకుని క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. బుధవారం చీఫ్ క్రూకంట్రోల్ (సీసీసీ)టీం, డీజిల్‌షెడ్ ఇనిస్టిట్యూట్ టీంల మధ్య జరిగిన పోటీల్లో డీజిల్ షెడ్ ఇనిస్టిట్యూట్ విజయం సాధించింది. మధ్యాహ్నం భద్రాచలం టీం, ఆర్పీఎఫ్ టీంల మధ్య జరిగిన పోటీల్లో ఆర్పీఎఫ్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ జనరల్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ.. ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో గురువారం ఫైనల్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు జనవరి 26వ తేదీన రైల్వే ఉన్నతాధికారుల చేతుల మీదుగా మెమెంటోలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

నందనం సొసైటీ నిర్వహణ భేష్



ఐనవోలు మార్ట్‌ను పరిశీలిస్తున్న టెస్కాబ్, డీసీసీబీ బృందం, అధికారులు

ఐనవోలు, జనవరి 24: నందనం (ఎఫ్ఎస్‌సీఎస్) సొసైటీ వ్యాపార నిర్వహణ బాగుందని హైదరాబాద్ కోఆపరేటివ్ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ విజయభాస్కర్, టెస్కాబ్ సీనియర్ మేనేజర్ జగదీష్‌లు కితాబిచ్చారు. నాబార్డు సహకారంతో ఎంఎస్‌సీ పథకం ద్వారా నందనం సొసైటీ ఆధ్వర్యంలో బండౌతపురంలో ఫంక్షన్‌హాల్, ఐనవోలులోని గోదాంతోపాటు సూపర్‌మార్కెట్(మార్ట్)ను బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సొసైటీ సిబ్బంది, కోఆపరేటివ్ ఎంప్లాయీస్‌కు శిక్షణలో భాగంగా ఇక్కడికి వచ్చి నందనం సొసైటీ వ్యాపారం విజయవంతం కావడానికి తీసుకున్న నిర్ణయాలను గుర్తించామన్నారు. సొసైటీ పనితీరు బాగుందని తెలిపారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ టి.చందర్‌రావులు వారిని మార్ట్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఏజీఎం రాజశేఖర్, ఇంజనీర్ మోహన్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సదరం స్లాట్ బుకింగ్

హనుమకొండ రూరల్, జనవరి 24: సదరం క్యాంప్‌నకు హాజరయ్యే దివ్యాంగులు ఈనెల 25వ తేదీన మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చునని డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి స్లాట్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సదరం క్యాంప్‌నకు హాజరయ్యే దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమన్వయంతో పని చేసి అభివృద్ధి చేసుకుందాం..

▸▸ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

ధర్మసాగర్, జనవరి 24: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. మండలంలో సీసీ రోడ్లతోపాటు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రం రిజర్వాయర్ వద్ద 10 యేళ్ల కిందట నక్కలతూమును నిర్మించారని అన్నారు. అది పనిచేయకపోవడంతో పంట పొలాలకు నీరు అందడం లేదన్నారు. నగర అవసరాల తాగునీటి కోసం స్టోరేజీగా ధర్మసాగర్ చెరువును చేయడం వల్ల సాగునీటిని నిలిపివేశారన్నారు. ఏది ఏమైనా నక్కలతూము ఆయకట్ట రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని ఆయన ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కాలువలను పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రిజర్వాయర్ వద్ద ఉన్న నక్కలతూము చెట్టు పెరిగిపోవడం వల్ల బయటికి కనిపించడం లేదని, నక్కలతూము రిజర్వాయర్ చుట్టూ జంగిల్ కటింగ్ ఎందుకు చేయడం లేదని ఇరిగేషన్ అధికారులను కడియం ప్రశ్నించగా వారు సమాధానం చెప్పలేక తడబడ్డారు. ప్రస్తుతం సర్పంచ్‌ల పదవీకాలం ఈనెల 31 వరకు ముగుస్తోందని, ప్రజల మధ్య ఉండే వారికి రాజకీయంగా అవకాశాలు వస్తాయన్నారు. ఈనెల 31లోపు సర్పంచ్‌లు గ్రామాలలో చేసిన పనులకు సంబంధించిన ఎంబీలను రికార్డు చేయాలని ఎంపీడీవో జవహర్‌రెడ్డిని ఆదేశించారు. పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల కోసం కృషి చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం ధర్మసాగర్ మండలంలోని సర్పంచ్‌లు ఎమ్మెల్యే కడియంను గజామాలతో సన్మానించారు. ఈ తర్వాత ఎమ్మెల్యే సర్పంచ్‌లను శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ ఈసం నారాయణకు సత్కారం



ప్రొఫెసర్ ఈసం నారాయణను సన్మానిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

కేయూ క్యాంపస్, జనవరి 24: కేయూ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్, జాతీయ సేవాసమితి (ఎన్ఎస్ఎస్) కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణను కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభినందించారు. బుధవారం నిట్‌లో జిల్లా సంక్షేమ శాఖ నేతృత్వంతో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఈసం నారాయణ బాలికలు, మహిళ సంరక్షణ, బేటీ బచావో- బేటీ పడావో, బాలికల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నారాయణకు శాలువా, పుష్పగుచ్ఛంతోపాటు జ్ఞాపికను అందచేశారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ స్పోర్ట్స్, జనవరి 24: 7వ డివిజన్‌లోని కంచరకుంటలో సుమారు రూ.65లక్షల నిధులతో నిర్మాణ పనులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పేరుకపోయిన సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇతర డివిజన్ల కంటే 7వ డివిజన్ ఆధునీకరించి తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, కాంగ్రెస్ నాయకులు తోట పవన్, బంక సంపత్, నరేందర్, శ్రీనివాస్, అనిల్, రాజశేఖర్, జలీల్, అజీజ్‌ఖాన్, విజయ, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మడికొండ, జనవరి 24: మడికొండలోని మాస్టర్‌జీ పాఠశాలలో ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో రికార్డ్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ క్లాస్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సెంట్రల్ కో ఆర్డినేటర్ కుసుమ కవిత మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను స్కూల్ ప్రిన్సిపాల్ షీలా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దిలీప్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పందిళ్ల రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న డీటీఓ పార్థసారథి

హనుమకొండ రూరల్, జనవరి 24: స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని వరంగల్ జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ) పార్థసారథి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఓ మాట్లాడుతూ.. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఓ సునీత, సీనియర్ ఆడిటర్ శ్రీధర్, ఆడిటర్లు రాజేష్, కవిత, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్రు సుధీర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.సదానందం, అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రామమనోహర్, ఎస్.రాజయ్య, జె.యుగంధర్, మొయినుద్దీన్, అమరేందర్, ఎ.విజయ్‌కుమార్, సదానందం, సుధాకర్, సాంబయ్య పాల్గొన్నారు

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ రూరల్, జనవరి 24: హనుమకొండ జిల్లాలోని అన్ని కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, వికలాంగ, మైనారిటీ ఫ్రెష్, రెన్యూవల్ విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.నిర్మల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్ www.telanganaepass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె

మేడారం పనుల్లో జాప్యం చేయొద్దు

దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్

మేడారం, జనవరి 24 : మహాజాతరకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ అన్నారు. వనదేవతల గద్దెల ప్రాంగణంలోని షెడ్డులో బుధవారం ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో పురోగతి కనిపించడం లేదని అహనం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనుల్లో అలసత్వం చేయొద్దన్నారు. అవసరమైతే మానవ వనరులను పెంచుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రాకాహారం, సాలహారం పెయింటింగ్, లైటింగ్ పనులతోపాటు క్యూలైన్ల మరమ్మతులను ఈనెల 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గద్దెల వద్ద గ్రిల్స్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి 10 వరకు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి రాజేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ఐటీడీఏ పీవో

మేడారం మహా జాతర అభివృద్ధి పనులను ఐటీడీఏ పీవో అంకిత్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ పనులు, మహిళలు దుస్తులు మార్చుకొనే గదులు, ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల పూడికతీత, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు తదితర సౌకర్యాలను భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. కంపార్టుమెంట్లు, క్రాస్‌బాండ్లు, ఇసుక చదును పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఊరట్టం పరిసరాల్లోని తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. సరిపడా నీటి సరఫరా చేపట్టాలని, విద్యుద్దీపాల ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట ఏపీవో వసంతరావు, ఇంజనీరింగ్ అధికారులు శంకర్, చందర్, సతీష్ తదితరులు ఉన్నారు.

జోరుగా ముందస్తు మొక్కులు

మేడారంలో భక్తుల రద్దీ



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారం, జనవరి 24 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం కోలాహలంగా మారింది. వనదేవతలు సమక్క, సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. లక్షల మందికి పైగా తల్లులను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ ఈవో రాజేంద్రం తెలిపారు. మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ, తాడ్వాయి తహసీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

సుబేదారి, జనవరి 24: హనుమకొండ న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ఎంఆర్‌వో వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం టైలు, బెల్టులు, పాఠశాలకు ఇడ్లీపాత్ర, వంటపాత్రలు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై రిటైర్డ్ ఎంఆర్‌వో అసోసియేషన్ నాయకులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కె.వీరన్న, ఎన్.వెంకట్రావు, డి.సుభాష్, కె.నర్సింహారెడ్డి, సీహెచ్.నరేందర్‌తోపాటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొమ్మిది ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఐనవోలు, జనవరి 24 : ఆకేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై అనిల్‌కుమార్ కథనం ప్రకారం.. నందనం ఆకేరు వాగు పరివాహక ప్రాంతం నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



పోస్టర్ ఆవిష్కరించిన వినయభాస్కర్

ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

హనుమకొండ టౌన్, జనవరి 24: నగరంలోని 31వ డివిజన్ సుర్జీత్‌నగర్‌లో స్థానిక అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారు ఉపేందర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ సుందర్‌రాజ్, నేతలు నర్సింగ్, పులి రజనీకాంత్, జోరిక రమేశ్, అనిల్, పరుశురామ్, జానకి రాములు, శ్రీధర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు క్రీడా పోటీలు

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 24: రిపబ్లిక్ డే పురస్కరించుకొని బల్దియా ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యోగుల క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం హనుమకొండ బల్దియా ప్రధాన కార్యాలయం సమీపంలోని ఇండోర్ స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, చదరంగం తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు డీఎఫ్‌వో శంకర్‌లింగం తెలిపారు.

టీఎండబ్ల్యూఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

జీడబ్ల్యూఎంసీ (హనుమకొండ సిటీ), జనవరి 24: జీడబ్ల్యూఎంసీ తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. బుధవారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సింగారపు బాబు, రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాశ్, నాగెల్ల కుమారస్వామి, జలగం కుమార్, కొమ్ము దాసు, జన్ను ప్రతాప్, రుద్ర సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 24 : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో బుధవారం జీడబ్ల్యూఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. వడ్డెపల్లి విజయపాల్‌కాలనీ, టీవీ టవర్, స్నేహనగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగించారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని సీపీ వెంకన్న స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 24: వరంగల్ మహానగర పాలక సంస్థ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఐఎన్‌టీయూసీ మునిసిపల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లా రమేశ్, గౌరవ ముఖ్య సలహాదారులుగా కొమ్ము జ్ఞానేందర్, మహ్మద్ ఖాసీం, ఏకు సుధాకర్, అధ్యక్షుడిగా పాశం రవియాదవ్, ప్రధాన కార్యదర్శి డి.రమేశ్, కోశాధికారిగా ప్రవీణ్ తదితరులు ఎన్నికయ్యారు.

కమిషనర్‌ను కలిసిన సుందర్‌రాజ్

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 24: వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషాను మాజీ కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ కలిశారు. బుధవారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన సుందర్‌రాజ్ గతంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన పనుల గురించి చర్చించినట్లు తెలిసింది.

సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ చెస్ పోటీల జట్టు ఎంపిక

కేయూ క్యాంపస్, జనవరి 24: ఈనెల 26 నుంచి 29 వరకు తమిళనాడులోని భారతీదాసన్ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ పురుషుల చెస్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ జట్టును ఎంపిక చేసి ప్రకటించినట్లు కేయూ స్పోర్ట్స్‌బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు తెలిపారు. 2023-24 ఏడాదికిగాను కేయూ నుంచి ఎంపికైన క్రీడాకారుల వివరాలను బుధవారం ప్రకటించారు. ఎంపికైన వారిలో కె.అద్వైత్, ఎస్.సంజయ్ చంద్ర (కిట్స్, హసన్‌పర్తి, వరంగల్) ఎ.గణేశ్ (ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, కొత్తగూడెం,) ఎ.తరుణ్, (కాకతీయ డిగ్రీ కళాశాల, హనుమకొండ), టి.తరుణ్‌కుమార్ (కేయూ సీపీఈ, కేయూ, వరంగల్), కె.నాగవాస్, (టీటీడబ్ల్యూఆర్ఏఎఫ్ ఏటీడీసీ, నర్సంపేట) ఎంపికయ్యారు. వీరికి బొల్లికుంట వాగ్దేవి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పీడీ యు.రవీందర్ మేనేజర్‌గా వ్యవహరిస్తారు. ఎంపికైన జట్టు కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు అభినందించారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

▸▸ అదనపు కలెకర్ రాధిక గుప్తా



మాట్లాడుతున్న అదనపు కలెకర్ రాధిక గుప్తా

హనుమకొండ రూరల్, జనవరి 24: 18 యేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా కోరారు. ఈనెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా బుధవారం డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అంబేద్కర్ జంక్షన్, నక్కలగుట్ట, హనుమకొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో వాల్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. 'ఓటరు అవగాహన, భారతదేశంలో ఎన్నికలు' అనే ఇతివృత్తంపై విద్యార్థులు, 18 ఏళ్లు నిండిన వారికి వాల్‌పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో సుమారు 300 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. గోడలపై అందంగా వేసిన చిత్రాలను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, ఇతర అధికారులు పరిశీలించారు. విద్యార్థులు వేసిన పెయింటింగ్‌ను న్యాయనిర్ణేతల బృందం సభ్యులు డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్, మైనారిటీ వెల్ఫేర్ జిల్లా అధికారి మేన శ్రీను, ఎస్సీ కార్పొరేషన్ డీఈ మాధవీలత పరిశీలించి ఎంపిక చేయనున్నారు. ఉత్తమ చిత్రాలకు బహుమతులు సైతం అందజేయనున్నారు.

ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లను క్రమబద్ధీకరించాలి

కాశోజీ జంక్షన్, జనవరి 24: నీటి పారుదల శాఖలో ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న 363 మంది ఉద్యోగులను విలీనం చేసుకుంటూ ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేల్‌ను వర్తింప చేయాల్సిందిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా తమను నియమించినట్లు వినతిపత్రంలో వివరించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర సవితి ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేస్తూ తమను నీటి పారుదల శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా నియమించినట్లు తెలిపారు. 17 యేళ్లుగా అరకొర వేతనాలతో జీవనాన్ని ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన తమ ఆర్థిక, సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని తాము పనిచేస్తున్న నీటి పారుదల శాఖలో క్రమబద్ధీకరించి పే స్కేల్‌ను వర్తింపజేయాల్సిందిగా వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతేగాక వారు విషయాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలను కూడా కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు.

పింఛన్ సమస్యలపై మద్రాస్ రెజిమెంట్ ప్రోగ్రామ్


హనుమకొండ రూరల్, జనవరి 24: పింఛన్ సమస్యలపై ఈ నెల 27వ తేదీన వడ్డెపల్లిలోని ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ సైనికులు, వితంతువులకు ఒక రోజు ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్.సత్యశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మద్రాస్ రెజిమెంట్ సహకారంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రోగ్రామ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. మాజీ సైనికులు, వితంతువులు మాత్రమే ఈ ప్రోగ్రామ్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు.

ఎస్సార్ యూనివర్సిటీలో స్పార్కిల్ వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సార్ యూనివర్సిటీ చాన్సలర్ వరదారెడ్డి

హసనపర్తి, జనవరి 24: మండలంలోని అనంతసాగర్ వద్ద గల ఎస్సార్ యూనివర్సిటీలో మూడురోజులపాటు జరుగనున్న సాంస్కృతిక సంబరం స్పార్కిల్-24 కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎస్సార్ యూనివర్సిటీ చాన్సలర్ ఎనగందుల వరదారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. వైస్‌చాన్స్‌లర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ అభిరుచులను సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో ప్రదర్శించాలని సూచించారు. అనంతరం జరిగిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల వేషాధారణలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన రంగవల్లులు అలరించాయి. తోటి విద్యార్థులతో వెరైటీ డిజైన్‌లతో మెహందీని పెట్టుకుని మురిశారు. పెయింటింగ్‌లతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాజేశ్వర్‌రావు, డీన్‌లు డాక్టర్ అర్చనారెడ్డి, ఏవీపీ సుధాకర్, టి.వినూత్న, శ్రీకర్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



WANTED

★ హనుమకొండ, సుబేదారి ఏరియాలోని ప్రముఖ హోటల్లో పని చేయుటకు వాచ్‌మెన్, స్వీపర్ భార్యాభర్తలు కావలెను. వసతి మరియు జీతం. సం.ప్ర॥ సెల్ : 9866242881,9346997259

AJW-IAS

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208

AJW-164647

LAND FOR SALE

★ మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాళ్లూపసల్లి గ్రామం వద్ద 22 ఎకరాల వ్యవసాయ పట్టా భూమి అమ్మబడును. మూడు బావులు, మూడు మోటార్లు కలవు. సంప్ర॥ 7093385039, 8106498079

AJW-177858

HOUSE FOR SALE

★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091

AJW-27419

FLATS FOR SALE

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091

AJW-27415

HOUSE FOR SALE

★ ములుగు రోడ్డు కాకతీయ కెనాల్ కన్నెమూల గణపతి టెంపుల్ దగ్గర G+1 తో గల Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091

AJW-27418

PLOT FOR SALE

★ దేవన్నపేట 80 ఫీట్ రోడ్ అక్షర టౌన్‌షిప్‌లో 267 చ॥గ॥ల ప్లాటు (40x60) E/F ప్లాటు ముందు 30 ఫీట్ రోడ్ వెంచర్‌లో ఉన్నది. ధర చ॥గ॥కి 11,500/-. సంప్ర॥ 9959203713

AJW-177862

KUDA PLOTS FOR SALE

★ హన్మకొండ సిటీకి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. సంప్ర॥ టి. రవి, సెల్ : 9533398666

AJW-177817

CHANGE OF NAME

★ I, THOOM MANGAMMA (Old Name) H.No.2-6-717, Housing Board, Hanumakonda, T.S. have changed my name from THOOM MANGAMMA to RAPOL MANJULA (New Name) W/o. R. Ganesh babu in all my Records.

AJW-177866

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
8341725534

వరంగల్
9985406505
9985406150

జనగామ
9866431354

మహబూబాబాద్
9849814336

భూపాలపల్లి
9985401232

తొర్రూర్
9985408003

పరకాల
9985411677

నర్సంపేట
9985418040



ఆరోగ్యం ఆహారంలోనే...

80 శాతం ఆరోగ్యం, మనం తినే ఆహారం మీదే ఆధారపడి ఉంటుంది కాబట్టి పొలం నుంచి ప్లేట్లోకి ఆహారాన్ని చేర్చే బృహత్తర ప్రయత్నానికి పూనుకుంది హైదరాబాద్‌కు చెందిన మాధవి చలసాని. అందుకోసం హెల్త్ కెఫె, మైక్రో బేకరీ, ఫార్మసీలతో కూడిన ఎల్లోలైఫ్ వెల్‌నెస్ సెంటర్‌ను స్థాపించిన మాధవి, నవ్యతో పంచుకున్న విశేషాలు...

ఆరోగ్యంగా ఉండాలనీ, అందుకు ఆరోగ్యంగా తినాలని అనుకుంటాం. కానీ ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం? అనే వాటి మీద దృష్టి పెట్టేవాళ్లు ఎంతో అరుదు. బరువు తగ్గాలని డైటింగ్‌లు చేసేవాళ్లూ, మితంగా తినేవాళ్లూ, ఆ ప్రయత్నాలన్నీ చేసి చివరకు బరువు తగ్గడం లేదనీ, ఇంచ్ లాస్ కావడం లేదనీ దిగాలు పడిపోతూ ఉంటారు. ఉదయాన్నే పరగడుపున గోరువెచ్చని నీళ్లలో తేనె, నిమ్మరసం కలుపుకుని తాగేసి, చక్కెర ఎందుకు విపరీతంగా పెరిగిపోతోందని తలబద్దలు కొట్టుకునే మధుమేహులూ ఉంటారు. కానీ ఇలాంటి జీవనశైలి సమస్యల మూలాలన్నీ మనం తినే ఆహారంలో ఉంటాయనే విషయాన్ని గ్రహించేవాళ్లు తక్కువ. తేనెతో చక్కెర పెరుగుతోందంటే అది కచ్చితంగా కల్తీదై ఉంటుంది. మితంగా తింటున్నా బరువు పెరుగుతున్నామంటే, తినే పదార్థాలు సేంద్రీయమైనవి అయి ఉండకపోవచ్చు. నిజానికి ఇలా పదార్థాల్లోని పోషకాలను విశ్లేషించే తత్వం నాకు అమ్మ నుంచే అలవడిందని చెప్పాలి. చిన్నప్పటి నుంచీ అమ్మ పోషకాలు నష్టపోకుండా కూరలు వండేది. బీరకాయ రసం లాంటివి చేసి ఇస్తూ ఉండేది. చివరకు స్నానం కోసం సున్ని పిండి కూడా స్వయంగా తయారుచేసేది. దాంతో చిన్నతనం నుంచే పోషకాహారం పట్ల ఆసక్తి ఏర్పడింది. అది కాస్తా చెన్నైలో న్యూట్రిషన్‌లో మాస్టర్స్ చేయడానికి ప్రోద్బలంగా మారింది.

కొవిడ్ కాలంలో బీజాలు పడి....

ప్రతి మహిళ జీవితంలో పెళ్లి, పిల్లలు దశలనేవి సహజం. ఆ బాధ్యతలను పూర్తి చేసుకున్న తర్వాతే, చేతి నిండా తీరిక దొరుకుతుంది. అలా నాక్కూడా కాస్త ఆలస్యంగా తీరిక చిక్కింది. కొవిడ్ సమయంలో ఆ తీరికను నాకెంతో ఇష్టమైన పోషకాహారం కోసం కేటాయించాను. ఇమ్యూనిటీని పెంచుకుని, ఇన్‌ఫెక్షన్లకు ఆస్కారం లేని దీర్ఘాయుష్షు కోసం వెంపర్లాట కొవిడ్ సమయంలో మొదలవడం నేను గమనించాను. మునుపెన్నడూ లేని విధంగా ఆరోగ్యాన్ని పెంచుకోవడం కోసం జింక్ మాత్రలు, విటమిన్ సప్లిమెంట్ల మీద ఆపేక్ష పెరిగిపోవడం కూడా గమనించాను. కానీ నిజానికి వీటితో పని లేకుండా ఆహారం ద్వారానే ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సౌలభ్యం ఉందని తెలిసిన నాకు, ఆ దిశగా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలనే ఆలోచన వచ్చింది. అలాగే పదార్థాలను ఎంచుకోవడంలో మెలకువలను పాటించడం ద్వారా బరువును అదుపులో పెట్టుకోవడానికి సంబంధించి స్నేహితులకు నేనిచ్చిన సలహాలు ఫలించడం కూడా నా ఆలోచనకు దన్నుగా మారింది. అలా అప్పటి నుంచి రెండున్నరేళ్ల పాటు దినుసులూ, అవి ప్రకృతిసిద్ధంగా పండే ప్రాంతాల గురించి మరింత లోతుగా పరిశోధన చేశాను. వాటి గురించి పూర్తి అవగాహన ఏర్పడిన తర్వాత, ఎలాంటి ఎరువులూ ఉపయోగించకుండా పండించిన పంటలను నేరుగా అందరికీ అందించడంతో పాటు, పోషక నష్టానికి ఆస్కారం లేకుండా పదార్థాలను వండి వడ్డించాలని నిర్ణయించుకున్నాను. అలా గత ఏడాది ఏప్రిల్‌లో ఫంక్షనల్ న్యూట్రిషన్‌ను అందించే 'ఎల్లోలైఫ్'ను స్థాపించాను.



మాది కాకినాడ దగ్గరున్న సామర్లకోట. మా వారు భాస్కర్ చలసాని, సెకండ్ జనరేషన్ ఎంటర్‌ప్రెన్యూర్. నాకు ఇద్దరు మగ పిల్లలు. పెద్ద బాబు వెంకట్, హార్వర్డ్ యూనివర్శిటీలో మాస్టర్స్ చేశాడు. ఇప్పుడు ఇక్కడే పని చేస్తున్నాడు. చిన్న బాబు అవినాష్ బోస్టన్ యూనివర్శిటీలో చదివి, న్యూయార్క్‌లో మాస్టర్స్ చేస్తున్నాడు.

పసుపుతో మొదలై...

నా పరిశోధనలో భాగంగా శ్రీకాకుళం ప్రాంతంలోని సొర తెగను కలుసుకున్నప్పుడు, ఎలాంటి ఎరువులూ ఉపయోగించకుండా వాళ్లు పండిస్తున్న పసుపు పంట నా కంట పడింది. అంత మంచి వాసన వేస్తున్న పసుపు పంటను ఏ ఎరువులు వేసి పండిస్తున్నారని అడిగినప్పుడు, 'తినడానికే తిండి లేని మాకు ఎరువులకు డబ్బెక్కడి నుంచి వస్తుంది?' అని వాళ్లు నన్ను ఎదురు ప్రశ్నించారు. ఇక అంతకంటే స్వచ్ఛమైన పసుపు మరెక్కడా దొరకదని గ్రహించి, నా మొట్టమొదటి ఉత్పత్తిగా పసుపుని ఎంచుకున్నాను. అలా పసుపు పదం స్ఫురించేలా బ్రాండ్ నేమ్‌గా ఎల్లోలైఫ్‌ను ఎంచుకున్నాను. అలా పసుపుతో మొదలుపెట్టి, దేశవ్యాప్తంగా ఉన్న 739 జిల్లాలకు చెందిన వేర్వేరు రైతుల నుంచి వేర్వేరు స్వచ్ఛమైన ఉత్పత్తులను సేకరించడం మొదలుపెట్టాను. ఈ ఉత్పత్తులను ఎంచుకునే ముందు, ఆయా పంటలను పండించే నేల ఆరోగ్యాన్ని కూడా పరీక్షించాను. కెఫెలో వడ్డించే ప్రతి పదార్థంలోని ప్రతి దినుసు కల్తీలేనిదీ, ప్రాసెస్ కానిదే! వాటిలోని దినుసులు ఎక్కడి నుంచి ఎలా వచ్చాయో నాకు పూర్తి అవగాహన ఉంటుంది. మైక్రో బేకరీలో మేం అందించే బ్రెడ్‌లో మైదాకు బదులుగా పంజాబ్‌లోని ఒక ప్రాంతం నుంచి సేకరించిన గోధుమలనే ఉపయోగిస్తాం. మోపురాన్ని కలిగి ఉండి, స్వేచ్ఛగా పచ్చికబయళ్లలోని పచ్చికను తినే ఆవుల నుంచే పాలను సేకరించి అందిస్తాం. సాధారణంగా ఆవులకు అదనపు పోషకాలు దక్కడం కోసం సోయా ఉత్పత్తులను మేతగా తినిపిస్తూ ఉంటారు. వీటి పాల ఉత్పత్తులను తీసుకున్న వాళ్లలో హార్మోన్ల హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ఈ సమస్యను నివారించడం కోసమే మేం పాల ఉత్పత్తులపరంగా జాగ్రత్తలు పాటిస్తూ ఉంటాం. మేం అందించే ఆవు నెయ్యి చిక్‌మంగుళూరు నుంచి వస్తుంది. వెస్టర్న్ ఘాట్స్‌లోని అడవుల్లో దొరికే వైల్డ్ హనీ, శ్రీకాకుళం అడవుల నుంచి సేకరించిన కేవ్ హనీలను మా ఫార్మసీలో విక్రయిస్తూ ఉంటాం.

> షికాగోకు చెందిన నావిపాయింట్ అనే కంపెనీతో టైఅప్ అయి, పేగుల్లోని బ్యాక్టీరియాను కొలిచే ఒక కిట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీన్ని ఉపయోగించడం ఎంతో సులువు. దీని ద్వారా సేకరించిన నమూనాల ఫలితాల ఆధారంగా, మా న్యూట్రిషనిస్ట్ ప్యానెల్ సూచనల మేరకు, గట్ మైక్రోబియంను పెంచే వ్యక్తిగత డైట్‌ను రూపొందించి, అందిస్తాం.

పులిస్తేనే పోషకం

పేగుల్లో జీవించే మంచి బ్యాక్టీరియా (మైక్రోబయాం) మీదే మన ఆరోగ్యమంతా ఆధారపడి ఉంటుంది. వాటిలోని ఒక బ్యాక్టీరియా మోతాదు తగ్గితే, అది డిప్రెషన్‌కు దారి తీస్తుందని మనలో ఎంతమందికి తెలుసు? కాబట్టి ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పెంచే పులిసిన ఆహారాన్ని తింటూ ఉండాలి. పూర్వీకులు చద్దన్నం తినడానికీ, పుల్లనీళ్లు తాగడానికీ వెనకున్న కారణం ఇదే! కాబట్టే మేం ఫంక్షనల్ కుకింగ్ పద్ధతిని ఎంచుకున్నాం. మా దగ్గర తయారయ్యే బ్రెడ్ కూడా పులియబెట్టిన పిండితోనే తయారవుతుంది. గ్లూటెన్ అలర్జీలు రాకుండా ఉండాలంటే ఇలాంటి ఫర్మెంటెడ్ పదార్థాలనే తినాలి. అలాగే వాటిని సరైన తాపమానాల్లో, సరైన పద్ధతుల్లో, సరైన మేళవింపులో వండుకుని తినాలి. పదార్థాల సమ్మేళనం కూడా కీలకమే! ఉదాహరణకు పసుపును శరీరం సంపూర్తిగా శోషించుకోవాలంటే, దాన్ని మిరియాలతో కలిపి తినాలి. ఎల్లోలైఫ్ కెఫెలోని ప్రతి పదార్థం ఈ ప్రక్రియలోనే తయారవుతుంది. నిజానికి వంటగదిలోని ప్రతి దినుసూ మన ఆరోగ్యానికి తోడ్పడేదే! వాటిని ఎంచుకుని, ఉపయోగించుకునే విధానం తెలిసి ఉండాలి. మా టీమ్‌లో పిహెచ్‌డి న్యూట్రిషనిస్టులు, ఫుడ్ టెక్నాలజిస్టులు, నేషనల్ ఇండియన్ న్యూట్రిషన్ నిపుణులు, ప్రపంచస్థాయి చెఫ్‌లు ఉన్నారు. కెఫెలో తయారుచేసే ప్రతి వంటకంలో వీళ్లందరి ప్రమేయం ఉంటుంది.

● గోగుమళ్ల కవిత
ఫొటోలు: అశోకుడు



HYDERABAD | BENGALURU | VIJAYAWADA | COIMBATORE | VIZAG | HANAMKONDA | KAKINADA | NELLORE | GUNTUR | BHIMAVARAM
RAJAHMUNDRY | KARIMNAGAR | VIZIANAGARAM | CONNECT WITH US: 040 2300 0115 | CUSTOMER CARE: 92900 60707 | FOLLOW US ON



70 ఏళ్లు... 80 దేశాలు



నీరూ సలూజా జైపూర్‌లోని ఒక విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేసేవారు. 2010లో ఆమె భర్త మరణించారు. అప్పటి దాకా నీరూ, ఆమె భర్త అనేక ప్రాంతాలు పర్యటిస్తూ ఉండేవారు. ప్రపంచంలో అనేక ప్రాంతాలు పర్యటించాలనే కోరికకు ఆమెలో చిన్నప్పుడే బీజం పడింది. "చిన్నప్పుడు స్కూలుకు వెళ్తుంటే సైకిల్ మీద నుంచి పడిపోయా. కాలికి దెబ్బ తగిలింది. రెండునెలల పాటు ఎక్కడికి కదలలేకపోయా. ఆ సమయంలో టీవీలు కూడా లేవు. ఏవైనా పుస్తకాలు చదువుకోవటం. లేదా కిటికీ నుంచి బయటకు చూడటం మాత్రమే నాకున్న హాబీలు. జైపూర్ చాలా వేడి ఉంటుంది. ఎక్కువ వానలు పడవు. కాబట్టి మేఘాలు కూడా తక్కువే. కిటికీలో నుంచి చూసినప్పుడు అప్పుడప్పుడు మేఘాలు కనిపించేవి. ఆ మేఘాలు ఎక్కడికి వెళ్తాయనే ఆలోచనే చాలా ఆసక్తిగా ఉండేది. అది తెలుసుకోవడానికి అట్లాస్ చూస్తూ ఉండేదాన్ని. అప్పుడే అట్లాస్‌లో ఉన్న దేశాలన్నిటికీ వెళ్లాలనే కోరికకు బీజం పడింది" అంటారామె.. పెళ్లి అయిన తర్వాత ఆమె భర్తకు కూడా కొత్త ప్రదేశాలకు వెళ్లటంపై ఆసక్తి ఉండటంతో... ఇద్దరూ పర్యటలను మొదలుపెట్టారు. "మాకు ఒక వెస్పా స్కూటర్ ఉండేది. దానిమీద ఢిల్లీ, సిమ్లా, చండీగఢ్ లాంటి ప్రదేశాలకు వెళ్లేవాళ్లం. అయితే ఆ సమయంలో ఇతర దేశాలకు వెళ్లింది తక్కువే" అంటారు నీరూ. 2010లో ఆమె భర్త మరణించారు. పిల్లలు ఉద్యోగాల్లో స్థిరపడటం, తను ఒంటరిగా ఉండాల్సి రావటంతో... ఆమె మళ్లీ ప్రయాణాలు మొదలుపెట్టారు.

ఒంటరిగా తొలిసారి...

మొదట్లో తనతో పాటు బంధువులను, స్నేహితులను రమ్మని అడుగుతూ ఉండేవారు. కానీ వారికి రకరకాల సమస్యలు ఎదురు అవుతూ ఉండేవి. దీనితో తానే ఒంటరిగా ఇతర దేశాలకు వెళ్లాలని నీరూ నిర్ణయించుకున్నారు. 2012లో యూరప్‌లో క్రిస్టమస్ సమయంలో ఒక క్రూయిజ్ ప్రయాణాన్ని ఒక్కరే చేశారు. "ఆ ప్రయాణం నా జీవితాన్ని మలుపు తిప్పింది. ఒంటరిగా ప్రయాణించటంలో ఉన్న మజాను నాకు పరిచయం చేసింది. చాలా మంది ఒంటరిగా ప్రయాణించటం కష్టమనుకుంటారు. కానీ ముందుగా ప్లాన్ చేసుకుంటే ఒంటరి ప్రయాణాలు అంత కష్టమేమి కావు. మనతో పాటు స్నేహితులు ఎవరు రాకపోవచ్చు. కానీ చాలా సార్లు ప్రయాణాల్లోనే స్నేహితులు ఏర్పడతారు..." అంటారు నీరూ. ఆ యూరప్ యాత్ర ఆమెకు ప్రయాణాన్ని కొత్త కోణం నుంచి చూడటం కూడా నేర్పింది.

"ఒంటరి ప్రయాణంలో స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏం చేయాలో మనమే నిర్ణయించుకోవచ్చు. స్నేహితులతో కానీ కుటుంబ సభ్యులతో కానీ వెళ్తే- మిగిలిన వారు ఏం చేస్తే- మనం కూడా అదే చేయాల్సి ఉంటుంది. సాధారణంగా నేను పెద్ద గ్రూపులతో వెళ్తా. అటువంటప్పుడు మనకు స్వేచ్ఛ ఉంటుంది. అదే సమయంలో భద్రత కూడా ఉంటుంది" అంటారు నీరూ.

ప్రతి ప్రయాణం ఒక కొత్త అనుభవం

తాను చేసిన ప్రతీ ప్రయాణం ఒక కొత్త అనుభవాన్ని నేర్పుతుందంటారు నీరూ. "నేను ఇప్పటి దాకా 80 దేశాలు ప్రయాణించాను. ఒక్కొక్క చోట ఒక్కొక్క అనుభవం ఎదురయింది. ఇవన్నీ నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి. ప్రతి ప్రాంతానికీ తనదైన సంస్కృతి ఉంటుంది. దాన్ని తెలుసుకుంటే- అనేక కొత్త కోణాలు ఆవిష్కృతమవుతాయి" అని చెబుతారు నీరూ. 60 ఏళ్ల దాటిన వాళ్లందరూ తప్పనిసరిగా ప్రపంచాన్ని చుట్టి రావాలంటారామె. "చాలామంది 'వయసైపోయింది' అంటూ ఉంటారు. కానీ వయస్సు మీద పడిపోతోందని ఎందుకు బాధపడాలి? ఎప్పుడో ఒకప్పుడు ఈ ప్రపంచం నుంచి వెళ్లిపోవాలని మన అందరికీ తెలుసు. ఈ లోపున ఆనందంగా ఎందుకు ఉండకూడదు.. జీవితాన్ని ఎందుకు ఆస్వాదించకూడదు?" అంటారు నీరూ.

కౌన్సెలింగ్



మహిళలకు ప్రత్యేక పోషకాలు అవసరమే!

ప్రశ్న: డాక్టర్! పురుషులతో పోలిస్తే మహిళల పోషక అవసరాలు ఎక్కువంటారు? ఇది ఎంత వరకూ నిజం? మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ఎలాంటి పోషకాలు తీసుకోవాలి?

- ఓ సోదరి, గుంటూరు.

జవాబు: మహిళలకు ప్రత్యేక పోషకాలు అవసరమే! వారి శరీర జీవక్రియలకు తగ్గట్టు అవసరమైన పోషకాలను తీసుకుంటూ ఉండాలి. అవేంటంటే...

- **విటమిన్ బి6:** నిద్ర, ఆకలి సక్రమంగా ఉండాలంటే ఆహారంలో విటమిన్ బి6 ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం రోజుకో అరటిపండు తినాలి.
- **విటమిన్ బి12:** అలసటను తొలగించి, అలర్ట్‌నెస్‌ను పెంచుతుంది. కాబట్టి ఈ విటమిన్ ఉండే గుడ్డును రోజూ తినాలి.
- **ఫోలేట్:** గర్భిణిగా ఉన్న మొదటి కొన్ని వారాల్లో బిడ్డలో నాడీమండల సమస్యలు రాకుండా ఉండాలన్నా, పెద్ద పేగు, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండాలన్నా ఫోలేట్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇందుకోసం ఆకు కూరలు తినాలి.
- **విటమిన్ డి3:** ఎముకలు, దంతాలు, కండరాలకు పటుత్వాన్నిస్తుంది. ఈ విటమిన్ ఉండే గుడ్డు ఆహారంలో చేర్చుకోవాలి.
- **క్యాల్షియం:** రుతు సమయంలో సమస్యలు అదుపులో ఉండాలన్నా, రక్తపోటు నియంత్రణలో ఉండాలన్నా క్యాల్షియం తీసుకోవటం తప్పనిసరి. ఇందుకోసం పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా తీసుకోవాలి.
- **ఐరన్:** మహిళల్లో నెలసరిలో జరిగే రక్తస్రావం మూలంగా రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఆకుకూరలు, నట్స్, మాంసాహారం తరచూ తీసుకుంటూ ఉండాలి.

డాక్టర్ రమణ,
జనరల్ ఫిజీషియన్, హైదరాబాద్

మృదువైన చర్మానికి గులాబీల ఫేస్‌ప్యాక్!

ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల ఫేస్‌ప్యాక్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిలో సమర్థంగా పనిచేసేవి కొన్నే! అందుకే మన ఇళ్లలో లభించే పదార్థాలతో శక్తిమంతమైన ఫేస్‌ప్యాక్‌లను చేసుకోవచ్చునంటున్నారు ప్రముఖ సౌందర్య నిపుణురాలు షెహనాజ్ హుస్సేన్. ఆ ఫేస్‌ప్యాక్‌లు ఏమిటో చూద్దాం.



గులాబీ పూల ఫేస్‌ప్యాక్

- తాజా రోజా రేకులను తీసుకోవాలి. వాటిని శుభ్రంగా కడిగి మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.
- ఆ ముద్దలో ఒక టేబుల్ స్పూన్ పెరుగు, ఒక టేబుల్ స్పూన్ తేనె, రెండు టేబుల్ స్పూన్ల ఎండపెట్టిన నారింజ తొక్కల పొడిని వేయాలి.
- కొద్దిగా నీళ్ల వేసి మొహానికి పట్టించాలి. 20 నిమిషాల తర్వాత మామూలు నీటితో కడిగివేయాలి.



గుమ్మడికాయ ఫేస్‌ప్యాక్

- గుమ్మడికాయ ముక్కలను చిన్నగా తరిగి నీళ్లలో ఉడకపెట్టాలి.
- ముక్కలను వేరు చేసి చల్లార్చి ముద్దగా చేయాలి.
- ఈ ముద్దలో ఒక టేబుల్ స్పూను కొబ్బరి నూనె, ఒక టేబుల్ స్పూన్ పెరుగు వేయాలి.
- ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి.. 20 నిమిషాలు ఉంచాలి. ఆ తర్వాత కడిగివేయాలి.

గుమ్మడికాయ- బ్రౌన్ షుగర్ పేస్‌ప్యాక్

- గుమ్మడికాయ ముక్కలతో గుజ్జు చేయాలి. దీనిలో రెండు టేబుల్ స్పూన్ల బ్రౌన్ షుగర్, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక అరకప్పు పెరుగు వేయాలి.
- ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి.. 20 నిమిషాల తర్వాత కడిగివేయాలి. ఈ ఫేస్‌ప్యాక్‌తో చర్మంపై ఉన్న మృతకణాలన్నీ పోతాయి.

యాపిల్- తేనె ఫేస్‌ప్యాక్

- ఒక యాపిల్‌ను తీసుకొని దానిని ముక్కలు చేసి.. మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.
- ఈ ముద్దలో ఒక టేబుల్‌స్పూన్ తేనెను కలపాలి.
- ఈ మిశ్రమాన్ని పట్టించి 15 నిమిషాలు ఆరబెట్టాలి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో కడిగివేయాలి.



రాజ్‌తరుణ్ పురుషోత్తముడు



రాజ్‌తరుణ్ హీరోగా రూపొందుతోన్న చిత్రం 'పురుషోత్తముడు'. రామ్ భీమన దర్శకుడు. డా.రమేశ్ తేజావత్, ప్రకాశ్ తేజావత్ నిర్మాతలు. హాసినీ సుధీర్ కథానాయికగా పరిచయం అవుతోంది. ఇటీవల ఈ చిత్రం టైటిల్ రివీల్ పోస్టర్‌ని చిత్ర బృందం విడుదల చేశారు. భారీ తారాగణంతో భారీ ఎత్తున నిర్మిస్తున్న సినిమా ఇదని, సంగీతదర్శకుడు గోపీసుందర్ స్వరపరిచిన పాటలు శ్రోతల్ని ఉర్రూతలూగిస్తాయని నిర్మాతలు చెప్పారు. తన కెరీర్‌లోనే 'పురుషోత్తముడు' గొప్ప సినిమా అవుతుందని డీవోపీ పి.జి.విందా నమ్మకం వ్యక్తం చేశారు. అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా ఇదని దర్శకుడు అన్నారు. ప్రస్తుతం డబ్బింగ్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమాను త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ చెబుతున్నారు. మురళీశర్మ, కౌసల్య, ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణన్, బ్రహ్మానందం తదితరులు ఇందులో ఇతర పాత్రలు పోషిస్తున్నారు.

నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ఇవ్వనున్న రామ్



దేశభక్తి కథాంశంతో రూపొందిన 'రామ్' (ర్యాపిడ్ యాక్షన్ మిషన్) చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సూర్య అయ్యలసోమయాజుల హీరోగా, ధన్య బాలకృష్ణ హీరోయిన్‌గా నటించారు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ 'మంచి కంటెంట్‌తో వస్తున్న సినిమా ఇది. నేను కొంత రషెస్ చూశా. ఎన్నో ఇబ్బందులు పడి చిత్రాన్ని తీశారు. కంటెంట్ బాగుంటే చిన్న సినిమాలు కూడా పెద్ద విజయాలు సాధిస్తున్నాయి. అలాగే ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ 'దేశభక్తిని చాటి చెప్పే ఈ సినిమా ఈ నెల 26న విడుదలవుతోంది' అన్నారు. 'బోర్డర్‌లో ఉన్న సైనికుల గురించే కాకుండా టెర్రరిస్టుల నుంచి మనల్ని కాపాడే అన్‌సంగ్ హీరోల గురించి కూడా ఈ సినిమాలో చూపించాం. మాకు థియేటర్లు దొరకడం కష్టంగా ఉంది. అయినా మా పంపిణీదారుడు గణేశ్ మంచి థియేటర్ల కోసం ప్రయత్నిస్తున్నారు' అన్నారు దర్శకుడు మిహిరామ్. ఈ సినిమాకు తెగే ప్రతి టికెట్‌లో ఐదు రూపాయలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఇస్తామని నిర్మాత దీపికాంజలి చెప్పారు.



థగ్‌లైఫ్ షూటింగ్ మొదలైంది..

కమల్‌హాసన్ ఎంత గొప్ప నటుడో అంత స్టార్ కూడా. స్టార్‌గా ఆయన స్టామినాకు 'విక్రమ్' విజయమే నిదర్శనం. 120 కోట్ల నిర్మాణ వ్యయంతో రూపొందిన 'విక్రమ్' దాదాపు 500కోట్ల వసూళ్లను రాబట్టింది. త్వరలో 'భారతీయుడు2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు కమల్. ఇక ఆయన రీసెంట్‌గా ఓకే చేసిన క్రేజీ ప్రాజెక్ట్ 'థగ్‌లైఫ్'. మణిరత్నం ఈ సినిమాకు దర్శకుడు. 36ఏళ్ల క్రితం కమల్, మణిరత్నం కలయికలో వచ్చిన 'నాయకుడు' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. సదరన్ టాప్ 10 కల్ట్‌మూవీస్‌లో అగ్రస్థానంలో 'నాయకుడు' ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత కమల్, మణిరత్నం చేతులు కలిపారు. అనౌన్స్‌మెంట్‌తోనే దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్ట్ చర్చనీయాంశమైంది. ఇదిలావుంటే.. బుధవారం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ ఓ వీడియోను విడుదల చేశారు. దుల్కర్‌సల్మాన్, జయంరవి, గౌతం కార్తీక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్యలక్ష్మి ఇందులో ప్రధాన పాత్రలు పోషించనున్నట్టు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అంచనాలున్న ఈ చిత్రాన్ని మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్‌తో కలిసి కమల్‌హాసన్ నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ సమర్పకుడు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, కెమెరా: రవి కె.చంద్రన్.

కాన్సెప్ట్ నచ్చి సినిమా తీశా

బొమ్మకు శివ



హన్సిక హీరోయిన్‌గా రూపుదిద్దుకున్న '105 మినిట్స్' చిత్రం ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత బొమ్మకు శివ బుధవారం మీడియాతో మాట్లాడుతూ 'సినిమాలంటే నాకు ప్యాషన్. ఎప్పటినుంచో సినిమా తీయాలనే కోరిక ఉంది. అది ఈ సినిమాతో తీరింది. దర్శకుడు రాజు ఏడాది నుంచి నాతో ట్రావెల్ అవుతున్నాడు. అతను ఈ కథ గురించి చెప్పగానే అదే సినిమా తీయాలనుకున్నాను' అన్నారు. మొదట హీరోయిన్‌గా వేరొకరిని అనుకున్నామనీ, అయితే ఈ కథ హన్సికకు సూట్ అవుతుందని ఆమెను ఎప్రోచ్ అయ్యామనీ, తను కూడా పాజిటివ్‌గా రియాక్ట్ అయ్యారని నిర్మాత శివ చెప్పారు. 'సింగిల్ ఆర్టిస్ట్, సింగిల్ టేక్ అనే కాన్సెప్ట్ చాలా కొత్తగా అనిపించింది. నార్మల్‌గా షూట్‌కి 20 రోజులు పడితే, దాన్ని ప్రాక్టీసు చేసుకుని చిత్రీకరించడానికి 45 రోజులు పట్టింది. సినిమా మొత్తం ఒకే పాత్ర కనిపిస్తుంది. కానీ ఇంకో వాయిస్ వినిపిస్తుంది. ఆ వాయిస్ కూడా ఓ పాన్ ఇండియా నటుడిది, ఈ సినిమాకు రూ 3 కోట్లు బడ్జెట్ అనుకున్నాం. కానీ మూడున్నర కోట్లు అయింది' అని తెలిపారు శివ.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు



మొన్న జరిగిన అయోధ్య సంబరంలో కంగనా రనౌత్ చేసిన హడావిడీ అంతాఇంతా కాదు. 'జై శ్రీరామ్.. జై శ్రీరామ్' అంటూ గొంతు పోయేలా నినాదాలు చేశారు కంగనా. తద్వారా రామచంద్ర మూర్తిపై తనకున్న భక్తివిశ్వాసాలను తెలియజేశారు. అంతాబాగానే ఉంది. ఈ వేడుకకు కంగనాతోపాటు 'ఈజ్ మై ట్రిప్' వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టి కూడా హాజరయ్యారు. ఇద్దరూ కలిసి అయోధ్య రామమందిరం ఎదురుగా ఫొటోలకు ఫోజులు కూడా ఇచ్చారు. అక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. ఈ ఫొటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవ్వడంతోపాటు.. నిషాంత్, కంగనా రిలేషన్‌లో ఉన్నారంటూ వదంతులు కూడా సాంఘిక మాధ్యమంలో వ్యాపించాయి. దాంతో ఖంగు తిన్న కంగనా... ఆలస్యం చేయకుండా వివరణ ఇచ్చేశారు. 'దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మొద్దు. కలిసి ఫొటోలు దిగితే రిలేషన్‌లో ఉన్నట్టేనా? బుద్ధిలేకుండా ఎందుకు ఇలాంటి ప్రచారాలు చేస్తారు? నిషాంత్‌కి పెళ్లయింది. అతనికి ఓ కుటుంబం ఉంది. అతని వైవాహిక జీవితం చాలా ఆనందంగా ఉంది. నేను ఇప్పటికే ఓ వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నాను. అతనెవరో, అతని వివరాలేంటో త్వరలోనే చెబుతాను. మంచి వార్త కోసం వెయిట్ చేయండి. ఇలాంటి పిచ్చి వార్తలు రాసి మమ్మల్ని విసిగించకండి' అంటూ మండిపడ్డారు.



నా కెరీర్‌లో ఇది చాలా స్పెషల్ మూవీ

సుహాస్

సుహాస్ హీరోగా రూపొందిన 'అంబాజీపేట మ్యారేజి బ్యాండ్' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. దుష్యంత్ కటికినేని దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని నిర్మించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో దర్శకుడు మాట్లాడుతూ 'కొన్ని రియలిస్టిక్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ సినిమాను రూపొందించాం. లవ్ స్టోరీతో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఊరిలో జరిగే కథ కనుక కులాల ప్రస్తావన ఉంటుంది. అయితే ఎవరినీ కించేపరిచే అంశాలు ఇందులో ఉండవు. సినిమాను మీరే సూపర్ హిట్ చేయాలి. సినిమా మేకింగ్‌లో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అన్నారు. 'నేను నిర్మాతగా మీ ముందు నిలబడడానికి అల్లు అరవింద్, బన్నీ వాస్‌గార్లు కారణం. సినిమా కనుక తీస్తే హిట్ మూవీనే తీయాలని అనుకున్నాను. ఈ చిత్రకథ వినగానే బన్నీ వాసుగారు చాలా ఎగ్జైట్ అయ్యారు. సుహాస్ కూడా చాలా ఇన్వాల్వ్ అయ్యాడు. ఈ సినిమా కోసం రెండు సార్లు గుండు చేయించుకున్నాడు. హీరోయిన్ శివానీ, శరణ్య ప్రదీప్ తదితరులు అద్భుతంగా నటించారు. మా ఛాయాగ్రాహకుడు వాజిద్ అమలాపురం ప్రాంతాన్ని అద్భుతంగా తెరకు ఎక్కించారు. సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర మంచి ట్యూన్స్ ఇచ్చారు. సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. మా సంస్థ ద్వారా చాలా చిత్రాలు రానున్నాయి. అరవింద్‌గారి పేరు నిలబెట్టాలా ప్రతి సినిమాకూ కష్టపడతాం' అన్నారు నిర్మాత ధీరజ్. చివరిగా హీరో సుహాస్ మాట్లాడుతూ 'నిన్ననే నాకు బాబు పుట్టాడు. ఆ హ్యాపీలో ఉన్నా. అలాగే ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నా. నా కెరీర్‌లో ఇది చాలా స్పెషల్ మూవీ. కథ మీద నమ్మకంతో చాలా కనెక్ట్ అయి వర్క్ చేశా. సినిమా చూస్తున్నప్పుడు మీ జీవితంలో జరిగిన సందర్భాలను గుర్తు చేసుకుంటారు' అన్నారు.



జాలీ రైడ్‌కు వెళ్లిన అనుభూతి కలుగుతుంది

శివ కార్తికేయన్



శివ కార్తికేయన్, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా రూపొందిన 'అయలాన్' చిత్రం ఈ నెల 12న సంక్రాంతి సందర్భంగా తమిళనాడులో విడుదలై విజయం సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో బుధవారం కార్తికేయన్ ముచ్చటించారు

- దర్శకుడు రవికుమార్ విజన్ 'అయలాన్'. సినిమాలో 4500 వి.ఎఫ్.ఎక్స్ షాట్స్ ఉన్నాయి. పరిమిత నిర్మాణ వ్యయంతో సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు.. అనిపించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టినా ఈ సినిమానే చేయాలని నిర్ణయించుకున్నా.
- యూనివర్సల్ కాన్సెప్ట్ ఉన్న చిత్రమిది. హ్యూమన్, ఏలియన్ మధ్య ఇంటరాక్షన్ అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. ఇది సినిమాలా ఉండదు. థీమ్ పార్క్‌లోకి వెళ్లి జాలీ రైడ్ చేసిన అనుభూతి కలిగిస్తుంది. మా సినిమా తమిళనాడులో భారీ విజయం సాధించింది. తెలుగులో కూడా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది.
- రూ. 200, 300 కోట్ల బడ్జెట్ ఉంటే తప్ప ఇటువంటి సినిమా చేయలేమని చెబుతారు. అయితే సరైన టీమ్, ప్లానింగ్ ఉంటే తక్కువ బడ్జెట్‌లో కూడా తీయవచ్చు. ఇది హిట్ అయితే ఎక్కువ బడ్జెట్ ఇవ్వడానికి నిర్మాతలు ముందుకు వస్తారు. మమ్మల్ని మోటివేట్ చేసిన అంశం ఇదే.
- అయలాన్‌లో 90 శాతం సన్నివేశాల్లో గ్రాఫిక్స్ ఉన్నాయి. 70 శాతం సినిమాలో ఏలియన్ ఉంది. సో మెజారిటీ సినిమా అంతా విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయి.
- ఈ సినిమాకు సీక్వెల్ ఐడియా ఉంది. ఏలియన్‌ను క్రియేట్ చేయడానికి మేం చాలా రిసెర్చ్ చేశాం. ఎక్కువ టైమ్ స్పెండ్ చేశాం. సీక్వెల్‌ను ఇంతకంటే బిగ్గర్ స్కేల్‌లో చేస్తాం.
- కమల్‌హాసన్ గారి చిత్రం 80 శాతం పూర్తయింది. ఇందులో నేను, సాయిపల్లవి కలసి నటిస్తున్నాం. ఏ తరహా చిత్రం అనేది ఇప్పుడు చెప్పను. వేసవిలో విడుదల కావచ్చు.

ఫిబ్రవరిలో ముఖ్యగమనిక

విరాన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తున్న చిత్రం 'ముఖ్యగమనిక'. లావణ్య ఇందులో కథానాయిక. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడు. రాజశేఖర్, సాయికృష్ణ నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. నిర్మాతలు మాట్లాడుతూ 'ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్‌కి, టీజర్‌కీ మంచి స్పందన వస్తోంది. సినిమా అంతకు మించి ఉంటుంది. ఫిబ్రవరి మొదటివారంలో ట్రైలర్‌ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నాం. ప్రముఖ సెలబ్రిటీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే నెల మూడోవారంలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కిరణ్ వెన్న.







ముందు రైతుబంధు!

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకూ 49 లక్షల ఎకరాలకుగాను 46 లక్షల మంది రైతులఖాతాల్లో రూ.2,450 కోట్లు జమ చేశారు. ఇంకా 23 లక్షల మంది రైతులకు రూ.4,170 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం 2- 3 ఎకరాల కేటగిరీలో ఉన్న రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో సన్నకారు రైతులు(3 ఎకరాల దాకా భూమి ఉన్నవారు) సుమారు 48 లక్షల మంది ఉన్నారు. వారిలో 46 లక్షల మందికి చెల్లింపులు పూర్తయ్యాయి. మరో 2 లక్షల మందికి నగదు బదిలీచేస్తే.. 3 ఎకరాల వరకూ చెల్లింపులు దాదాపుగా పూర్తవుతాయి. ఆ తర్వాత నాలుగెకరాలు, ఐదెకరాల వరకూ కూడా చెల్లింపులు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఐదెకరాలకు మించి విస్తీర్ణం ఉన్న రైతులకు ఫిబ్రవరిలో చెల్లింపులు చేసే చాన్స్ ఉంది. ఉద్యోగుల వేతనాలు చెల్లించిన తర్వాత నిధులు సర్దుబాటు చేసుకొని మిగిలిన రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించనున్నారు. ఫిబ్రవరిలో రైతుబంధు చెల్లింపులు మొత్తానికి మొత్తం పూర్తిచేసే అవకాశాలున్నాయి. కాగా.. ఎకరం, రెండెకరాలలోపు పొలం ఉన్న రైతుల్లో కొందరికి రైతుబంధు పడలేదనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు వాటిపై దృష్టి సారించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి !

▸ ఒకటి, రెండు రోజుల్లో గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌గా రిటైర్డు డీజీపీ మహేందర్‌రెడ్డి నియామకానికి సంబంధించిన ఫైలు గవర్నర్ వద్దకు వెళ్లింది. గవర్నర్ తమిళిసై ఒకటి, రెండు రోజుల్లో ఈ నియామకానికి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మహేందర్‌రెడ్డి నియామకానికి సెర్చ్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా, సభ్యుల నియామకంపై చర్చించేందుకు సెర్చ్ కమిటీ సమావేశమవ్వాలని భావిస్తోంది. టీఎస్‌పీఎస్సీలో 11 మంది సభ్యులను నియమించుకునే అవకాశం ఉంది. ఇద్దరు మహిళా సభ్యులు ఇంకా కొనసాగుతుండడంతో ప్రస్తుతం 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా పోస్టుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సెర్చ్ కమిటీ ఒక నిర్ణయానికి రానుంది. ఇక, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవీ విరమణ వయసు పెంపు సాధ్యం కాదని అధికారులు గుర్తించారు. చైర్మన్‌కు ప్రస్తుత వయోపరిమితి 62 ఏళ్లుగా ఉంది. యూపీఎస్సీ చైర్మన్ గరిష్ఠ వయసు 65 ఏళ్లు ఉండటంతో రాష్ట్రంలో కూడా ఈ పరిమితిని పెంచుకోవడానికి వీలు ఉందా? అనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే.. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్ణయాధికారం లేదని, రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల చైర్మన్ పదవీ విరమణ వయసును పెంచాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణ భవన్ భూకేటాయింపు రద్దు చేయండి

▸ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పిటిషన్

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో అప్పటి టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం(తెలంగాణ భవన్) నిర్మాణం కోసం కేటాయించిన ఎకరం (4,840 చదరపు గజాలు) భూమిని భవనంతో సహా వెనక్కి తీసుకోవాలని పేర్కొంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత ఎస్ రాములు నాయక్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ బ్రాడ్‌కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో టీన్యూస్ చానెల్‌ను సదరు భవనంలో నిర్వహిస్తున్నారని.. వాణిజ్య కార్యకలాపాలకు భవనాన్ని ఉపయోగిస్తున్నారని, ఇది అప్పటి భూకేటాయింపు జీవో 966లోని షరతులకు విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ఊఈ పిటిషన్‌పై బుధవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 2004లో అంటే 20 ఏళ్ల కింద జీవో విడుదల అయితే ఇప్పుడు పిటిషన్ వేయడమేంటని ధర్మాసనం పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఇంత ఆలస్యం ఎందుకు జరిగిందో వివరణ సమర్పించాలని.. ఆ మేరకు పిటిషన్ సవరించాలని పిటిషనర్‌కు ఆదేశించింది. విచారణను రెండువారాలకు వాయిదా వేసింది. కాగా, రాష్ట్రంలో 2014లో జారీచేసిన జీవో 57కు అనుగుణంగా మైదాన ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధికి తగిన సంఖ్యలో ఐటీడీఏలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. మైదాన ప్రాంతాల్లోని ఎస్టీల అభివృద్ధికి ఐటీడీఏలు ఏర్పాటు చేయాలన్న జీవో 57 అమలు చేయడం లేదని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకుడు బానోతు శివ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై 4 వారాల్లో వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీచేసింది.

సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

▸ సీఎం రేవంత్‌కు లేఖ రాసిన ఎంపీ బండి సంజయ్

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సర్పంచ్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరుతూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. గ్రామాల అభివృద్ధి కోసం సొంత నిధులతో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 50 రోజులు కావస్తున్నా బిల్లులపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సర్పంచ్‌లు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.1,850 కోట్ల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. గతంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ స్థానికసంస్థలను నిర్వీర్యం చేసిన విషయం మీకు కూడా తెలుసని లేఖలో తెలిపారు. కేంద్రం ఇస్తున్న నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.జ

హరీశ్ అండతోనే సీఎం వద్దకు ఎమ్మెల్యేలు

▸ బీఆర్ఎస్ వాళ్లకు ఇంకా జ్ఞానం రాలేదు: రఘునందన్

సిద్దిపేట క్రైం, జనవరి 24: మాజీ మంత్రి హరీశ్‌రావు అండదండలతోనే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు. ఆపై ప్రొటోకాల్ ప్రకారమే కలిశామంటూ ఆ ఎమ్మెల్యేలతో హరీశ్ బలవంతంగా ప్రెస్‌మీట్ పెట్టించి చెప్పించారని విమర్శించారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కూతురు కవిత మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేస్తానని తండ్రి మీద, కుటుంబం మీద ఒత్తిడి తెస్తున్నారని తెలుసుకొనే హరీశ్‌రావు ఈ ఎత్తుగడకు తెరలేపారని ఆరోపించారు. ప్రజల తిరస్కరణ తర్వాత కూడా బీఆర్ఎస్ వాళ్లకు జ్ఞానం రాలేదని విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నేతలతో షబ్బీర్ అలీ భేటీ

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్‌ల చైర్మన్లు, నేతలతో భేటీ అయ్యారు. ఈ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై చర్చించారు. ఇదిలా ఉండగా.. గాంధీభవన్‌లో జరిగిన మరో కార్యక్రమంలో... అసెంబ్లీ ఎన్నికల్లో బాగా పనిచేసిన యూత్ కాంగ్రెస్ నేతలకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంటికి వచ్చిన మున్షీని పొంగులేటి అతిథి మర్యాదలతో సత్కరించారు.

రియల్టర్స్ సమస్యలను పరిష్కరించండి

▸ మంత్రి పొంగులేటిని కలిసిన అసోసియేషన్ నాయకులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ నారగోని ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 2020లో 257 సర్క్యూలర్ జారీ చేసి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయవద్దని 142 సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ మరోసారి ఆయనకు సంఘం తరపున వినతి పత్రం ఇవ్వగా.. రియల్టర్స్ సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, తప్పకుండా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీకి లైన్‌క్లియర్!

▸ భర్తీ చేపట్టరాదని మేం చెప్పలేదు: హైకోర్టు

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీల భర్తీకి మార్గం సుగమమైంది. ఈ అంశంపై తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని.. భర్తీ చేపట్టరాదని ఎక్కడా పేర్కొనలేదని హైకోర్టు స్పష్టం చేసింది. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని గవర్నర్‌కు సిఫార్సు చేసింది. క్యాబినెట్ సిఫార్సు చేసిన అభ్యర్థులకు ఆయా రంగాల్లో ప్రత్యేకతలు, నైపుణ్యాలు, గుర్తించదగిన కృషి చేసినట్లు ఆధారాలు లేవంటూ.. గత ఏడాది సెప్టెంబరు 9న వారి అభ్యర్థిత్వాలను గవర్నర్ తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌లపై బుధవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు ఆదిత్య సోంధి, మయూర్‌రెడ్డి వాదనలను వినిపిస్తూ.. గవర్నర్ కార్యదర్శి 600 పేజీల కౌంటర్ దాఖలు చేశారని గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో తుది తీర్పు వెలువడేదాకా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల భర్తీ ప్రక్రియ చేపట్టకుండా స్టే ఇవ్వాలని కోరారు. గవర్నర్ సైతం హైకోర్టును గౌరవిస్తూ ఇటీవల పారదర్శకంగా వ్యవహరించారని.. కేసులు తేలేవరకు ప్రభుత్వం నుంచి ఎమ్మెల్సీ ప్రతిపాదనలను తీసుకోబోమంటూ ప్రెస్‌నోట్ విడుదల చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. గవర్నర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అశోక్ ఆనంద్‌కుమార్ వాదనలను వినిపిస్తూ.. తాము దాఖలు చేసింది కౌంటర్ కాదని.. అభ్యంతరాలు మాత్రమేనని వివరించారు. ఈ పిటిషన్ల విచారణార్హతను ముందు తేల్చాల్సి ఉంటుందన్నారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలను వినిపిస్తూ.. వచ్చే విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోరాదన్న జెంటిల్మెన్ అగ్రిమెంట్(సీనియర్ న్యా యవాదుల మధ్య అవగాహన ఒప్పందం) ఈ వాయిదా వరకు మాత్రమేనని పేర్కొన్నారు. ప్రభుత్వ సిఫార్సులపై నిర్ణయం తీసుకోవద్దని గానీ, ఎమ్మెల్సీ భర్తీ చేపట్టరాదని గానీ ధర్మాసనం ఎలాంటి ఉత్తర్వు లు ఇవ్వలేదని గుర్తుచేశారు. ఈ అంశంపై స్పష్టతనివ్వాలని కోరారు. వాదోపవాదాలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని.. భర్తీ ప్రక్రియను నిలిపేయాలని చెప్పలేదని స్పష్టంచేసింది. విచారణార్హతపై, ప్రధానాంశంపై పీస్‌మీల్ విచారణ జరిపేకంటే.. ఒకేసారి అన్ని అంశాలపై వాదనలను వింటామని పేర్కొంది. "గవర్నర్ నిర్ణయాధికారాన్ని కోర్టుల్లో సవాల్ చేయలేం. కేవలం లోపాలు ఉన్నాయా? లేదా? అనే దాన్ని పరిశీలిస్తాం. రాజ్యాంగబద్ధంగానే ఈ అంశాన్ని పరిశీలించి, నిర్ణయం తీసుకుంటాం" అని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 8న లిఖితపూర్వకంగా అభ్యంతరాలను దాఖలు చేయాలని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డికి సూచించించింది. పూర్తిస్థాయి వాదనలతో సిద్ధంగా ఉండాలని గవర్నర్ కార్యదర్శి.. పిటిషనర్ల తరఫు న్యాయవాదులకు సూచించింది. హైకోర్టు తాజా వ్యాఖ్యలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీలో అడ్డంకులు తొలగినట్లయింది.

నేవీ రాడార్ స్టేషన్‌కు ఓకే

దామగుండంలో స్టేషన్ ఏర్పాటుపై ముందడుగు .. సీఎం రేవంత్‌తో తూర్పు నావికాదళం అధికారులు భేటీ

▸ 1174 హెక్టార్ల భూమి అప్పగింత

▸ ఒప్పందంపై సంతకాలు

వికారాబాద్/పరిగి/హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటులో ముందడుగు పడింది. భారత నావికా దళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేవీ రాడార్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నెలకొల్పేందుకు మార్గం సుగమమైంది. అత్యంత కీలకమైన అటవీ భూముల బదిలీ ప్రక్రియ బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఫారెస్ట్, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు.. అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేసి దామగుండం రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూములను నావికా దళానికి అప్పగించారు. రక్షణ పరంగా తెలంగాణ రాష్ట్రాన్ని కీలక స్థావరంగా ఎంచుకున్న భారత నావికా దళం.. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు ఈ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ఉపయోగించనుంది. కాగా, దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు 2010 నుంచి రాష్ట్ర ప్రభుత్వంతో భారత నావికా దళం సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులతోపాటు ఇతర అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నేవీ రాడార్ ఏర్పాటు విషయాన్ని పక్కన పెట్టింది. అటవీ భూములు అప్పగించాలని తూర్పు నౌకాదళ కమాండ్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. కేంద్ర ప్రభుత్వంతో గత సర్కారుకు ఏర్పడ్డ విభేదాల వల్లే దీనిని పక్కన పెట్టారన్న ప్రచారం ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకుంది. బుధవారం నేవీ కమాండర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్‌దాస్, రాజ్‌బీర్‌సింగ్, మణిశర్మ, మనోజ్ శర్మ, డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్‌ల బృందం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహర్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితోపాటు సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ డోబ్రియల్, పర్గేయిన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా అటవీ భూముల అప్పగింత పత్రాలు అందుకుంటున్న నేవీ అధికారులు

రేవంత్ చొరవతో ప్రక్రియలో వేగం..

రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు పర్యావరణం, అటవీ, దేవాదాయ, కాలుష్య నియంత్రణ బోర్డు, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర 16 రకాల అనుమతులతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వచ్చే 15 రకాల అనుమతులు వచ్చాయి. భూముల అప్పగింత మాత్రం ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉండిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో తాజాగా ఈ అడ్డంకి కూడా తొలగిపోయింది. పూడూరులోని దామగుండం దేవాలయం గురించి గతంలోనే గ్రామసభలో అంగీకారం తీసుకున్నారు. ఇక రూ.2500 కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు.2027 నాటికి దామగుండం నేవీ రాడార్ స్టేషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, ఇక్కడ ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ స్టేషన్ దేశంలోనే రెండోది కానుంది. దామగుండం అటవీ ప్రాంతం సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తున ఉండడం, హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు ఇది అత్యంత అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ గుర్తించింది. ఎత్తయిన ప్రదేశంలో ఉండడంతో రాడార్ ద్వారా సముద్రమార్గాన్ని వీక్షించడానికి అనువుగా ఉంటుంది.

రూ.152.10 కోట్లు చెల్లించిన నేవీ..

దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు 2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నావికా దళం కూడా అటవీ భూమిని అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కంపా నిధులు, భూసంరక్షణ పనులు చేపట్టేందుకు రూ.18.56 కోట్లు చెల్లించింది. మరోవైపు దామగుండం వద్ద నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ దామగుండం అటవీ, పర్యావరణ రక్షణ సమితి.. కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఉన్న పురాతనమైన శ్రీరామలింగేశ్వస్వామి దేవాలయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అక్కడకు ఇతరులను అనుమతించాలని ఆదేశించగా.. నావికా దళం అంగీకరించింది.

ముఖ్యమంత్రి భద్రత పటిష్ఠం

సమాచారం లీకవుతుండటంతో భద్రత సిబ్బంది మార్పు

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రతలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. సీఎం భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్(ఐఎస్‌డబ్ల్యూ) పర్యవేక్షిస్తుంది. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. గత సీఎం వద్ద పనిచేసినవారిలో కొందరు ఆ తర్వాత కూడా కొనసాగుతూ వచ్చారు. ఇటీవల సీఎం సమాచారం బయటకు వెళ్తుండడంతో ఇంటెలిజెన్స్ విభాగం అప్రమత్తమైంది. సీఎంను ఎవరెవరు కలుస్తున్నారు? ఏం జరుగుతోందనే సమాచారం బయటకు వెళ్తోందని ముఖ్యమంత్రి భద్రతకు, పరిపాలనలో అది మంచిది కాదని, భద్రతను మార్చాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది. సీఎం విదేశీ పర్యటన పూర్తవ్వగానే.. పాత సిబ్బంది లేకుండా భద్రతలో మార్పులు చేశారు. సీఎం వ్యక్తిగత భద్రత సిబ్బందితోపాటు.. ఇంటి వద్ద విధుల్లో ఉండే వారినీ మార్చారు. ఇక సీఎం కాన్వాయ్ రంగు కూడా మారింది. కాన్వాయ్‌లో రేవంత్ ప్రయాణించే ల్యాండ్ క్రూయిజర్ కారు మాత్రం ఆయనకు ఇష్టమైన నలుపు రంగులో ఉండేది. మిగతా కార్లు తెలుపు, సిల్వర్ రంగుల్లో ఉండేవి. కాన్వాయ్ శ్రేణి ఒకే రంగులో లేకపోవడం కూడా సీఎం భద్రతకు ముప్పుగా భావించి, మిగతా వాహనాల రంగులను కూడా నలుపులోకి మార్చారు. అయితే కాన్వాయ్‌లో కొత్త వాహనాల కొనుగోలుకు అధికారులు సీఎం వద్ద ప్రతిపాదించగా.. ఆయన అందుకు అంగీకరించలేదు. కొత్త వాహనాల కొనుగోలుకు అధిక వ్యయం అవుతుండటంతో ఖర్చు తగ్గించుకునేందుకు పాత వాహనాల రంగు మార్పును సూచించారు. కాన్వాయ్‌లోని వాహనాలకు టీఎస్07-ఆర్ఆర్0009 నంబర్లను యథాతథంగా కొనసాగిస్తున్నారు. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన అనంతరం బుధవారం కొత్త కాన్వాయ్‌లో సచివాలయానికి వచ్చారు.

లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ

నదిని సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుతాం.. స్థానికులకు ప్రయోజనం కలిగేలా అభివృద్ధి

బ్రిటీష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎలిస్ సీఎంను బుధవారం సచివాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నది అభివృద్ధిపై తన ఆలోచనలను రేవంత్ రెడ్డి ఆయనతో పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే తరహాలో హైదరాబాద్‌లో మూసీనదిని పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నది సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా చేపట్టనున్నట్లు సీఎం చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీని అభివృద్ధి చేస్తామని అన్నారు. సీఎం దార్శనికతకు, నది పరివాహక ప్రాంత అభివృద్ధిని చేపట్టటంపై బ్రిటీష్ హై కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజంకు తమ సహకారం ఉంటుందని ఎలిస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర ఉత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి

ఈ నెల 26న నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో గణతంత్ర ఉత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. దీనికిగాను బుధవారం పబ్లిక్‌గార్డెన్‌లో పరేడ్ రిహార్సల్ నిర్వహించారు. ఎయిర్‌ఫోర్స్, పోలీసు శాఖలు ఈ పరేడ్ రిహార్సల్ నిర్వహించాయి. 26న ఉదయం గవర్నర్ తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

రాష్ట్రంలోని ప్రతీ క్రీడాకారుడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారి వివరాలతో జాబితాను రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బుధవారం సచివాలయంలో 2023-ఆసియా క్రీడల్లో అర్జున అవార్డు గ్రహీతలు, పలు పతకాలు సాధించిన క్రీడాకారులు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి, అభినందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. సీఎంను కలిసిన వారిలో హుసాముద్దీన్, ఈషాసింగ్, నిఖత్ జరీన్, అగసర నందిని, ఎస్.సిక్కిరెడ్డి, పి.గాయత్రి గోపీచంద్, జీవన్‌దీప్తి ఉన్నారు.

కాంగ్రెస్ గేట్లు తెరిస్తే వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారు

కాంగ్రెస్‌కు నష్టం చేయాలనుకుంటున్నారు.. వారి పార్టీలే సున్నా అయిపోయేలా ఉన్నాయి

▸ కొత్తవారి కోసం మా వాళ్ల కుర్చీలు ఇవ్వం

▸ కార్యకర్తల అనుమతితోనే కొత్తవారి చేరికలు: తుమ్మల



ఖమ్మం(ఆంధ్రజ్యోతి)/దమ్మపేట, జనవరి 24: "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరవడం లేదు. మేము ఒక్కసారి గేట్లు తీస్తే.. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి దూకడానికి చాలా మంది రెడీగా ఉన్నారు. కాంగ్రెస్‌కు నష్టం చేయాలని ప్రతిపక్ష నేతలు చూస్తున్నారు. అయితే.. వారి పార్టీలే సున్నా అయిపోయేట్లు కనిపిస్తోంది" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, కార్యకర్తలను కొనుగోలు చేసే శక్తి ఏ పార్టీకి లేదన్నారు. బుధవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ బూత్‌స్థాయి పోలింగ్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాము గేట్లు ఓపెన్ చేస్తే.. కాంగ్రెస్‌లో కూర్చునేందుకు కుర్చీలు కూడా ఖాళీగా ఉండవన్నారు. అయితే.. పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలు, నాయకుల కుర్చీలను కొత్తవారికి ఇచ్చేందుకు సిద్ధంగా లేమని స్పష్టతనిచ్చారు. ఎవరినైనా కొత్తగా చేర్చుకోవాలంటే.. గ్రామ, డివిజన్ స్థాయి కార్యకర్తలు, నాయకుల అనుమతి తప్పనిసరి అని.. నేరుగా ఎవరినీ చేర్చుకునే పరిస్థితి ఉండబోదన్నారు. ఇంకా చెప్పాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కార్యకర్తల నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. "ఇది ఎన్నికల సంవత్సరం. లోక్‌సభ మొదలు స్థానిక సంస్థల దాకా.. ఎలక్షన్లు ఏవైనా, కాంగ్రెస్ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలి. క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పనిచేయాలి. పార్టీకి మరింత మెజారిటీ వచ్చేలా చూడాలి" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. అది కార్యకర్తల కఠోర శ్రమ వల్లే అని, బూత్‌స్థాయి కార్యకర్తలు డబ్బుకు లొంగలేదని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని, కార్యకర్తలు తల ఎత్తుకుని తిరిగేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

తుమ్మలను కలిసిన ఏపీ పామాయిల్ రైతులు

గిట్టుబాటు ధరలేక తీవ్రంగా నష్టపోతున్నామని ఏపీకి చెందిన పామాయిల్ రైతులు మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. ఏపీ పామాయిల్ రైతుసంఘం అధ్యక్షుడు బొప్పా రాఘవరావు, జాతీయ పామాయిల్ సంఘం కార్యదర్శి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 50 మంది రైతులు బుధవారం దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో తుమ్మలను కలిసి వినతిపత్రం అందజేశారు. గత ఏడాది పామాయిల్ గెలకు రూ.24 వేలు ఉండగా.. ఇప్పుడు కేంద్ర ప్రభు త్వ చర్యల వల్ల రూ.12 వేలకు పడిపోయిందని రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కేంద్రం నిర్ణయాన్ని తిరస్కరించాయని తుమ్మలకు వివరించారు. పామాయిల్‌కు మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామని, తమకు సహకరించాలని తుమ్మలను కోరారు. దీనికి తుమ్మల స్పందిస్తూ.. కేంద్రం పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించడంతో ధర తగ్గిపోయిందని.. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించామన్నారు.

మా జేబులో 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు: యెన్నం

మహబూబ్‌నగర్ న్యూటౌన్, జనవరి 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో పడిపోతుందని వ్యాఖ్యలు చేస్తున్నారని, వారి పార్టీకి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు తమ జేబులో ఉన్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని జోస్యం చెప్పారు.

వైద్యారోగ్య శాఖకు 13 వేల కోట్లు ఇవ్వండి

▸ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులకు నిధులు అవసరం

▸ బడ్జెట్‌లో ఇవ్వాలని కోరిన ఆ శాఖ మంత్రి దామోదర

▸ వైద్యారోగ్య శాఖకు పెద్దపీట: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు రూ.13 వేల కోట్లను కేటాయించాలని ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అధికారులు కోరారు. ప్రజలకు నేరుగా వైద్య సేవలందించే శాఖకు అధిక ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. వైద్యారోగ్య శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని, దీని కింద శస్త్ర చికిత్సలకయ్యే వ్యయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని మంత్రి దామోదర వివరించారు. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలకు భవనాల నిర్మాణం జరుగుతోందని, ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు పరికరాలు, భవన సదుపాయాలు అవసరమని తెలిపారు. ఈ దృష్ట్యా వైద్యారోగ్య శాఖకు ఈసారి బడ్జెట్‌లో రూ.13 వేల కోట్ల నిధులు అవసరమని చెప్పారు. దీనిపై భట్టి స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు. వైద్యారోగ్య శాఖకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లో ప్రస్తుతం ఒక్కటే సైన్స్ సెంటర్ ఉందని, మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని, ఆస్పత్రుల భవనాలకు నిధులివ్వాలని దామోదర కోరగా.. భట్టి పరిశీలిస్తామని చెప్పారు.

ఆ రంగాలతో ఎస్‌హెచ్‌జీలను అనుసంధానించండి..

వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమలు, పర్యాటక, సాఫ్ట్‌వేర్ రంగాలతో స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జీ)ను అనుసంధానం చేయడం ద్వారా మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈమేరకు సూచనలు చేశారు. సమీక్షలో పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు గతంలోకన్నా అధిక నిధులను కేటాయించాలని కోరారు.

ధరణిలో లోపాలు ఉన్నాయి

» కమిటీకి తెలిపిన జిల్లా కలెక్టర్లు

» 27న అటవీ, గిరిజన సంక్షేమ శాఖలతో సమావేశం

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ధరణి కమిటీ బుధవారం సచివాలయంలో ఐదు జిల్లాల కలెక్టర్లతో సమావేశమైంది. ధరణిలో వచ్చిన భూమి సమస్యలు ఏమిటి? రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? ఏ సమస్యలు పరిష్కరించాలని పోర్టల్‌లోని మాడ్యుల్స్‌లో దరఖాస్తులు వచ్చాయి? నిజంగా రైతులకు, భూ యజమానులకు ఏ సమస్యకు ఏ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలో అవగాహన ఉందా? 'మీ సేవ'లో దరఖాస్తు చేసుకోవడానికి ఆప్షన్ లేని సమస్యలపై రైతులు వచ్చి ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తున్నారా? లేదా? అని ధరణి కమిటీ సిద్దిపేట, రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లా కలెక్టర్లపై ప్రశ్నల వర్షం కురిపించింది. అనంతరం ఇతర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ముఖ్యంగా ధరణి నిర్వహణ ఎలా ఉంది? క్షేత్రస్థాయిలో బాధితుల నుంచి వస్తున్న సమస్యలపై ఆరా తీసింది. అయితే, తక్షణమే భూ సమస్యలు పరిష్కరించేందుకు కావాల్సిన ఆప్షన్లు, మాడ్యుల్స్ ధరణి పోర్టల్‌లో లేవని, సాఫ్ట్‌వేర్‌లోనే సమస్యలు ఉన్నాయని కలెక్టర్లు తెలిపారు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి నివేదికలు వచ్చాకే సమస్యలు పరిష్కరించేందుకు ధరణిలో ఆప్షన్లు ఉన్నాయని తెలిపారు. కానీ అందుకు తగ్గట్టు నివేదికలు ఇచ్చేందుకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పారు. పరిపాలనాపరమైన సమస్యలు ఉన్నాయని, ధరణి పోర్టల్‌లో వికేంద్రీకరణ లేకపోవడంతో పనిభారం అంతా ఒకరిపైనే పడుతోందని, కాలయాపనకు ఇది కూడా ఒక కారణమని తెలిపారు. కోర్టుల్లో కేసులు, ఇతర కారణాల వల్ల భూ సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరుగుతోందని వివరించారు. కమిటీ సభ్యులు కోరిన సమాచారాన్ని కలెక్టర్లు అందజేశారు. ఈ సమావేశానికి ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు, సాంకేతిక సిబ్బంది కూడా హాజరయ్యారు. ఈ నెల 27న అటవీ, గిరిజన సంక్షేమ అధికారులతో ధరణి కమిటీ సమావేశం కానుంది. లోకసభ ఎన్నికలకు ముందే ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇవ్వాలని భావిస్తుంది.

జాతీయ రహదారుల నిర్మాణానికి సహకరించండి

» గత ప్రభుత్వం పట్టించుకోలేదు

» సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌కు బుధవారం లేఖ రాశారు. భారత్‌మాల పరియోజన కార్యక్రమం కింద జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్మించనున్న వివిధ జాతీయ రహదారులకు అవసరమైన భూములను త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2,500 కిమీల పొడవైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, రీజినల్ రింగ్ రోడ్డు కూడా ఇందులో భాగమేనని తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు జాతీయ రహదారుల సంస్థ పలుమార్లు లేఖలు రాసినా పూర్తిస్థాయిలో భూ సేకరణ జరగలేదన్నారు. ఈ విషయమై గత ముఖ్యమంత్రికి కూడా లేఖ రాశానని, సహకారం అందలేదన్నారు. ఈ జాతీయ రహదారుల ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. 751కిమీల పొడవున రూ.32,383 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 హైవే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని సీఎంకు తెలిపారు. వీటి నిర్మాణానికి 4,332 హెక్టార్ల భూమి(రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం సహా) అవసరం కాగా ఇంకా 4,048 హెక్టార్ల భూమిని అప్పగించాల్సి ఉందన్నారు.

పీహెచ్‌డీ ప్రవేశాలకు జేఎన్‌టీయూ నోటిఫికేషన్

హైదరాబాద్ సిటీ, జనవరి 24(ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం 2024-25కు గాను పీహెచ్‌డీ నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేసింది. యూనివర్సిటీలో, యూనివర్సిటీ పరిధిలోని పరిశోధన కేంద్రాల్లో ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలకు సంబంధించి మొత్తం 220 సీట్లు ఉన్నట్లుగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ విభాగం నుంచి 62 సీట్లుండగా, మెకానికల్ 36, ఎలక్ట్రికల్ 25, సివిల్ 4, ఈసీఈ 18, మెటలర్జీ 8, బయోటెక్నాలజీ 6, కెమిస్ట్రీ 10, ఎన్విరాన్‌మెంట్ 4, మ్యాథమేటిక్స్ 8, నానోటెక్నాలజీ 3, ఫిజిక్స్, వాటర్ రిసోర్సెస్ 4, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ 6 సీట్లు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

అవకతవకలపై రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు

గతేడాది పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవతవకలు జరిగాయని కొందరు ప్రొఫెసర్లు, విద్యార్థులు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రవేశపరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని మెకానికల్ విభాగానికి చెందిన ఒక విద్యార్థికి ముందుగానే కొందరు ప్రొఫెసర్లు చేరవేశారని తెలిపారు. ఈ విషయమై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మెహిదీపట్నం స్కైవాక్‌కు లైన్‌క్లియర్

» రక్షణశాఖ భూమిని అప్పగించిన కేంద్రం

» ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ

» 3,380 గజాల భూమి ఇచ్చేందుకు ఒప్పందం

» స్కైవాక్ నిర్మాణ పనులకు తొలగిన అడ్డంకి

» నాలుగు వారాల్లో భూమి అప్పగింత పూర్తి



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలో మరో స్కై వాక్ అందుబాటులోకి రానుంది. మెహిదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేలా ప్రతిపాదించిన స్కై వాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో.. స్కై వాక్ ఏర్పాటుకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రక్షణశాఖ అంగీకరించింది. దీంతో స్కై వాక్ పనులకు అడ్డంకి తొలగినట్లయింది. త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు హెచ్ఎండీఏ తెలిపింది. స్కై వాక్ ఏర్పాటుతో.. ముంబయి జాతీయ రహదారిలో అత్యంత రద్దీగా ఉండే రైతుబజార్ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంది. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పురపాలక శాఖ అధికారులను ఆదేశించారు. మెహిదీపట్నంలో గత కొన్నేళ్లుగా ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. దీంతో రహదారిపై నడిచి వెళ్లే వారు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడంతో ఇక్కడ స్కైవే నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే రైతు బజారు ప్రాంతంలో ఉన్న రక్షణశాఖ స్థలాన్ని ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించకపోవడంతో చాలా కాలంగా ఈ ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోలేదు. రక్షణశాఖ పరిధిలో ఉన్న 0.51 ఎకరాల స్థలాన్ని తమకు బదిలీ చేయాలని కోరుతూ గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది. కాగా, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి పెట్టారు. ఈ నెల 5న ఆయన ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజా అవసరాల దృష్ట్యా రక్షణశాఖ భూములను బదిలీ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి.. భూమి కేటాయింపునకు హామీ ఇచ్చారు. అయితే స్కై వాక్‌ను డిఫెన్స్ జోన్ వద్ద నిర్మిస్తున్న నేపథ్యంలో.. గతంలో రూపొందించిన డిజైన్‌లో మార్పులు చేయాల్సిందిగా రక్షణశాఖ సూచించింది. ఇందుకు అంగీకరించిన సీఎం.. డిజైన్‌లో మార్పులు చేసి ఇటీవల కేంద్రానికి పంపగా రక్షణశాఖ అధికారులు తుదినిర్ణయం తీసుకున్నారు. 3,380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించారు. నాలుగు వారాల్లో భూముల అప్పగింత పూర్తి చేస్తామని తెలిపారు. అయితే ఈ భూమికి బదులుగా రక్షణశాఖకు రూ.15.15 కోట్ల మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరి కొంత స్థలానికి పదేళ్లపాటు లైసెన్సు రుసుము చెల్లించాలనే నిబంధనను రక్షణశాఖ పెట్టింది.

డబ్బులిస్తేనే మందులిస్తాం!

అప్పటివరకు సరఫరా చేయలేమన్న ఔషధ ఏజెన్సీలు .. టీఎస్ఎంఎస్ఐడీసీకి అసోసియేషన్ లేఖ



హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎస్ఎంఎస్ఐడీసీ)కు మెడిసిన్స్, సర్జికల్స్, ఎక్విప్‌మెంట్స్‌ను సరఫరా చేయలేమని ఏజెన్సీలు చేతులెత్తేశాయి. 10నెలలుగా ఒక్క రూపాయి కూడా తమకు చెల్లించకపోవడంపై ఏజెన్సీలు ఆగ్రహంతో ఉన్నాయి. పాత బకాయిలు చెల్లిస్తేనే మెడిసిన్, సర్జికల్స్ ఎక్విప్‌మెంట్ సరఫరా చేస్తామని స్పష్టం చేశాయి. ఈ మేరకు కార్పొరేషన్ ఎండీకి ఏజెన్సీల అసోసియేషన్ లేఖ రాసింది. తక్షణమే పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరింది. టీఎస్ఎంఎస్ఐడీసీలో వివిధ విభాగాల కింద మొత్తం సుమారు రూ.1600 కోట్లు పెండింగ్ బకాయిలున్నట్లు తేలింది. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ టీఎస్ఎంఎస్ఐడీసీ పెండింగ్ బకాయిల అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం 10 మాసాలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం వల్లనే ఇటువంటి పరిస్థితి నెలకొందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. అత్యవసరమైన ఔషధాల విషయంలోనూ సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల వందల కోట్ల బకాయిలున్నాయని మంత్రికి తెలిపారు. కార్పొరేషన్‌కు డ్రగ్స్, ఎక్విప్‌మెంట్స్, సర్జికల్స్‌తో పాటు సివిల్ వర్క్ చేసిన ఏజెన్సీలు, కాంట్రాక్టర్స్‌కు గతేడాది కొన్ని బిల్లులు చెల్లించేందుకు వారికి కార్పొరేషన్ అధికారులు చెక్కులు ఇచ్చారు. అందులో ఒక్క డ్రగ్స్ సరఫరా ఏజెన్సీలకు రూ.100 కోట్లు, ఎక్విప్‌మెంట్స్ సరఫరాదారులకు రూ.75 కోట్లు, సర్జికల్, రియేజెంట్స్‌ను సరఫరా చేసిన వారికి రూ.45 కోట్లు, అయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సివిల్ వర్క్స్ చేసిన కాంట్రాక్టర్లకు రూ.120 కోట్ల మేరకు చెక్కులు ఇచ్చారు. అవి బ్యాంకుల నుంచి ట్రెజరీకి చేరాయి. వాటిని కొద్ది రోజుల పాటు పెండింగ్‌లో పెట్టి తిరిగి వెనక్కు పంపారు. ఖజానాలో సొమ్ములు లేకపోవడంతో అవన్నీ బౌన్స్ అయ్యాయని సరఫరాదారులు చెబుతున్నారు. ఒకవైపు బిల్లులు ఇవ్వకున్నా..గత సర్కారు ఔషధాల కంపెనీలపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చింది. డ్రగ్స్, సర్జికల్స్‌ను సరఫరా చేయాల్సిందేనని ఆదేశించింది. లేకుంటే బిల్లులు రావని బెదిరించిందని సరఫరాదారులు చెబుతున్నారు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో డబ్బులు రాకున్నా... సరఫరా చేశామని అంటున్నారు. ఇక సరఫరా చేసే పరిస్థితుల్లో లేమని, పెండింగ్ బకాయిలు వందల కోట్లకు చేరుకున్నాయని అంటున్నారు. ఇప్పటి కూడా బిల్లులు చెల్లించకుంటే తమకు ఆత్మహత్యే గతి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి నిబంధనల మేరకు వారికి 45 రోజుల్లో చెల్లింపులు చేయాలి. కానీ ఏడాది దాటిన బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయంలో గట్టిగా అడిగితే ఎటువంటి ఇబ్బందులు ఎదురౌతాయోనన్న భయం ఏజెన్సీలు, సరఫరాదారుల్లో నెలకొంది. కానీ ఇప్పుడు ప్రభుత్వం మారడంతో పాత బకాయిలు చెల్లిస్తేనే మందులు సరఫరా చేస్తామని తెగేసి చెబుతున్నాయి.

ఆ ఒక్కరికి రూ.350 కోట్లు చెల్లింపు..

ఇతర ఏజెన్సీలందరికీ బిల్లు ఆపివేసినా ఒక్కరికి మాత్రం గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ టీఎస్ఎంఎస్ఐడీసీ కార్పొరేషన్ బిల్లులు చెల్లించినట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉండి, ప్రస్తుతం అదే పార్టీ తరఫున ఎమ్మెల్యే అయిన ఓ నేతకు చెందిన ఏజెన్సీకి బిల్లులు చెల్లించినట్లు వైద్యవర్గాలు వెల్లడించాయి. సదరు సరఫరాదారు కేసీఆర్ న్యూట్రియంట్ కిట్స్‌ను కార్పొరేషన్‌కు సరఫరా చేశారు. నిజానికి ఆ కిట్ వ్యవహారంలో పెద్ద కుంభకోణం జరిగిందన్న ఆరోపణలున్నాయి. అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' కూడా దీనిపై కథనం ఇచ్చింది. కేసీఆర్ న్యూట్రియంట్ కిట్ సరఫరాదారుడికి వెంటవెంటనే బిల్లులు చెల్లింపులు అయ్యేవని వైద్యశాఖలోని ఓ కీలక అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేనాటికి ఆ ఏజెన్సీకి రూ.350 కోట్లు చెల్లించారు. అదే సరఫరాదారుడికి మరో రూ.550 కోట్లు పెండింగ్‌లో ఉండగా వాటి బిల్లులను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గత సర్కారు హయాంలో సీఎంవో నుంచి వచ్చే ఆదేశాల మేరకు చెల్లింపులు జరిగేవని మరో అధికారి వెల్లడించారు.

మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకోండి

» ఉద్వాసనకు గురైన ఆర్టీసీ ఉద్యోగుల వినతి

» సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి పెద్దసంఖ్యలో రాక

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): స్వల్ప కారణాలతో ఉద్యోగాల నుంచి ఉద్వాసనకు గురైన వందలాది మంది ఆర్టీసీ ఉద్యోగులు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి తరలివచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అకారణంగా తమను డ్రైవరు, కండక్టర్ ఉద్యోగాల నుంచి తొలగించారని, మరికొందరిని సస్పెండ్ చేసి విచారణ పేరిట నెలల తరబడి ఆర్టీసీ డిపోల చుట్టూ తిప్పుతూ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న తమను కొందరు అధికారులు వారి సొంత పనులు చేయలేదనే కక్షతో ఉద్యోగాల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా ఆర్టీసీలో చిన్నచిన్న కారణాలతో ఉద్యోగాల నుంచి ఉద్వాసనకు గురైన సుమారు 1,500 మంది కార్మికులను తిరిగి నియమించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సీఎం నివాసంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికుల అభ్యర్థన మేరకు దాసరి రాంబాబు(ఖమ్మం), భాగేశ్వర్‌రావు(బీహెచ్ఈఎల్), వెంకటేశ్వరమ్మ('కండక్టర్)ను సీఎం నివాసంలోకి పోలీసులు అనుమతించారు. మానవతా దృక్పథంతో తమను ఆదుకోవాలని కోరుతూ వారు ముఖ్యమంత్రి నివాసంలోని క్యాంప్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమను కక్ష సాధింపు చర్యలతో తొలగించడంపై విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.



ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ట్రెసా బృందం

రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరుకు విజ్ఞప్తి


హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలంటూ ట్రెసా ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేసింది. రెవెన్యూ ఉద్యోగుల వెహికల్ , మెడికల్, జీపీఎఫ్, సప్లిమెంటరీ శాలరీ బిల్లులతోపాటు వీఆర్ఏల వేతనాల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) కోరింది. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన మండలాలు, డివిజన్ల ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ట్రెసా ప్రతినిధులు కోరారు. అలాగే రెవెన్యూ సేవలు ప్రజలకు అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బందిని పెంచాలని సూచించారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి, తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మరోమారు ట్రెసా ప్రతినిధులతో అన్ని విషయాలు కూలంకుశంగా చర్చించి రెవెన్యూ సిబ్బంది పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

డిగ్రీలు కాదు.. నైపుణ్యం కావాలి

» నిమ్స్‌మీ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

» ఐఐటీ-హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): "ఇంజనీరింగ్ పట్టాలు కాదు.. ఇంజనీర్లు కావాలి. డిగ్రీలు కాదు.. నైపుణ్యం కలిగిన మానవ వనరులు కావాలి" అని ఐఐటీ-హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బూదరాజు శ్రీనివాసమూర్తి అన్నారు. తయారీ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై రెండ్రోజుల జాతీయ సదస్సు బుధవారం యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ఎంఈ(నిమ్స్‌మీ)లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ.. తయారీ రంగంలో నైపుణ్యమైన మానవ వనరులున్నందునే జర్మనీ, జపాన్ దేశాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. తయారీరంగంలో నైపుణ్యమున్న మానవ వనరుల తయారీ లక్ష్యంగా నిమ్స్‌మీ సహకారంతో ఐఐటీ-హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించామని వెల్లడించారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ కార్యదర్శి ఎస్‌సీఎల్ దాస్ మాట్లాడుతూ.. ఎగుమతులతోపాటు ఉపాధి కల్పనలో ఎంఎస్ఎంఈల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంల ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.



Prestige Xclusive

Subedari Hanamkonda, Ph: 08702430495, 8333996803; **Narsampet:** Ph: 9912001471.

Bhoopalpally: Tejaswi Home Needs, Ph: 9966459300; Bhavani Home Needs, Ph: 9949638301; **Hanmakonda:** Evershine Steel House, Ph: 7386577684; Km Steel & Home Needs, Ph: 7036536570; Majestic Enterprises, Ph: 8374128691; Sri Venkataramana Enterprises, Ph: 8790544088; Karthik Home Needs, Ph: 9849341269; Bhavani Home Needs, Ph: 90106 33243; **Jangoan:** Himagiri Home Needs, Ph: 9246902695; Sneha Electronics, Ph: 9966773360; Om Sai Enterprises, Ph: 9247567924; Dhanalakshmi Metal Marchent, Ph: 994945209; **Kazipet:** Vijayalaxmi Stainless Steel, Ph: 9441122026; **Mahaboobabad: Sv**nageshwarao Steels, Ph: 9441278091; **Mulugu:** Manikanta Homeneeds, Ph: 8897246909; **Narsampeta:** Himalaya Enterprises, Ph: 9618751900; Someshwara Steels, Ph: 8978053220; **Parkala:** Rajashwara Metal, Ph: 9032807929; Srinivasa Metal Stores, Ph: 9949567570; **Thorur:** Anu Enterprises, Ph: 9441635136; Sri Jagdambaenterprises, Ph: 9951653081; **Warangal:** The Home Stores, Ph: 7899584129; Chandra Lekha Home Needs, Ph: 2433408; Padmakshi Home Needs, Ph: 9390100973; K.M.Steel, Ph: 8801614337; Ramya Agencies, Ph: 9989583583; New Dilip Stores, Ph: 9390100140; Gopal Steel, Ph: 9908694344; Siri Enterprises, Ph: 9866025796; Sravan Steel Center, Ph: 9701045442.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **K. Srinivas**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. **Managing Director: Vemuri Radha Krishna,** Founder: K.L.N.Prasad.*

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
diksuchi@andhrajyothy.com
హైదరాబాద్ ● గురువారం 25 జనవరి 2024



నేషనల్ అకాడమీ ఆఫ్ డిఫెన్స్‌లో పీజీడీఎం

నాగ్‌పూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్(ఎన్ఏడీపీ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(పీజీడీఎం)(బిజినెస్ మేనేజ్‌మెంట్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది రెండేళ్ల వ్యవధి గల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఏడాదికి రెండు చొప్పున మొత్తం నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దీనికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. ఈ ప్రోగ్రామ్ డిఫెన్స్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఉంటుంది. ఇందులో ప్రధానంగా డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అంశాలు బోధిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా థియరీ, ప్రాక్టికల్ తరగతులు; ఇండస్ట్రియల్ విజిట్‌లు, సెమినార్‌లు, కేస్ స్టడీస్, డిజర్టేషన్/ప్రాజెక్ట్ వర్క్‌లు, ఇంటర్న్‌షిప్‌లు ఉంటాయి. డిఫెన్స్ ప్రొడక్షన్ విభాగాల్లో ఆసక్తి ఉన్నవారు, భారత సాయుధ దళాల్లో పనిచేస్తున్న ఆఫీసర్లు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్నవారు, పీఎస్‌యూల ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు. క్యాట్ వ్యాలిడ్ స్కోర్, అకడమిక్ మెరిట్, అనుభవం, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, గ్రూప్ డిస్కషన్/పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి అడ్మిషన్స్ ఇస్తారు.

ప్రోగ్రామ్‌లోని అంశాలు: టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్, ఇండస్ట్రీ 4.0, మాన్యుఫాక్చరింగ్ ఎక్స్‌లెన్స్ వంటి టెక్నో మేనేజీరియల్ టాపిక్స్; స్ట్రాటజీ, ఛేంజ్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ గవర్నెన్స్, ఈఎస్‌జీ తదితర పాలసీ& ప్రాక్టీస్ రిలేటెడ్ అంశాలు; వార్‌ఫేర్ అండ్ ల్యాండ్/నేవెల్/ఎయిర్ సిస్టం, సెక్యూరిటీ స్టడీస్, డిఫెన్స్ పబ్లిక్ పాలసీ, ఇండియన్ సెక్యూరిటీ సిస్టమ్, డిఫెన్స్ అక్విజిషన్, ఆఫ్‌సెట్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ మార్కెటింగ్, డిఫెన్స్ ఎక్స్‌పోర్ట్, ఐపీఆర్/రక్ష జ్ఞాన్ శక్తి వంటి డిఫెన్స్ అంశాలు; డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, బిజినెస్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ-డీప్‌లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ మార్కెటింగ్, డిజైన్ థింకింగ్ వంటి అంశాలు; లీడర్‌షిప్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, డైవర్సిటీ&ఇన్‌క్లూజన్, బిజినెస్ కమ్యూనికేషన్ వంటి పర్సనల్ డెవలప్‌మెంట్ అంశాలు ఉంటాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు. వయోపరిమితి నిబంధనలు లేవు. స్పాన్సర్డ్ అభ్యర్థులకు కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి. క్యాట్ వ్యాలిడ్ స్కోర్ తప్పనిసరి.


వెయిటేజీ: క్యాట్ వ్యాలిడ్ స్కోర్‌నకు 45 శాతం, అకడమిక్ ప్రతిభకు 15 శాతం, గ్రూప్ డిస్కషన్/ఇంటర్వ్యూ స్కోర్‌నకు 15 శాతం; స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, స్టెమ్ డిసిప్లిన్, అదనపు అర్హతలు, జెండర్ డైవర్సిటీ, అనుభవాలకు ఒక్కోదానికి 5 శాతం వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.7,00,000
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.500; మహిళలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 17
- **ఇంటర్వ్యూకి ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** మార్చి 18 నుంచి 31 వరకు
- **ఇంటర్వ్యూ కాల్ లెటర్స్ విడుదల:** ఏప్రిల్ 2
- **వెబ్‌సైట్:** www.ddpdoo.gov.in/units/nadp

నీలిట్‌లో ఇంటర్న్‌షిప్

హరిద్వార్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(నీలిట్)- ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఆర్నెల్ల వ్యవధి గల లెవెల్ 1-వర్క్ బేస్డ్ లెర్నింగ్ ప్రోగ్రామ్. హరిద్వార్‌లో 6, డెహ్రాడూన్‌లో 4 సీట్లు ఉన్నాయి. మహిళలు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000ల స్టయిపెండ్ ఇస్తారు. హరిద్వార్ నీలిట్‌కు చెందిన సైంటిస్ట్‌లు, నిపుణులు మెంటార్లుగా వ్యవహరిస్తారు. టెక్నికల్ స్కిల్స్, వర్కింగ్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, రీజనింగ్, ఐడియేషన్, అనలిటికల్ థింకింగ్, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్‌కు సంబంధించి ప్రొఫెషనల్ వర్క్ ఎన్విరాన్‌మెంట్‌లో శిక్షణ ఇస్తారు. వివిధ విభాగాల్లో ప్రొఫెషనల్ స్కిల్స్‌ను పరిచయం చేస్తారు. కమ్యూనికేషన్, ప్రజంటేషన్, అంత్రప్రెన్యూర్‌షిప్, నాయకత్వ లక్షణాలు పెంపొందేలా ట్రెయినింగ్ ఇస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా స్పెసిఫిక్/టార్గెటెడ్ ప్రాజెక్ట్ వర్క్, డిజైన్ బేస్డ్ యాక్టివిటీస్, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్, రీసెర్చ్ బేస్డ్ యాక్టివిటీస్, లైవ్ ప్రాజెక్ట్‌లు ఉంటాయి. నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తారు. అర్హులైన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్‌లు కల్పిస్తారు.



ఇంటర్న్‌షిప్ అంశాలు: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, క్వాంటం కంప్యూటింగ్, అగ్‌మెంటెడ్ రియాలిటీ అండ్ వర్చువల్ రియాలిటీ, బ్లాక్ చెయిన్, వైర్‌లెస్ నెట్‌వర్క్స్, స్మార్ట్ మొబిలిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ ఫోరెన్సిక్స్, బిగ్ డేటా అనలిటిక్స్, డిజిటల్ ప్రిజర్వేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, 3డీ ప్రింటింగ్, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్, ఎమర్జింగ్ మెమరీ/స్టోరేజ్ టెక్నాలజీస్, మెషిన్ విజన్, సీపీయూ డిజైన్.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి బీఈ/బీటెక్(కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారు లేదా ప్రస్తుతం ఏడు/ఎనిమిది సెమిస్టర్లు చదువుతున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. ఎమ్మెస్సీ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్)/ఎంసీఏ ఉత్తీర్ణులు కూడా అర్హులే.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** nielit.gov.in

ఐఐఎం కాశీపూర్‌లో పీ హెచ్‌డీ

కాశీపూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- పీ హెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. జాతీయ పరీక్ష స్కోర్ లేదా బెంగళూరు ఐఐఎం నిర్వహించే ఐఐఎంబీ టెస్ట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రోగ్రామ్‌కి 28 క్రెడిట్స్ నిర్దేశించారు.

స్పెషలైజేషన్‌లు: బిజినెస్ కమ్యూనికేషన్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సిస్టమ్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ డెసిషన్ సైన్సెస్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ పాలసీ, స్ట్రాటజీ

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ప్రథమ శ్రేణి మార్కులతో ఏదేని మాస్టర్స్ డిగ్రీ/ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ/సీఏ/సీఎంఏ/సీఎస్ ఉత్తీర్ణులు; బీఈ/బీటెక్/బీఆర్క్ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు. చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అర్హులే. వీరు 2024 డిసెంబరు 31లోపు సర్టిఫికెట్‌లు సబ్మిట్ చేయాలి. జీమ్యాట్/జీఆర్‌ఈ/క్యాట్/గేట్ వ్యాలిడ్ స్కోర్ లేదా జేఆర్ఎఫ్ నెట్ అర్హత తప్పనిసరి. లేదంటే ఐఐఎంబీ టెస్ట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. పారిశ్రామిక రంగాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఐఐఎంబీ టెస్ట్ వివరాలు: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. క్వాంటిటేటివ్, వెర్బల్, లాజికల్, డేటా ఎబిలిటీస్ తదితర అంశాలనుంచి 100 ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. పరీక్ష సమయం రెండు గంటలు.

ఫైనాన్షియల్ అసిస్టెన్స్: నెలకు రూ.37,000 నుంచి రూ.42,000 వరకు ఫెలోషిప్ ఇస్తారు. కంటింజెన్సీ గ్రాంట్ కింద రూ.1,25,000; కాన్ఫరెన్స్ గ్రాంట్ కింద రూ.3,00,000 చెల్లిస్తారు.

- **దరఖాస్తు ఫీజు:** జాతీయ పరీక్ష స్కోర్ ఉన్న అభ్యర్థులకు రూ.1000; ఐఐఎంబీ టెస్ట్ స్కోర్ అభ్యర్థులకు రూ.2000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** iimkashipur.ac.in

IIM KASHIPUR

అడ్వెంచరస్ కెరీర్ ఫోరెన్సిక్ సైన్స్

సోనీ టెలివిజన్‌లో కొన్నేళ్లుగా అలరిస్తున్న దారావాహిక సీఐడీ. అందులో తప్పనిసరిగా ల్యాబ్ టెస్ట్ ఉంటుంది. వాస్తవానికి ఒక ఎపిసోడ్‌కు అవసరమైన క్లూ అక్కడే లభ్యమయ్యేది. నేరగాళ్లను పట్టుకోవడం ఒక ఎత్తు అయితే, దాన్ని సశాస్త్రీయంగా నిరూపించడంలో ప్రధాన పాత్ర వహించేది ల్యాబ్. నేరస్థలం వద్ద సేకరించిన వస్తువులను శాస్త్రీయంగా పరిశీలించడం, నిజాన్ని రాబట్టేందుకు అవసరమైన సాక్ష్యాన్ని ధ్రువీకరించడం అన్నవి రెండూ అక్కడ జరుగుతాయి. వస్తువుల సేకరణ నుంచి శాస్త్రీయంగా నేర ధ్రువీకరణ వరకు జరిగే వ్యవహారం అంతటినీ ఒక మాటలో చెప్పాలంటే ఫోరెన్సిక్ సైన్స్ అనవచ్చు.



➡ 'ఫోరమ్' అనేది లాటిన్ పదం. పది మంది ఒక చోట చేరి, చర్చించి ఒక నిర్ధారణ లేదా నిర్ణయానికి రావడంగా ఈ పదానికి అర్థం చెప్పుకోవచ్చు. దానికి శాస్త్రీయతను జోడించినప్పుడు అది ఫోరెన్సిక్ సైన్స్ అవుతుంది. లీగల్, సివిల్, క్రిమినల్, నియంత్రణ, చట్టబద్ధతకు సంబంధించిన విషయాలను నిర్ధారించేందుకు రెండు రకాల సాక్ష్యాలు ఉపకరిస్తాయి. అందులో మొదటిది వ్యక్తులు చెప్పేవి. చిన్న పిల్లలు అబద్ధం చెప్పరన్న నమ్మకంతో వారి సాక్ష్యానికి విలువ ఇస్తున్నారు. మహిళలు, వృద్ధుల చెప్పేదానికి ఒక మేర విలువ ఉంది. అయితే, ప్రలోభాలకు గురై మాటకు కట్టుబడకపోవడం, కోర్టుకు వచ్చేటప్పటికి వాంగ్మూలాన్ని మార్చేయడం అన్నది ఎప్పటి నుంచో ఈ సమాజంలో ఉంది. ఫలితంగా మానవుల సాక్ష్యం హేతుబద్ధతకు నిలవటం లేదు. రెండోది శాస్త్రం సహకారంతో పక్కాగా సాక్ష్యాన్ని ముందుంచడం. శాస్త్రీయ పరిజ్ఞానం, అవగాహన పెరిగిన దరిమిలా ఏదైనా విషయాన్ని సైంటిఫిక్‌గా రుజువు చేసే అవకాశం కలుగుతోంది. డిఎన్ఏ పరీక్ష, పాలిగ్రాఫ్, వాయిస్(మాట) అలాగే ఇమేజ్(చిత్రం) ఐడెంటిటీ తదితరాలు ఇందులోకి వస్తాయి. భౌతిక సాక్ష్యాలను పరిశీలించి నేర నిర్ధారణ జరుగుతుంది. ఇంటర్నెట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆ రకంగానూ నేరాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో నేర నిరూపణకు శాస్త్ర వినియోగం పెరిగింది. సాధ్యమైనంత వరకు శాస్త్రీయంగా నిరూపించడం ద్వారా వివిధ కేసులను సముచితంగా పరిష్కరించే వీలు న్యాయ వ్యవస్థకు లభిస్తోంది.

➡ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో క్రిటికల్ ఎలిమెంట్ ఫోరెన్సిక్ సైన్స్. ఈ సైంటిస్టులు సాధారణంగా క్రైమ్ సీన్ నుంచి సేకరించిన ఎవిడెన్స్‌ను విశ్లేషిస్తారు. ఇన్వెస్టిగేషన్, తదుపరి ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారాన్ని అందిస్తారు. తద్వారా అసలు దోషులను పట్టిస్తారు. అమాయకులను బైటపడేస్తారు. అలా నేర నిర్ధారణలో ఫోరెన్సిక్ సైన్స్ ఈ రోజుల్లో కీలకపాత్ర పోషిస్తోంది.

➡ మెడిసిన్, ఇంజనీరింగ్ కాకుండా మరేదైనా మంచి కోర్సు చేయాలనుకుంటే ఫోరెన్సిక్ సైన్సెస్‌ను ఎంపిక చేసుకోవచ్చు. సాహసాలు చేయాలనుకునే యువత ఎంచుకోదగ్గ కోర్సు. అడుగడుగున థ్రిల్ కలిగిస్తుంది. ఎథికల్ హ్యాకింగ్‌తో మొదలుపెట్టి ఇంటెలిజెన్స్ సర్వీసులు అంటే ఇంటెలిజెన్స్ బ్యూరో, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సీఐడీ, సీబీఐ అది కాదంటే ప్రైవేటు డిటెక్టివ్‌గా పనిచేయాలంటే ఫోరెన్సిక్ సైన్స్ చదవడం అభిలషణీయం అవుతుంది. ఇక్కడ పేర్కొన్న వాటిలో కొన్నింటిలో కుదురుకునేందుకు యూపీఎస్సీ ఎగ్జామ్‌ను ఎదుర్కోవాలి. మరికొన్నింటికి వేరే మార్గాలు ఉన్నాయి.

➡ విశ్లేషణ అలాగే క్రైమ్ సంబంధిత డేటాను ఇంట్రెప్రెటేట్ చేసేందుకు కెమిస్ట్రీ, బయాలజీ, ఫిజిక్స్ సమాచారాన్ని ఉపయోగించాలి. మొత్తమ్మీద చట్టాన్ని అమలు చేసే సంస్థలకు ఉపయోగపడేలా ఉండాలి. ముఖ్యంగా ఇందులో నిలదొక్కుకావాలంటే బయాలజీ, కెమిస్ట్రీ, సైకాలజీపై పట్టు ఉండాలి.

కోర్సులు: ఎంబీబీఎస్ తదుపరి ఎండీ ఫోరెన్సిక్ సైన్స్ చేస్తే ఈ రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు. పెద్ద ఆసుపత్రుల్లో జరిగే శవపరీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. తద్వారా నేర నిరూపణకు శాస్త్రీయంగా సమాచారాన్ని ఇవ్వవచ్చు.

➡ ఎక్కువ మంది సులువైన మార్గం అంటే మూడేళ్ల బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదువుతారు. మరికొందరు ఆపై పీజీ కూడా చేస్తారు. దేశవ్యాప్తంగా పలు సంస్థలు ఈ కోర్సులను అందిస్తున్నాయి. డీఎన్ఏ ప్రొఫైలింగ్, ఫింగర్‌ప్రింట్ విశ్లేషణ, రక్తపు మరకల విశ్లేషణ, సలైవా అండ్ బోన్ అనాలిసిస్‌కు తోడు క్రిమినల్ జస్టిస్‌ను కూడా చదవాల్సి ఉంటుంది. పీజీలో చాలా స్పెషలైజేషన్స్ చేసే వీలు ఉంటుంది. ఫోరెన్సిక్ సైన్సెస్ నుంచి క్రిమినల్ సైన్స్ వరకు స్పెషలైజేషన్స్ చేసే వీలు ఉంటుంది. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీతో ఇంటర్ ఉత్తీర్ణులు ఈ కోర్సులు చేయవచ్చు.

➡ లీగల్ వ్యవహారాలపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పీజీ డిప్లొమా ఇన్ సైబర్‌లా, ఎల్ఎల్ఎం ఇన్ క్రిమినల్ లా అండ్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ చదవాలి. నేషనల్ లా స్కూల్స్ ఈ కోర్సులను అందిస్తున్నాయి. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ కూడా వివిధ కోర్సులను అందిస్తోంది. ఫోరెన్సిక్ జస్టిస్ అండ్ పాలసీ స్టడీస్, పీజీ డిప్లొమా ఇన్ హ్యూమనటేరియన్ ఫోరెన్సిక్స్‌ని ఆఫర్ చేస్తోంది.

ఉద్యోగం: స్టేట్ ఫోరెన్సిక్ లేబరేటరీలు, కేంద్ర ప్రభుత్వ విభాగాలు అంటే సీబీఐ తదితరాలు, మెడికల్ కాలేజీల్లో వీరికి ఉపాధి లభిస్తుంది. కొన్ని పరిమితులతో ప్రైవేటు దర్యాప్తుల్లో పాల్గొనవచ్చు. కొంత అనుభవం గడించిన తరవాత ప్రైవేటు ప్రాక్టీస్ చేసుకోవచ్చు. ఐటీలో మాదిరిగా ఆరంభంలోనే కళ్లు చెదిరే ప్యాకేజీలు ఇందులో ఉండవు. స్కోప్ ఎంత ఉన్నప్పటికీ సంబంధిత టెక్నిక్స్, ఇంప్లిమెంటేషన్ అలవడ్డాకే మంచి మొత్తాలను అందుకునే అవకాశం లభిస్తుందనే విషయాన్ని ఇటు వైపు వచ్చే యువత గుర్తుంచుకోవాలి.

ఈ కోర్సులను అందిస్తున్న కొన్ని సంస్థలు

- ➡ గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, గాంధీనగర్
- ➡ లోక్‌నాయక్ జేపీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, న్యూఢిల్లీ
- ➡ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, ముంబై
- ➡ ఐఎఫ్ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, పుణె
- ➡ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్
- ➡ డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయ్, సాగర్
- ➡ బుందేల్‌ఖండ్ యూనివర్సిటీ, ఝాన్సీ
- ➡ ఎమిటీ యూనివర్సిటీ ➡ యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్
- ➡ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఆగ్రా
- ➡ లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజాబ్




మీకు తెలుసా?

- ఈ జింక పేరు 'ముంట్ జాక్'. దీన్ని బార్కింగ్ డీర్ అని కూడా పిలుస్తారు. అయితే ఇలాంటి జింకలు చాలా తక్కువగా ఉన్నాయి. ఎత్తు 45 సెం.మీ., పొడవు 115 సెం.మీ ఉంటుంది.
- వీటి ఆనవాళ్లు 35 మిలియన్ల సంవత్సరాల కిందట నుంచే ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు.
- మనదేశంలోని హిమాలయన్ ప్రాంతంతో పాటు చైనా, భూటాన్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో కూడా వీటి సంతతిని చూడవచ్చు.
- 15 కేజీలనుంచి 34 కేజీల లోపు బరువు ఉంటాయి. ప్రపంచంలోనే అతి చిన్న ముంట్‌జాక్ జింక లండన్‌లో ఉంది. అది కేవలం 45 సెం.మీ. పొడవు ఉంటుంది. దాని బరువు పది కేజీల నుంచి ప్రారంభం అవుతుంది.
- పండ్లు, దుంపలు, నట్స్ తింటాయి. వీటికి దగ్గరలో శత్రువులు తిరగాడినా, ఆహారం దొరికినా కమ్యూనికేషన్ కోసం గట్టిగా అరుస్తాయి.



- వీటి కొమ్ములు చిన్నగా ఉన్నా... పదునుగా ఉంటాయి. జీవనకాలం 19 ఏళ్లు.
- నక్కలు, తోడేళ్లు, పులులుతో పాటు మనుషుల వల్ల కూడా ఎక్కువగా చనిపోతుంటాయి.
- ఇవి అడవులు, సవాన్న ఎడారులు, నీటి ప్రాంతాల్లో జీవిస్తాయి.
- ఇవి వైల్డ్ అనిమల్స్. చిన్నప్పటి నుంచి పార్కుల్లో పెంచటం కొన్ని దేశాల్లో చేస్తున్నారు.వీటిని ఒక చోట నుంచి మరొక చోటకు తీసుకుపోవటం నేరం. మన దేశంతో పాటు శ్రీలంక, భూటాన్.. ఇలా దగ్గరి దేశాల్లో కలిపి వీటి సంఖ్య లక్షనుంచి రెండు లక్షల లోపే ఉంటుంది. ఇవి సోషల్ అనిమల్స్.

దారి కనుక్కోండి



5 తేడాలను గుర్తించండి





సరైన నీడ ఏది?



డైలీ సుడోకు - 212

		4		8				9
		1				6		5
		7			5	1		2
	2			3	7			
3			8		1			7
			5	2			6	
1		3	4			2		
6		2				9		
4				1		3		

సుడోకు - 211 సమాధానం

6	3	4	2	8	7	9	5	1
5	8	1	6	4	9	7	3	2
9	2	7	3	1	5	6	8	4
1	7	9	5	3	2	4	6	8
4	5	3	7	6	8	2	1	9
2	6	8	4	9	1	3	7	5
3	9	5	1	7	4	8	2	6
8	1	6	9	2	3	5	4	7
7	4	2	8	5	6	1	9	3

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.